# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక 13, | పేజీలు -12 | బుధవారం - 12 - నవంబర్ - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri


## బీహార్ ఎన్నికలు...

### తొలి దశను మించిపోయేలా భారీగా పోలింగ్ నమోదు


2లో

- మధ్యాహ్నం 1 గంటకే 47 శాతానికి పైగా ఓటింగ్
- తొలి దశను మించి ఓటింగ్ శాతం నమోదయ్యే అవకాశం
- కిషన్‌గంజ్‌లో అత్యధికంగా 51.86 శాతం పోలింగ్

## ఎర్రకోట పేలుళ్ల సూత్రధారులను వదిలిపెట్టం

## భూటాన్ నుంచి మోదీ హెచ్చరిక


2లో

ఢిల్లీ ఎర్రకోట సమీపంలో కారులో భారీ పేలుడు భూటాన్ పర్యటన నుంచే తీవ్రంగా స్పందించిన ప్రధాని

## ఢిల్లీ పేలుడు ఘటన: మరో ముగ్గురు డాక్టర్లు అరెస్ట్



2లో

ఢిల్లీ: ఎర్రకోట సమీపంలోని జరిగిన బాంబు పేలుళ్ల ఘటనలో మరో ముగ్గురు డాక్టర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ముగ్గురు డాక్టర్లుహరియాణాలోని అల్ ఫలాహ్ యూనివర్శిటీకి చెందిన వారే కావడం గమనార్హం,. అరెస్ట్ అయిన ముగ్గురు డాక్టర్లలో డాక్టర్ ముజామిల్ షకీల్, డాక్టర్ షహీన్ షహీద్, డాక్టర్ ఉమర్ మహ్మద్‌లు ఉన్నారు. ఇందులో ఉమర్, ముజామిల్‌లు కశ్మీర్‌కు చెందిన వారు కాగా, షహీన్ షహీద్ లక్నోకు చెందిన వారిగా గుర్తించారు.


2లో

### జూబ్లీహిల్స్‌లో పోలీసుల తీరుపై మాగంటి సునీత ఫైర్.. 14న చూసుకుందామంటూ వార్నింగ్!

- పోలీసులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్న సునీత
- కాంగ్రెస్ నేతలు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆరోపణ
- తనను అడ్డుకోవడానికి మీరెవరంటూ పోలీసులపై సునీత ఆగ్రహం

## జూబ్లీహిల్స్ సమరం..

### ఘర్షణలు, ఇద్దరు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీపై కేసులు!

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల పోలింగ్ ఘర్షణలు

బోరబండ, షేక్ పేటలలో ఉద్రిక్తత



హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల పోలింగ్ పైన ఉత్కంఠ కొనసాగుతోంది. అన్ని రాజకీయ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రచారం చేసిన ఈ ఎన్నికలలో పోలింగ్ మందకొడిగా సాగుతోంది ఒంటిగంట వరకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు 31.94 శాతం పోలింగ్ నమోదయింది. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్ లో అక్కడక్కడ చిన్నచిన్న ఘర్షణలు చోటు చేసుకున్నాయి. ముఖ్యంగా బీఆర్ఎస్ కాంగ్రెస్ నేతల మధ్య పలు సమస్యాత్మక ప్రాంతాలలో ఘర్షణలు నెలకొన్నాయి. అయితే పోలీసులు తాము ఏమి చెబుతున్నా పట్టించుకోవడంలేదని బి ఆర్ ఎస్ నేతలు ఆరోపణలు చేశారు. బోరబండలోని పోలింగ్ స్టేషన్లో పార్టీ కార్యకర్తల పైన స్థానిక కార్పొరేటర్ కాంగ్రెస్ నేత బాబా ఫసియుద్దీన్ దాడి చేసినట్టు ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ఆరోపించారు.

# అందెశ్రీకి పద్మశ్రీ ఇవ్వాలి...

# ప్రధానిని కోరతా: సీఎం రేవంత్ రెడ్డి

## అందెశ్రీ పాడెను మోసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- అందెశ్రీ కీర్తిని శాశ్వతం చేస్తామన్న రేవంత్
- ఆయన కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని హామీ
- ఆయన మరణం ఆప్తుడిని కోల్పోయిన బాధను కలిగించిందని వ్యాఖ్య
- అంతిమ సంస్కారాలకు రేవంత్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరు
- అందెశ్రీ లేకపోవడం తీరని లోటు అన్న ముఖ్యమంత్రి


వివరాలు 2లో..

హైదరాబాద్: ప్రముఖ రచయిత, జన వాగ్గేయకారుడు అందెశ్రీ మరణం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన అంత్యక్రియలకు హాజరై నివాళు లర్పించిన సీఎం, అందెశ్రీ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని, ఆయన కీర్తిని శాశ్వతం చేస్తామని ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ సందర్భంగా



మీడియాతో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి, అందెశ్రీకి మరణానంతరం పద్మశ్రీ పురస్కారం అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరనున్నట్లు తెలిపారు. "అందెశ్రీకి పద్మశ్రీ ఇవ్వాలని కోరుతూ ఇప్పటికే కేంద్రానికి లేఖ రాశాను. త్వరలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసి ఈ విషయంపై వ్యక్తిగతంగా విజ్ఞప్తి చేస్తాను. ఇందుకు కేంద్ర మంత్రులు కూడా సహకరించాలి" అని ఆయన కోరారు.

## ఢిల్లీ పేలుడు... భారత్ కు ప్రపంచదేశాల సంఘీభావం

- ఢిల్లీ ఎర్రకోట మెట్రో స్టేషన్ వద్ద కారు పేలుడు
- ఘటనలో 8 మంది దుర్మరణం, పలువురికి గాయాలు
- ఐర్లాండ్, చైనా, జర్మనీ దేశాల నుంచి సంతాప సందేశాలు
- ఉక్రెయిన్, యూకే నేతలు సైతం తీవ్ర దిగ్భ్రాంతి
- పేలుడు ఘటనపై వెల్లువెత్తిన అంతర్జాతీయ స్పందన

ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం సాయంత్రం జరిగిన ఘోర కారు పేలుడు ఘటన యావత్ దేశాన్ని ఉలిక్కిపడేలా చేసింది. చారిత్రక ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో జరిగిన ఈ దుర్ఘటనలో 8 మంది ప్రాణాలు కోల్పోగా, అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు.


2


2

## వాళ్లు డాక్టర్లు కాదు.. టెర్రరిస్టులు: రాజా సింగ్

ఢిల్లీ పేలుడు ఘటనపై స్పందించిన ఎమ్మెల్యే రాజా సింగ్


2లో

## వైసీపీకి ప్రతిపక్ష హెూదాపై స్పీకర్ ఏమన్నారంటే..!

- రాజ్యాంగ నిపుణులతో చర్చించినట్లు అయ్యన్న పాత్రుడు వెల్లడి
- ప్రతిపక్ష హెూదాకు అవసరమైన ఎమ్మెల్యేలు వైసీపీకి లేరని వ్యాఖ్య
- నిర్ణీత సంఖ్య కన్నా తక్కువ సీట్లున్న పార్టీకి హెూదా ఇవ్వడం కుదరదని వివరణ

అమరావతి: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం పదకొండు సీట్లు మాత్రమే గెల్చుకున్న వైసీపీ ప్రతిపక్ష హెూదా కోసం డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ప్రధాన ప్రతిపక్ష నేత హెూదా కోసం జగన్ కోరుతుండడంపై స్పీకర్ అయ్యన్న పాత్రుడు తాజాగా స్పందించారు. జగన్ కోరికపై రాజ్యాంగ నిపుణులు, మిగతా రాష్ట్రాల స్పీకర్లతో తాను చర్చించానని తెలిపారు. అయితే, నిర్ణీత సంఖ్య కన్నా తక్కువ సీట్లకే పరిమితమైన

## కల్తీ నెయ్యి కేసు...

## వైవీ సుబ్బారెడ్డికి సిట్ నోటీసులు


2

- తిరుమల లడ్డూ ప్రసాదం నెయ్యి కల్తీ కేసులో దర్యాప్తు వేగవంతం
- టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డికి సిట్ నోటీసులు జారీ
- ఈ నెల 13వ తేదీన విచారణకు హాజరు కావాలని ఆదేశం
- సుబ్బారెడ్డి హయాంలోనే కల్తీ నెయ్యి సరఫరా జరిగిందన్న ఆరోపణలు

# ఆలోచనతో రండి..

# పారిశ్రామికవేత్తలు కండి

## సీఎం చంద్రబాబు పిలుపు

- కనిగిరిలో ఎంఎస్ఎంఈ పార్కును ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- సీఐఐ సదస్సులో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులే టార్గెట్
- గత పాలనలో పరిశ్రమలు రాష్ట్రం విడిచి పారిపోయాయన్న సీఎం
- 2026 నాటికి వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తామని హామీ



2లో

అమరావతి: యువత మంచి ఆలోచనలతో ముందుకు వస్తే, వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే బాధ్యత తమదని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి 175 నియోజకవర్గాల్లో 'ప్లగ్ అండ్ ప్లే' విధానంలో పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేసి, లక్షలాది ఉద్యోగాలు సృష్టిస్తామని ఆయన ప్రకటించారు. ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం పెదఈర్లపాడులో ఏర్పాటు చేసిన ఎంఎస్ఎంఈ పార్కును మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మరో 17 జిల్లాల్లో రూ.873 కోట్ల వ్యయంతో 868 ఎకరాల్లో అభివృద్ధి చేసిన 49 ఎంఎస్ఎంఈ పార్కులకు వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. వీటితో పాటు రూ.25,256 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటైన 38 మెగా పారిశ్రామిక యూనిట్లను కూడా సీఎం వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమం అనంతరం పలు జిల్లాల పారిశ్రామిక వేత్తలతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.



## తిరుపతి లడ్డూ కేవలం స్వీట్ కాదు...

## హిందువుల విశ్వాసాలతో ఆడుకోవద్దు


2లో

- సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును ఏర్పాటు చేయాలంటూ పవన్ కల్యాణ్ ట్వీట్
- తిరుపతి లడ్డూ కేవలం ప్రసాదం కాదు, అది ఒక ఉమ్మడి భావోద్వేగం అని వెల్లడి
- సనాతన ఆచారాలను ఎగతాళి చేయడం కోట్ల మంది నమ్మకాన్ని దెబ్బతీయడమేనని వ్యాఖ్యలు
- లౌకికవాదం అనేది రెండు వైపులా ఉండాలని స్పష్టీకరణ

## ఇక సొంతూరి నుంచే ఐటీ ఉద్యోగం చేసుకోవచ్చు.. 'వర్క్‌స్పేస్' పాలసీకి ఏపీ కేబినెట్ ఆమోదం


2

- సొంత ఊర్లలోనే ఐటీ ఉద్యోగాల కల్పనే ప్రధాన లక్ష్యం
- ప్రతి మండల కేంద్రంలో వర్క్‌స్పేస్‌ల ఏర్పాటుకు నిర్ణయం

అమరావతి: ఐటీ ఉద్యోగులు ఇకపై తమ సొంత ఊరి నుంచే పనిచేసుకునే వెసులుబాటు కల్పించే దిశగా ఏపీ ప్రభుత్వం ఒక కీలక ముందడుగు వేసింది. రాష్ట్రంలోని ప్రతి మండల కేంద్రంలో అత్యాధునిక సదుపాయాలతో కూడిన కార్యాలయాలను ఏర్పాటు చేసేందుకు ఉద్దేశించిన 'వర్క్‌స్పేస్' విధానానికి

## బీహార్ ఎన్నికలు...
## తొలి దశను మించిపోయేలా భారీగా పోలింగ్ నమోదు

ఢిల్లీ: బీహార్ అసెంబ్లీ ఎన్నికల రెండో దశ పోలింగ్ మంగళవారం ఉదయం నుంచే జోరుగా సాగుతోంది. తొలి దశ సరళిలోనే రెండో విడతలోనూ ఓటర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోలింగ్ సరళిని బట్టి చూస్తే, సాయంత్రం ముగిసేసరికి సరికొత్త రికార్డు నమోదయ్యే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మధ్యాహ్నం 1 గంట సమయానికే 47 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. ఇదే సమయానికి తొలి దశలో నమోదైన ఓటింగ్ శాతంతో పోలిస్తే ఇది దాదాపు 5 శాతం అధికం. దీంతో రెండో దశలోనూ రికార్డు స్థాయిలో ఓట్లు పోలవుతాయన్న అంచనాలు బలపడుతున్నాయి. ఎన్నికల సంఘం అధికారిక లెక్కల ప్రకారం గయ, జమూయి, బంకా జిల్లాల్లో 50 శాతానికి పైగా ఓటింగ్ నమోదైంది. తూర్పు, పశ్చిమ చంపారన్, పూర్ణియా, కతిహార్ వంటి ఇతర జిల్లాల్లోనూ 48 శాతానికి పైగా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బెంగాల్ సరిహద్దులో ఉన్న, ముస్లిం జనాభా అధికంగా ఉండే కిషన్‌గంజ్ జిల్లాలో మధ్యాహ్నం 1 గంటకే అత్యధికంగా 51.86 శాతం పోలింగ్ నమోదవడం విశేషం. మంగళవారం ఉదయం పోలింగ్ ప్రారంభమైనప్పటి నుంచే పలు జిల్లాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు, ముఖ్యంగా మహిళలు బారులు తీరారు. ఉదయం 9 గంటలకే దాదాపు 15 శాతం ఓటింగ్ నమోదైంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత బీహార్‌లో ఎన్నడూ లేని విధంగా తొలి దశలో 64.49 శాతం పోలింగ్ నమోదై, పాత రికార్డులన్నింటినీ బద్దలు కొట్టిన విషయం తెలిసిందే. ఈ రికార్డు స్థాయి ఓటింగ్ సరళి ఎన్నికలను మరింత ఆసక్తికరంగా మార్చడమే కాకుండా, రాజకీయ పార్టీలలో సైతం ఉత్కంఠను పెంచుతోంది. ఇది ప్రభుత్వ వ్యతిరేక పవనాలకు సంకేతమని ప్రతిపక్షాలు భావిస్తుండగా, నితీశ్ నేతృత్వంలోని డబుల్ ఇంజిన్ ప్రభుత్వ పాలనకు ప్రజలు ఇస్తున్న మద్దతు ఇదని అధికార కూటమి ధీమా వ్యక్తం చేస్తోంది. ఈసారి ఎన్నికల సంఘం తొలిసారిగా పోలింగ్ బూత్‌ల వద్ద వైద్య కేంద్రాలు, మొబైల్ ఫోన్ నిల్వ సౌకర్యాలు వంటివి ఏర్పాటు చేయడం కూడా చర్చనీయాంశమైంది. అయితే, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కింద ఓటరు ధృవీకరణను చాలా హడావుడిగా పూర్తి చేశారని, ఇది ఓటర్ల హక్కులను హరించడమేనని ప్రతిపక్షాలు ఎన్నికల సంఘంపై ఆరోపణలు చేశాయి.

## ఎర్రకోట పేలుళ్ల సూత్రధారులను వదిలిపెట్టం
## భూటాన్ నుంచి మోదీ హెచ్చరిక

ఢిల్లీ: ఢిల్లీలోని చారిత్రక ఎర్రకోట సమీపంలో జరిగిన కారు పేలుడు ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రంగా స్పందించారు. ఈ దారుణానికి పాల్పడిన కుట్రదారులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని ఆయన హెచ్చరించారు. నిన్న సాయంత్రం జరిగిన ఈ ఘటనలో 9 మంది మరణించగా, 20 మంది గాయపడిన విషయం తెలిసిందే. ప్రస్తుతం రెండు రోజుల పర్యటన నిమిత్తం భూటాన్‌లో ఉన్న ప్రధాని మోదీ... థింపూలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "ఈ పేలుళ్ల వెనుక ఉన్న కుట్రను మన దర్యాప్తు సంస్థలు ఛేదిస్తాయి. సూత్రధారులను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. బాధ్యులైన ప్రతి ఒక్కరినీ న్యాయస్థానం ముందు నిలబెడతాం" అని మోదీ స్పష్టం చేశారు. ఢిల్లీ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని, ఎంతో భారమైన హృదయంతో ఇక్కడికి వచ్చానని ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు. "నిన్న సాయంత్రం జరిగిన ఈ భయానక ఘటన అందరినీ విషాదంలోకి నెట్టింది. బాధిత కుటుంబాల దుఃఖా దేన్ని నేను అర్థం చేసుకోగలను. ఈ కష్ట సమయంలో యావత్మం వారికి అండగా నిలుస్తుంది" అని ఆయన భరోసా ఇచ్చారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్న అన్ని ఏజెన్సీలతో తాను రాత్రంతా టచ్‌లోనే ఉన్నానని ప్రధాని వెల్లడించారు.

## ఢిల్లీ పేలుడు ఘటన: మరో ముగ్గురు డాక్టర్లు అరెస్ట్

మొదటి పేజి తరువాయి

ఇందులో ఉమర్, ముజామిల్‌లు కశ్మీర్‌కు చెందిన వారు కాగా, షహీన్ షహీద్ లక్నోకు చెందిన వారిగా గుర్తించారు. వీరు ముగ్గురు హరియాణాలోని ఫరిదాబాద్ ఆస్పత్రిలో డాక్టర్లుగా పని చేస్తున్నారు. ఫరీదాబాద్ లోని ఆల్ ఫలాహ్ యూనివర్సిటీలో పనిచేస్తూ దౌజా గ్రామంలో రెండు డాక్టర్ షకీల్ అద్దెకు తీసుకున్నాడు. ఆ రెండు ఇళ్లలో నుంచి 3 టన్నుల పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వైట్ కలర్ టెర్రర్ మాడ్యూల్ లో డాక్టర్లు, స్టూడెంట్స్ ను ఉగ్రవాదులుగా తయారు చేస్తుంది జైషే మహమ్మద్ సంస్థ. జైషే మహమ్మద్ విమెన్ వింగ్‌కు డాక్టర్ షహీనా కమాండర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలోనే యూనివర్శిటీలోని పలువురిని పోలీసులు అరెస్ట్ చేశారు. యూనివర్సిటీ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ సహా సిబ్బందిని పోలీసులు ప్రశ్నిస్తున్నారు. ఢిల్లీలోని ఎర్రకోట పేలుడు ఘటనలో మృతుల సంఖ్య 12కు పెరిగింది. సోమవారం సాయంత్రం ఎర్రకోట మెట్రో స్టేషన్ వద్ద జరిగిన పేలుడులో అక్కడికక్కడే 9 మంది మృతి చెందారు. అయితే.. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిలో మరో ముగ్గురు చనిపోయారు. దీంతో మృతుల సంఖ్య 12కు చేరింది. గాయపడిన మరో 17 మందికి లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ్ ఆస్పత్రి ఆస్పత్రిలో చికిత్స అందుతోంది. సోమవారం ఉదయం 8గం. ప్రాంతంలో బదర్పూర్ టోల్ బూత్ నుంచి ఢిల్లీలోకి ఎంట్రీ ఇచ్చిన ఐ20 కారు.. పావు గంట తర్వాత ఓకల పెట్రోల్ పంపు స్టేషన్ వద్ద కనిపించింది. మధ్యాహ్నం 3:19గం. సమయంలో ఎర్రకోట పార్కింగ్ ఏరియాలో ఎంట్రీ ఇచ్చింది. సాయంత్రం 6:22 నిమిషాలకు పార్కింగ్ ఏరియా నుంచి బయటికి వచ్చింది. ఆ సమయంలోనూ కారులో ఉమర్ ఉన్నాడు. సరిగ్గా.. రాత్రి 6: 50 నిమిషాలకు ఎర్రకోట సిగ్నల్ వద్ద నెమ్మదిగా కదులుతూ భారీ శబ్దం చేస్తూ పేలిపోయింది. పేలుడు ఉమర్ కూడా అక్కడికక్కడే మృతి చెందడంతో డీఎన్ఏ పరీక్ష ద్వారా అతని మృతదేహాన్ని నిర్ధారించే పనిలో ఉన్నారు.

## జూబ్లీహిల్స్‌లో పోలీసుల తీరుపై మాగంటి సునీత ఫైర్..
## 14న చూసుకుందామంటూ వార్నింగ్!

హైదరాబాద్: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత, పోలీసుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. పోలీసులు అధికార కాంగ్రెస్ పార్టీకి కొమ్ముకాస్తున్నారని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బోరబండలోని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను పరిశీలించేందుకు వెళ్లిన తనను పోలీసులు అడ్డుకున్నారని సునీత ఆరోపించారు. "ఎమ్మెల్యే అభ్యర్థి అయితే ఏంటి?" అంటూ తనను బలవంతంగా వెనక్కి పంపారని, ఇది పోలీసుల పక్షపాత వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు, గూండాలు దౌర్జన్యాలకు పాల్పడుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదని సునీత విమర్శించారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ నేతలు రౌడీయిజం చేస్తున్నారని అన్నారు. బోరబండలో ఓ రౌడీ షీటర్ ప్రజలను బెదిరిస్తున్నా పోలీసులు అతనికి సహకరిస్తున్నారని ఫైర్ అయ్యారు. తమకు ఓటు వేయకపోతే ఉద్యోగాలు తీసేస్తామని ఆశా వర్కర్లను బెదిరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మరోవైపు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎన్నికల కోడ్ ఉల్లంఘించి భారీ కాన్వాయ్‌తో సిద్దార్థ నగర్‌లోని బూత్-120 వద్ద పర్యటించారని, దీనిపై పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆమె నిలదీశారు. నిబంధనల ప్రకారం అందరూ పనిచేయాలని సూచించారు. "13వ తేదీ వరకు ఎంత ఇబ్బంది పెడతారో పెట్టండి. 14వ తేదీ తర్వాత చూసుకుందాం" అని పోలీసులకు ఆమె గట్టిగా హెచ్చరించారు. ఈ పరిణామాలతో జూబ్లీహిల్స్‌లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## జూబ్లీహిల్స్ సమరం..
## ఘర్షణలు, ఇద్దరు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీపై కేసులు!

మొదటి పేజి తరువాయి

బోరబండలోని పోలింగ్ స్టేషన్లో పార్టీ కార్యకర్తల పైన స్థానిక కార్పొరేటర్ కాంగ్రెస్ నేత బాబా ఫసియుద్దీన్ దాడి చేసినట్టు ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ఆరోపించారు. బోరబండలో పోలింగ్ స్టేషన్లలో కరపత్రాలతో బీఆర్ఎస్ నేతలు ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ నేతలు సైతం ఆరోపణలు చేశారు. పరస్పర ఆరోపణలతో బోరబండలో కాస్త ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. కాగా షేక్ పేట డివిజన్లో ఉపఎన్నిక పోలింగ్ జరుగుతున్న క్రమంలో అభ్యర్థి మాగంటి సునీతను పోలింగ్ స్టేషన్లోకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసుల పైన ఆమె మండిపడ్డారు. జవహర్ నగర్లో ఓటర్లకు డబ్బులు పంచుతున్నారు అని, పోలీసులు చర్యలు తీసుకోలేదని బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ పైన తీవ్ర ఆరోపణలు చేశారు. మరోవైపు షేక్ పేట డివిజన్లో బిజెపి యువమోర్చా డివిజన్ అధ్యక్షుడుపైన కాంగ్రెస్ నేతలు దాడి చేశారని బిజెపి నేతలు ఆరోపించారు. ఈ దాడులు మాత్రమే కాకుండా కేసులు నమోదు చేశారు. ఇక నిబంధనలను ఉల్లంఘిస్తున్న స్థానికేతర నేతల తీరుపై ఎన్నికలసంఘం కూడా తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. ఓటర్లను ప్రభావితం చేసే విధంగా పోలింగ్ బూత్ ల పరిసరాలలో తిరుగుతున్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల పైన ఈసీ సీరియస్ అయింది. ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించినట్లుగా గుర్తించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యే రామచంద్రనాయక్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ పైన కఠిన చర్యలు తీసుకోవాలని ఈసీ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఈసీ ఆదేశాల మేరకు జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్ ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడిన స్థానికేతర ప్రజాప్రతినిధుల పైన ఇప్పటివరకు మూడు ఎఫ్ఐఆర్ లు నమోదు చేసినట్టు తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని పేర్కొన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు.

## వాళ్లు డాక్టర్లు కాదు.. టెర్రరిస్టులు: రాజా సింగ్

హైదరాబాద్: ఢిల్లీలో జరిగిన పేలుడు ఘటనపై గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ తీవ్రంగా స్పందించారు. నిందితులుగా భావిస్తున్న కొందరి పేర్లను ప్రస్తావిస్తూ, వారు డాక్టర్లు కాదని, దేశంలో విధ్వంసం సృష్టించేందుకు సిద్ధమైన ఉగ్రవాదులని సంచలన ఆరోపణలు చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఓ వీడియో సందేశాన్ని విడుదల చేశారు. ఆ వీడియోలో రాజా సింగ్ మాట్లాడుతూ.. "డాక్టర్ ముజమ్మిల్ షకీల్, డాక్టర్ ఆదిల్ అహ్మద్, డాక్టర్ షాహీన్, డాక్టర్ మొహియుద్దీన్ సయీద్, డాక్టర్ మొహమ్మద్ ఉమర్.. ఈ పేర్లు వింటే వీరంతా ఏదో వైద్య బృందం అని మీరు అనుకోవచ్చు. కానీ వీరు రోగుల ప్రాణాలను కాపాడే వైద్యులు కాదు. వీరంతా దురాశతో ఏర్పడిన, 72 మంది 'జన్నత్ మిషన్' సిబ్బంది. అంటే, వారందరూ ఉగ్రవాదులు" అని ఆరోపించారు. భారత్‌లో డిగ్రీలు సంపాదించి, లక్షల రూపాయలు ఖర్చు చేసి చదువుకున్నప్పటికీ, వారి మనసుల్లో మత విషం నిండిపోయిందని రాజా సింగ్ విమర్శించారు. "అంతిమంగా డాక్టర్ కాకుండా ఉగ్రవాదిగా మారడానికే అయితే, ఈ చదువుల నాటకం ఎందుకు? హిందువులను మోసం చేయడానికే ఇదంతా. ఈ దేశద్రోహులకు ఇళ్లు, రేషన్, ఆయుష్మాన్ కార్డులు వంటి లక్షల విలువైన సౌకర్యాలు కల్పించినా ప్రయోజనం లేదు" అని అన్నారు. చివరికి ఈ జిహాదీలు మదర్సాల్లో వారికి శిక్షణ ఇచ్చిన పనులనే చేస్తారని, వారి అసలు స్వరూపం అదేనని రాజా సింగ్ తన వీడియోలో తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## ఢిల్లీ పేలుడు... భారత్ కు ప్రపంచదేశాల సంఘీభావం

మొదటి పేజి తరువాయి



చారిత్రక ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో జరిగిన ఈ దుర్ఘటనలో 8 మంది ప్రాణాలు కోల్పోగా, అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషాదకర ఘటనపై ప్రపంచ దేశాల నుంచి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తమవుతోంది. పలు దేశాల అధినేతలు, రాయబారులు భారత్‌కు తమ సంఘీభావాన్ని తెలియజేస్తూ, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తున్నారు. వివరాల్లోకి వెళితే, ఎర్రకోట మెట్రో స్టేషన్ గేట్ నంబర్ 1 వద్ద పార్క్ చేసి ఉన్న హర్యానా రిజిస్ట్రేషన్ గల కారులో సోమవారం సాయంత్రం భారీ పేలుడు సంభవించింది. ఈ పేలుడు ధాటికి సమీప ప్రాంతమంతా దద్దరిల్లింది. సమాచారం అందుకున్న వెంటనే సహాయక బృందాలు, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. క్షతగాత్రులను సమీప ఆసుపత్రులకు తరలించారు. ఈ ఘటనతో ఢిల్లీలో ఒక్కసారిగా భయాందోళనలు నెలకొన్నాయి. ఈ భయానక ఘటనపై అంతర్జాతీయ సమాజం తీవ్రంగా స్పందించింది. ఐర్లాండ్ ఉప ప్రధాని సైమన్ హారిస్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, "ఈ ఢిల్లీలో జరిగిన విషాదకరమైన పేలుడు గురించి విని చాలా బాధపడ్డాను. ప్రాణాలు కోల్పోయిన వారికి, గాయపడిన వారికి, వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి. ఈ కష్ట సమయంలో భారత ప్రజలకు, ప్రభుత్వానికి మా పూర్తి మద్దతు, సంఘీభావం తెలియజేస్తున్నాం" అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. భారత్‌లో చైనా రాయబారి జు ఫీహాంగ్ కూడా ఈ విషాదంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. "ఢిల్లీలోని ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో జరిగిన పేలుడు నన్ను కలచివేసింది. బాధితులకు నా ప్రగాఢ సానుభూతి. ప్రభావితమైన ప్రతి ఒక్కరి గురించి నేను ఆలోచిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. భారత్‌లో జర్మనీ రాయబారి ఫిలిప్ అకర్‌మాన్ కూడా పేలుడు వార్త విని దిగ్భ్రాంతికి, తీవ్ర ఆవేదనకు గురయ్యానని తెలిపారు. "ఎర్రకోట సమీపంలో నిన్న జరిగిన పేలుడు వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ దుర్ఘటనలో తమ ప్రియమైన వారిని కోల్పోయిన కుటుంబ సభ్యులకు, స్నేహితులకు నా హృదయపూర్వక సానుభూతి. గాయపడిన వారంతా త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నాను" అని తెలిపారు. ఈ కష్టకాలంలో భారత ప్రజలకు, ప్రభుత్వానికి అండగా ఉంటామని ఉక్రెయిన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. "న్యూఢిల్లీ నడిబొడ్డున జరిగిన విషాదకర పేలుడులో అనేక మంది ప్రాణాలు కోల్పోవడం, గాయపడటం పట్ల భారత ప్రజలు, ప్రభుత్వం పడుతున్న దుఃఖాన్ని ఉక్రెయిన్ పంచుకుంటుంది. బాధితుల కుటుంబాలకు మా సంతాపం. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాం" అని పేర్కొంది. యూకే కన్జర్వేటివ్ పార్టీ ఎంపీ ప్రీతి పటేల్ కూడా ఢిల్లీ నుంచి వస్తున్న వార్తలు భయంకరంగా ఉన్నాయని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదే సమయంలో, ఢిల్లీలో ఉన్న బ్రిటిష్ పౌరులకు అవసరమైన మద్దతు అందించాలని, సహాయం కోసం వచ్చే అభ్యర్థనలపై స్పందించాలని ఆమె యూకే ప్రభుత్వాన్ని కోరారు. ఈ కష్ట సమయంలో భారత్‌కు అండగా నిలుస్తామని పలు దేశాలు స్పష్టం చేస్తున్నాయి. మరోవైపు, ఈ పేలుడు ఘటనపై భారత దర్యాప్తు సంస్థలు విచారణ ముమ్మరం చేశాయి.

## అందెశ్రీకి పద్మశ్రీ ఇవ్వాలి... ప్రధానిని కోరతా: సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

ఇందుకు కేంద్ర మంత్రులు కూడా సహకరించాలి" అని ఆయన కోరారు. తెలంగాణ ఉన్నంత వరకు అందెశ్రీ పేరు నిలిచి ఉండేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అందెశ్రీతో తనకున్న అనుబంధాన్ని సీఎం గుర్తుచేసుకున్నారు. "రాజకీయ నేతలను నేరుగా కలవనని చెప్పిన అందెశ్రీ గారితో మీడియా ద్వారానే పరిచయం ఏర్పడింది. ఆయన మరణం నాకు వ్యక్తిగతంగా ఒక ఆప్తుడిని కోల్పోయిన బాధను మిగిల్చింది" అని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. "జీవితాంతం తెలంగాణ కోసం తపించిన గొప్ప వ్యక్తి ఆయన. రచయితగా, కళాకారుడిగా ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు పడ్డారో అందరికీ తెలుసు. తన ఆరోగ్యం గురించి కానీ, డబ్బు గురించి కానీ ఏనాడూ ఆలోచించని నిస్వార్థ జీవి" అని కొనియాడారు. అందెశ్రీ రచించిన 'నిప్పుల వాగు' పుస్తకం 20 వేల ప్రతులను రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో అందుబాటులో ఉంచుతామని సీఎం వెల్లడించారు. ఆయన అభిమానుల నుంచి కూడా సలహాలు, సూచనలు స్వీకరించి, ఆయనకు సముచిత న్యాయం కల్పిస్తామని హామీ ఇచ్చారు.



అందెశ్రీ పాడెను మోసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ పాడెను మోశారు. అందెశ్రీ అంత్యక్రియలు హైదరాబాద్ నగర శివారులోని ఘట్‌కేసర్‌లో నిర్వహించారు. ఈ అంతిమ సంస్కారాలకు రేవంత్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. అంతిమ యాత్రలో అందెశ్రీ పాడెను రేవంత్ రెడ్డి మోశారు. తెలంగాణ ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. మంత్రులు శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అందెశ్రీ అంత్యక్రియల అనంతరం ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడారు.

వ్యక్తిగతంగా, తెలంగాణ సమాజానికి లోటు: రేవంత్ రెడ్డి

అందెశ్రీ మరణం వ్యక్తిగతంగా తనకు, తెలంగాణ సమాజానికి తీరని లోటు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో రాష్ట్రం గురించి అనేక విషయాలు ఆయనతో చర్చించినట్లు తెలిపారు. అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ'ను రాష్ట్రగీతంగా నిర్ణయించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అందెశ్రీ ప్రతి మాట ప్రజా జీవితం నుంచి పుట్టుకు వచ్చిందని అన్నారు. ప్రతి పాట తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని నింపిందని అన్నారు. 'జయ జయహే తెలంగాణ' గీతాన్ని పాఠ్యపుస్తకాల్లో చేరుస్తామని అన్నారు. అందెశ్రీ కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని అన్నారు. తన జీవితాన్ని ప్రజల కోసం త్యాగం చేసిన మహనీయుడు ఆయన అని అన్నారు. ఆయన రచనలకు సంబంధించిన 'నిప్పులవాగు' పుస్తకాన్ని ప్రతి గ్రంథాలయంలో అందుబాటులో ఉంచుతామని అన్నారు.

## ఆలోచనతో రండి.. పారిశ్రామికవేత్తలు కండి: సీఎం చంద్రబాబు పిలుపు

మొదటి పేజి తరువాయి

పెట్టుబడులకు ఏపీ స్వర్గధామం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయని చంద్రబాబు అన్నారు. "ఈ రోజు 99 కంపెనీలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసుకుంటున్నాం. వీటి ద్వారా రూ.2.65 లక్షల కోట్ల పెట్టుబడులతో 2 లక్షల మందికి ఉపాధి లభిస్తుంది. జనవరి నాటికి మరో 70 ఎంఎస్ఎంఈ పార్కులను ప్రారంభిస్తాం. ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడమే మా లక్ష్యం" అని సీఎం వివరించారు. టెక్నాలజీ భవిష్యత్తును శాసిస్తుందని, అందుకే అమరావతిలో జనవరికి క్వాంటం కంప్యూటింగ్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. సౌర విద్యుత్, గ్రీన్ హైడ్రోజన్, బయో ఫ్యూయెల్ ప్లాంట్ల ఏర్పాటుతో ఇంధన రంగంలో స్వయం సమృద్ధి సాధిస్తామన్నారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ, త్వరలోనే సెమీ కండక్టర్ పరిశ్రమ ఏర్పాటు కానున్నట్లు వెల్లడించారు. ఈ నెల 14, 15 తేదీల్లో జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సులో రూ.10 లక్షల కోట్ల విలువైన ఒప్పందాలు కుదుర్చుకోనున్నామని, తద్వారా 8 లక్షల ఉద్యోగాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

గత పాలనపై తీవ్ర విమర్శలు

గత ప్రభుత్వ హయాంలో పారిశ్రామికవేత్తలు రాష్ట్రం విడిచి పారిపోయారని, పరిశ్రమలు మూతపడ్డాయని చంద్రబాబు విమర్శించారు. "గతంలో పారిశ్రామికవేత్తలు 'ఛలోఛలో' అంటూ రాష్ట్రం నుంచి వెళ్లిపోతే, ఇప్పుడు 'భలేభలే' అంటూ తిరిగి వస్తున్నారు. విశాఖకు గూగుల్ సంస్థ లక్ష కోట్ల పెట్టుబడితో వస్తోంది. ఇదే మా ప్రభుత్వంపై ఉన్న నమ్మకం" అని అన్నారు. గత పాలకులు పీపీఏలు రద్దు చేసి, విద్యుత్ వాడకుండానే రూ.9 వేల కోట్లు చెల్లించారని, ఆ డబ్బు ఉండి ఉంటే ఎన్నో ప్రాజెక్టులు పూర్తయ్యేవని ఆవేదన వ్యక్తం చేశారు. ధ్వంసమైన ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధరిస్తున్నామని, కేంద్ర ప్రభుత్వం ఏ పాలసీ తెచ్చినా దేశంలో మొదట అమలు చేసేది ఏపీనే అని స్పష్టం చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పూర్తి సహకారం అందిస్తుండగా, మంత్రి లోకేశ్ పట్టువదలని విక్రమార్కుడిలా పనిచేస్తున్నారని ప్రశంసించారు.




సంపద సృష్టి.. ప్రజల భాగస్వామ్యం

రాష్ట్రంలో సంపద సృష్టించి, అందులో ప్రజలందరినీ భాగస్వాములను చేస్తామని చంద్రబాబు పునరుద్ఘాటించారు. "ఆలోచనలే ఇప్పుడు ఆస్తి. లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. రైతులు కూడా ఎఫ్‌పీఓలు ఏర్పాటు చేసుకుని పారిశ్రామికవేత్తలుగా మారాలి," అని పిలుపునిచ్చారు. ఎంఎస్ఎంఈల ద్వారానే 5 లక్షల ఉద్యోగాలు కల్పించాలని నిర్ణయించామన్నారు. రామాయపట్నం పోర్టు సమీపంలో బీపీసీఎల్ సంస్థ లక్ష కోట్ల పెట్టుబడితో రిఫైనరీ ఏర్పాటు చేస్తోందని, పోర్టులను అభివృద్ధి చేసి రాష్ట్రాన్ని ఈస్ట్ కోస్ట్ లాజిస్టిక్స్ హబ్‌గా మారుస్తామని తెలిపారు. 15 శాతం వృద్ధి రేటు సాధించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

వెనుకబడిన ప్రాంతాలకు పెద్దపీట

వెనుకబడిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి పరిశ్రమలు, సాగునీరు అందిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. "2026 నాటికి వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి ప్రకాశం జిల్లాకు నీళ్లిస్తాం. కనిగిరి ఇకపై కనకపట్నం అవుతుంది. కరవు పీడిత ప్రాంతాలైన కనిగిరి, యర్రగొండపాలెం, గిద్దలూరు, మార్కాపురం నియోజకవర్గాలకు గోదావరి జలాలను కూడా తీసుకొస్తాం. 2019లో మేం అధికారంలోకి రాకపోవడం వల్లే ఈ ప్రాజెక్టు ఆలస్యమైంది," అని అన్నారు. భవిష్యత్తులో ప్రజలకు ఇలాంటి కష్టాలు రాకుండా చూస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, ఏపీఐఐసీ చైర్మన్ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీకి ప్రతిపక్ష హోదాపై స్పీకర్ ఏమన్నారంటే..!

మొదటి పేజి తరువాయి

జగన్ కోరికపై రాజ్యాంగ నిపుణులు, మిగతా రాష్ట్రాల స్పీకర్లతో తాను చర్చించానని తెలిపారు. అయితే, నిర్ణీత సంఖ్య కన్నా తక్కువ సీట్లకే పరిమితమైన వైసీపీకి రాజ్యాంగం ప్రకారం ప్రతిపక్ష హోదా ఇచ్చే అవకాశం లేదని వారు చెప్పినట్లు పేర్కొన్నారు. ప్రతిపక్ష హోదాకు అవసరమైన ఎమ్మెల్యేలు వైసీపీకి లేరని, అందుకే ఆ పార్టీకి ప్రతిపక్ష హోదా ఇవ్వలేమని స్పీకర్ స్పష్టం చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలంలోని కుతుకులూరులో మీడియా ప్రతినిధులతో ఈ వ్యాఖ్యలు చేశారు. కుతుకులూరులో ధాన్యం కొనుగోలు కేంద్రం, అనపర్తిలో బీటీరోడ్డును స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డితో కలిసి స్పీకర్ అయ్యన్న పాత్రుడు ప్రారంభించారు.

అసెంబ్లీకి రావాలంటూ జగన్ కు హితవు..

బయట మైకులు పట్టుకుని మాట్లాడడం కాదు, అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ కు స్పీకర్ అయ్యన్న పాత్రుడు హితవు పలికారు. సభలో ఆయనకు మాట్లాడేందుకు అవకాశం ఇస్తామని చెప్పారు. జగన్ పాలనలో తనను అరెస్టు చేయించిన విషయం గుర్తుచేస్తూ.. "నన్ను అరెస్టు చేయించిన జగన్ కు ఇప్పుడు అధ్యక్షా అనడానికి నోరు రావడంలేదు. అందుకే ఆయన అసెంబ్లీకి రావడంలేదు. అసెంబ్లీ ఓ దేవాలయం. అందులో నేను పూజారిని మాత్రమే" అని స్పీకర్ అయ్యన్న పాత్రుడు పేర్కొన్నారు.

## తిరుపతి లడ్డూ కేవలం స్వీట్ కాదు...
## హిందువుల విశ్వాసాలతో ఆడుకోవద్దు



అమరావతి: సనాతన ధర్మాన్ని, హిందువుల మనోభావాలను పరిరక్షించేందుకు 'సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు'ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రపంచవ్యాప్త హిందూ సమాజానికి కేవలం పుణ్యక్షేత్రం మాత్రమే కాదని, అదొక పవిత్రమైన ఆధ్యాత్మిక గమ్యస్థానం అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ స్పందిస్తూ, "తిరుపతి లడ్డూ కేవలం ఒక స్వీట్ కాదు, అది మనందరి ఉమ్మడి భావోద్వేగం. స్నేహితులు, కుటుంబ సభ్యులు, చివరికి అపరిచితులతో కూడా మనం ఆ ప్రసాదాన్ని పంచుకుంటాం. ఎందుకంటే, అది మన సామూహిక విశ్వాసానికి, ప్రగాఢ భక్తికి ప్రతీక" అని వివరించారు. ఏటా సగటున 2.5 కోట్ల మంది భక్తులు తిరుమలను సందర్శిస్తారని గుర్తుచేశారు. "సనాతనుల మనోభావాలను, ఆచారాలను ఎగతాళి చేసినప్పుడు లేదా కించపరిచినప్పుడు అది కేవలం బాధ కలిగించడమే కాదు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది భక్తుల నమ్మకాన్ని, విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. లౌకికవాదం అనేది రెండు వైపులా ఉండాలి. మా విశ్వాసానికి రక్షణ, గౌరవం ఇవ్వడంలో రాజీ పడకూడదు" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. మన సనాతన ధర్మం అత్యంత పురాతనమైన, నిరంతరం అభివృద్ధి చెందుతున్న నాగరికత అని పేర్కొన్న పవన్, భాగస్వాములందరి ఏకాభిప్రాయంతో 'సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు'ను స్థాపించడానికి ఇదే సరైన సమయమని ఆయన అభిప్రాయపడ్డారు. అంతకుముందు, నటుడు ప్రకాశ్ రాజ్ సోషల్ మీడియాలో తిరుపతి లడ్డూ అంశంపై తనదైన శైలిలో స్పందించారు. "పాలు లేని కల్తీ నెయ్యిలో మతోన్మాదాన్ని కలపకుండా, కల్తీ రాజకీయం చేయకుండా ఇప్పటికైనా తప్పు చేసిన వాడిని శిక్షించే పని చూడండి" అంటూ ట్వీట్ చేశారు.

## కల్తీ నెయ్యి కేసు... వైవీ సుబ్బారెడ్డికి సిట్ నోటీసులు

అమరావతి: తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడారన్న ఆరోపణలకు సంబంధించిన కేసులో దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. ఈ కేసు విచారణలో భాగంగా టీటీడీ మాజీ చైర్మన్, వైసీపీ సీనియర్ నేత వైవీ సుబ్బారెడ్డికి ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నోటీసులు జారీ చేసింది. ఈ నెల 13వ తేదీన తమ ముందు విచారణకు హాజరు కావాలని ఆ నోటీసులలో స్పష్టంగా పేర్కొంది. వైవీ సుబ్బారెడ్డి టీటీడీ చైర్మన్‌గా పదవిలో ఉన్న సమయంలోనే శ్రీవారి ప్రసాదాల తయారీకి కల్తీ నెయ్యి సరఫరా జరిగిందనేది ప్రధాన ఆరోపణ. ఈ వ్యవహారం రాష్ట్రంలో రాజకీయంగా తీవ్ర దుమారం రేపింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్, దర్యాప్తును వేగవంతం చేసింది. కేసులో కీలక ఆధారాలు సేకరించే పనిలో భాగంగా ఇప్పుడు కీలక వ్యక్తులను విచారించడంపై దృష్టి సారించింది. ఇప్పటికే ఈ కేసులో భాగంగా దర్యాప్తు అధికారులు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. కొంతమంది అధికారులు, నెయ్యి సరఫరా చేసిన కాంట్రాక్టర్లను కూడా విచారించింది. ఇప్పుడు మాజీ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించిన వైవీ సుబ్బారెడ్డిని విచారించడం ద్వారా మరిన్ని కీలక వివరాలు రాబట్టాలని సిట్ అధికారులు భావిస్తున్నారు. ఆయన ఇచ్చే వాంగ్మూలం ఈ కేసులో అత్యంత కీలకంగా మారనుంది.

## ఇక సొంతూరి నుంచే ఐటీ ఉద్యోగం చేసుకోవచ్చు..
## 'వర్క్‌స్పేస్' పాలసీకి ఏపీ కేబినెట్ ఆమోదం

మొదటి పేజి తరువాయి



రాష్ట్రంలోని ప్రతి మండల కేంద్రంలో అత్యాధునిక సదుపాయాలతో కూడిన కార్యాలయాలను ఏర్పాటు చేసేందుకు ఉద్దేశించిన 'వర్క్‌స్పేస్' విధానానికి సీఎం చంద్రబాబు నేతృత్వంలోని మంత్రిమండలి సోమవారం ఆమోదముద్ర వేసింది. ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ రూపొందించిన ఈ పాలసీ ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఐటీ అభివృద్ధిని వికేంద్రీకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. నైపుణ్యం ఉన్నప్పటికీ, ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లోని ఐటీ నిపుణులకు హైస్పీడ్ ఇంటర్నెట్, ఆఫీస్ వాతావరణం వంటి సదుపాయాలు అందుబాటులో ఉండవు. సొంతంగా కార్యాలయం ఏర్పాటు చేసుకునే ఆర్థిక స్తోమత అందరికీ ఉండదు. ఈ సమస్యలకు పరిష్కారంగా ప్రతి మండలంలోనూ 'వర్క్‌స్పేస్' స్టేషన్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనివల్ల నగరాలకు వలస వెళ్లకుండా స్థానికంగానే ఉంటూ ఉద్యోగాలు చేసుకునే అవకాశం కలుగుతుంది. ఈ పాలసీలో భాగంగా వర్క్‌స్పేస్‌లను ఏర్పాటు చేసే వారికి ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించనుంది. ప్రభుత్వ భవనాల్లో వర్క్‌స్పేస్ ఏర్పాటు చేస్తే, నామమాత్రపు అద్దెను ఐదేళ్లపాటు పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుంది. ప్రైవేటు భవనాల్లో ఏర్పాటు చేసేవారికి ఏటా రూ.6 లక్షలకు మించకుండా 50 శాతం అద్దెను చెల్లిస్తుంది. అలాగే 'ఎర్లీ బర్డ్' పాలసీ కింద ముందుగా వచ్చేవారికి పెట్టుబడిపై 60 శాతం వరకు, గరిష్ఠంగా రూ.15 లక్షల రాయితీ ఇవ్వనుంది. హైస్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్ ఛార్జీలలో కూడా 50 శాతం భరించనుంది. మండల స్థాయిలో ఏర్పాటు చేసే వర్క్‌స్పేస్ కనీసం 1000 చదరపు గజాల విస్తీర్ణంలో 610 మంది పనిచేసే సామర్థ్యంతో ఉండాలని ప్రభుత్వం నిబంధనలు విధించింది. ఇందులో హైస్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ ఇంటర్నెట్, వీడియో కాన్ఫరెన్స్, బిజినెస్ మీటింగ్‌ల కోసం ప్రత్యేక గదులు, స్కానింగ్, ప్రింటింగ్, లాకర్లతో పాటు నిరంతర విద్యుత్ సరఫరా వంటి సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలి. విద్యార్థులు, నిపుణులకు డిజిటల్ నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చేందుకు అవసరమైన సౌకర్యాలు కూడా కల్పించాలని పాలసీలో పేర్కొన్నారు.

## మతం వేరు మతోన్మాదం వేరు మతోన్మాదం పై పోరాటం చేయడమే జయహెూ ప్రధాని లక్ష్యమని జయహెూ జాతీయ అధ్యక్షులు విజయ శంకర్ స్వామి అన్నారు



హైదరాబాద్ నవంబర్ 11 : (లోకల్ గైడ్ ప్రతినిధి) మంగళవారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవంబర్ 8 ,9 తేదీల్లో రెండు రోజులపాటు హైదరాబాదులో జరిగిన జయహెూ మూడో జాతీయ సమ్మేళనం గురించి విభిన్న మతాలకు చెందినవారు హిందూ ముస్లిం్స సమైక్యత ప్రతినిధులు హిందూ మతం మాదంలోని విభిన్న స్రవంతులకు చెందిన ప్రతినిధులు అభ్యుదయ వాదులతో అండమాన్ మధ్యప్రదేశ్ కర్ణాటక తమిళనాడు కేరళ ఒడిస్సా మహారాష్ట్ర బీహార్ ఉత్తరప్రదేశ్ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కాశ్మీర్ ఢిల్లీ తరతర 12 రాష్ట్రాల నుండి 300 మంది ప్రతినిధులు హాజరయ్యారని ఆయన చెప్పారు జయహెూ వ్యవస్థాపకులు విద్యావిహారం రమణమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ సమ్మెను విజయవంతమైందని మాతోన్మాద వ్యతిరేక పోరాటంలో ఇది ఓ చరిత్ర ఘటమని విజయ శంకర్ స్వామి అన్నారు రెండు రోజులపాటు జరిగిన సమయంలో పలువురు ప్రముఖులు పాల్గొని సమైక్యత స్ఫూర్తిగా వారి సందేశాలను వినిపించారని పాల్గొన్న బార్లో ఉమ్మడి రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జాతీయ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ ప్రొఫెసర్ కేంద్ర మాజీ సమాచార కమిషనర్ మాడభూషణ్ శ్రీధర్ ప్రముఖ గాంధీయవాది భూదాన్ సుబ్బారావు గాంధీ దర్శన్ అధ్యక్షులు సర్వోదయ ప్రసాద్ హిందూస్ ఫర్ క్లారిటీ అండ్ క్వాలిటీ అధ్యక్షులు త్రినాద్ జై భారత్ జాతీయ అధ్యక్షుడు సైరా షేక్ ముస్లిం అది పోరం అధ్యక్షుడు ప్రొఫెసర్ రఫీ సిక్కు నాయకులు విరాట్ సింగ్ రాథోడ్ శిరిడి సాయి తత్వ ప్రచారకులు రజిని కుమార్ సోషలిస్టు నాయకుడు రాందాస్ వ్యక్తిత్వ వికాస ఆధ్యాత్మిక ప్రవచనవేత్త దారు నరసింహచార్యులు బిర్లా మందిర్ ప్రధాన అర్చకులు లక్ష్మీ నరసింహ చార్యులు శివగీతం రాజిరెడ్డి గీత వాదన కళానిధి ఎడ్లపల్లి మోహన్ రావు నామినేత చోర్ బాలకృష్ణ మఠం బాలకృష్ణ దయానంద్ స్వామి గీత ప్రచారకులు ఇసాన్ ఇబ్రహీం చురుకు మూర్తి బ్రహ్మకుమారి



నుంచి కుమారి సుజాత జయహెూ జాతీయ నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జయ భారత జాతీయ కార్యదర్శి కదిజ్ఞానిసి లోకనాథ్ గత రెండు దశాబ్దాలుగా దేశంలో హిందూ ముస్లిం ఐక్యత కోసం పనిచేస్తున్న ఏకక సంస్థ జయభారత్ అని ముస్లిం హిందూ ఐక్యతే దేశానికి పునాది అని అన్నారు కాశ్మీర్ నుంచి హాజరైన జయహెూ జాతీయ ఉపాధ్యక్షులు ఖయిమ్ ఖాన్ మాట్లాడుతూ మతం వేరు మతోన్మాద వేరని మాతాలతో సంబంధం లేకుండా మాత వేదికల నుండి అన్ని రకాల మతోన్మాదులను దూరం పెట్టవలసిన అవసరం ఉందన్నారు మతోన్మాదుల వల్ల మతాలకు అపకీర్తి మతంలోని మంచి విలువలు మరణ పడే ప్రమాదం ఉందని అన్నారు గాంధీ గఫర్ ఖాన్ వివేకానంద్ రాంప్రసాద్ బిస్మిల్ అప్పకుల్లా ఖాన్ వద్ద సింగ్ల హిందూ ముస్లిం తో అన్ని రకాల మతోన్మాదులకు వ్యతిరేకంగా మరింత ఉధృతంగా పనిచేయవలసిన అవసరం ఉందని ప్రతినిధులు ఏకగ్రీవంగా తీర్మానించారు డిసెంబర్ 19 నుంచి జనవరి 30వ తేదీ మధ్య హిందూ ముస్లిం సమైక్యత దినాలలో జయహెూ ఆధ్వర్యంలో అనేక గ్రామాలు పట్నాలు నగరాల్లో సభలు సమావేశాలు సమైక్యత ర్యాలీలు మానవహార్ణ కార్యక్రమాలు నిర్వహించి సమ్మేళనం తీర్మానించిందని వారు తెలిపారు

## మానవత్వంతో ఆలోచించి మీ తోటి నిరుద్యోగిని ఉద్యోగిగా మార్చండి ఒక నిరుద్యోగి అవకాశం

### ఇవ్వండి అంటూ నిరుద్యోగుల సంఘం వినయ్ కుమార్ మాట్లాడుతూ

### గ్రూప్ 1, గ్రూప్ బి2పాస్ అయినవాళ్లు గ్రూప్బి 3 ఉద్యోగానికి రావద్దని కోరారు




హైదరాబాద్ నవంబర్ 11 : (లోకల్ గైడ్ ప్రతినిధి) మంగళవారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రూప్బి3 ఉద్యోగం కోసం ఉద్యోగం కోసం పరీక్షలు రాసి ర్యాంకు వచ్చినవాళ్లు ఈ ఉద్యోగానికి ఇంటర్వ్యూలకు రావద్దని ఆయన కోరారు క్లర్కు ఉద్యోగానికి చాలామంది నిరుద్యోగులు పరీక్ష రాశారని ఉద్యోగం రాని వాళ్ళ ఎంతో మంది ఉన్నారని సరదా కోసం పరీక్షలు




రాశారు గ్రూప్ బి3 ఉద్యోగానికి ఉద్యోగానికి ఎంపికైన వారు రావద్దని ఆయన కోరారు రాష్ట్రంలో చాలామంది నిరుద్యోగులు ఉన్నారని నిరుద్యోగ సమస్య పేరుకు పోతుందని ప్రభుత్వం ఆలోచించి గ్రూప్ 3 ఎంపిక చేయడానికి ఇప్పుడు సర్టిఫికెట్లు వెరిఫికేషన్ నడుస్తుందని ఆయన తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల సానుకూలంగా ఉందని తమకు న్యాయం జరగాలంటే గ్రూప్ 1 గ్రూప్ 2 ఎంపికైన అభ్యర్థులు రాకూడదని ఆయన కోరారు ప్రభుత్వ సలహాదారు చిన్నారెడ్డి నిరుద్యోగుల పట్ల సానుకూలంగా స్పందించారని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు ఈ సమావేశంలో శ్రీనివాస్ రామకృష్ణ, శ్రీనివాసరావు, తో పాటు పలువురు నిరుద్యోగులు విలేకరుల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి అజారుద్దీన్.



హైదరాబాద్ నవంబర్ 11 : (లోకల్ గైడ్ ప్రతినిధి)తనకు ప్రభుత్వరంగ సంస్థలు, మైనార్టీ వెల్ఫేర్ మంత్రిత్వ శాఖలను కేటాయించిన నేపథ్యంలో సీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన అజారుద్దీన్.

## మహిళను హత్య చేసింది గంజ్ మర్చంట్ కొడుకే

### - డబ్బులు అప్పుగా ఇవ్వలేదనే కోపంతో హత్య.

### - వివరాలు వెల్లి వెల్లడించిన జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు.



గద్వాల, లోకల్ గైడ్ :గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని కమిషన్ మర్చంట్ గా ఉన్న కాళ్ల శ్రీనివాస్ రెడ్డి కొడుకు కాళ్ల రామిరెడ్డి మహిళను హత్య చేశాడని జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. ఈనెల 2న జిల్లా కేంద్రంలోని షేరెల్లి వీధిలో జరిగిన మహిళా హత్య కేసు వివరాలను మంగళవారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. మృతురాలు భర్త మల్లికార్జున గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టగా ధరూర్ మండలం గార్లపాడు గ్రామానికి చెందిన కమీషన్ మర్చంట్ వ్యాపారి కొడుకు కాళ్ల రామి రెడ్డి జిల్లా కేంద్రంలోని షేరెల్లి వీధిలో ఉన్న తన పెదనాన్న ఇంటి పై అంతస్తులో నివాసం ఉండేవారు. అదే ఇంటి కింద మృతురాలు లక్ష్మి భర్త మల్లికార్జున గౌడ్ అద్దెకు ఉంటున్నారు. కొన్ని రోజుల తర్వాత హంతకుడు కాళ్ళ రామిరెడ్డి జిల్లా కేంద్రంలోని సత్యసాయి స్కూల్ ఎదురుగా ఉన్న బికేఎం కాంప్లెక్స్ లోకి మకాం మార్చారు. మృతురాలు లక్ష్మి ఫైనాన్స్ వ్యాపారం చేస్తూ ఉండేది. కాళ్ల రామిరెడ్డి తన భార్య దగ్గర ఉన్న కొంత డబ్బు, బంగారు తీసుకొని ఆన్లైన్ గేమ్ లో పోగొట్టుకున్నాడు. చేసిన అప్పులు తీర్చుకోవాలని ఈ నెల 2న మృతురాలు లక్ష్మీ దగ్గరకు వెళ్లి తనకు కొంతడబ్బులు ఫైనాన్స్ గా ఇవ్వాలని అడిగాడు. తన దగ్గర ఇప్పుడు డబ్బులు లేవని ఉన్నప్పుడు ఇస్తానని మృతురాలు లక్ష్మి చెప్పిన వినిపించుకోలేదు. దీంతో కాళ్లరామిరెడ్డి కోపంతో లక్ష్మిని కిందకు తోసేసి గొంతు నలిని హత్య చేసి లక్ష్మీ మెడలో ఉన్న బంగారు పుస్తెలతాడును దొంగలించాడు. తన చిన్ననాటి స్నేహితుడైన ఉమేష్ కు హైదరాబాద్లోని శంషాబాద్ లో గోల్డ్ షాప్ ఉండడంతో అక్కడికి వెళ్లి పుస్తెలతాడు తన భార్య నానమ్మదని, దాన్ని కరిగించి ఇవ్వాలని చెప్పడంతో తన స్నేహితుడు బంగారాన్ని కరిగించి ఇచ్చాడు. కరిగించి ఇచ్చిన బంగారాన్ని బిస్కెట్ గా మార్చి హైదరాబాద్ లోని ఉప్పుగూడాలో అమ్మి 4 లక్షల 20 వేల రూపాయల నగదు



తీసుకున్నాడు. వచ్చిన డబ్బులతో తన భార్యకు బంగారు రింగును, స్కూటీకి ఉన్న మిగిలిన లక్ష 20 వేల రూపాయలను, తన స్నేహితుడు దగ్గర తీసుకున్న అప్పును చెల్లించాడు. మిగిలిన లక్ష 65 వేల రూపాయలను కుదబెట్టిన తన భార్య బంగారానికి చెల్లించి విడిపించుకున్నాడు. సీసీ కెమెరాల ఆధారంగా లక్ష్మీ ఇంటికి ఎవరెవరు వస్తున్నారని దానిపై విచారణ చేపట్టి అసలు నిందితుడిని పట్టుకొని అరెస్టు చేయగా నిందితుడు నేరం ఒప్పుకున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు వెల్లడించారు. నిందితుడు నుండి రూ. 2,33,500 నగదు, టీ ఎస్ 33- సీ 5838 నెంబర్ గల స్కూటీ, ఒక ఐ ఫోను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతి వేడుక



భద్రాచలం : లోకల్ గైడ్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ చైర్మన్ మహిమూద్ ఖాన్ ఆదేశాల మేరకు భద్రాచలం పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్137వ జయంతి మరియు జాతీయ విద్యా దినోత్సవం /మైనారిటీ సంక్షేమ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కుర్రాజులు గుట్ట దగ్గర గల కాహాల్ అనాధ ఆశ్రమం నందు విద్యార్థినీ విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి పట్టణ అధ్యక్షులు ఎస్కే అలీమ్ మాట్లాడుతూ భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ యొక్క సేవలను కొనియాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని విద్య అందరికీ అందించే బంగారు భవిష్యత్తు నిచ్చే నిధి అని అందరూ చదవాలి అందరూ ఎదగాలి అని విద్యార్థి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎస్కే అలీమ్, గౌరవ అధ్యక్షులు ఎస్కే ఉస్మాన్, ప్రధాన కార్యదర్శి ఎస్కే ఖాసిం పాషా, ఉపాధ్యక్షులు ఎండి అలీ, సహాయ కార్యదర్శి ఎస్కే సైరుద్దీన్, సీనియర్ నాయకులు ఎస్కే మస్తాన్, యమ్ డి బాబాజీ పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే తెల్లం



భద్రాచలం : లోకల్ గైడ్ :భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు. మండలంలోని 27 కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను మండల తహసిల్దార్ దనియాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా సంబంధిత కుటుంబ సభ్యులకు అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిరుపేద కుటుంబాలు వివాహాలు చేసుకొని ఇబ్బందులు పడకూడదని ముందస్తు ఆలోచనతో కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాలను అందజేయడం జరుగిందని అన్నారు. నియోజకవర్గ ప్రజలు పథకాలను వినియోగించుకోవాలని కోరారు. చెక్కులు అందుకున్న కుటుంబ సభ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకి పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్య ద్వారా పేదరికం నుంచి శాశ్వతంగా విముక్తి..... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### జాతీయ విద్యా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర



ఖమ్మం: లోకల్ గైడ్:విద్య ద్వారానే పేదరికం నుంచి శాశ్వత విముక్తి లభిస్తుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, స్వాతంత్రం వచ్చిన తరువాత మొట్ట మొదటి నెహ్రూ నాయకత్వంలోని క్యాబినెట్ లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారని, ఆయన పుట్టినరోజు సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తున్నామని అన్నారు. హిందీ, అరబిక్, బెంగాలీ, ఇంగ్లీష్ భాషలలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ పండితుడని, 11 సంవత్సరాల పాటు విద్యాశాఖ మంత్రిగా పని చేశారని, దేశంలోని అన్ని వర్గాల ప్రజలు చదువుకోవాలని ఆశయంతో కులమత బేధాలు లేకుండా పని చేశారని అన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలను గుర్తించిన ప్రభుత్వం 1992 లో భారతరత్న



అవార్డు అందజేసి గౌరవించిందని కలెక్టర్ అన్నారు. పేదరికం విద్యతో మాత్రమే దూరమవుతుందని భావించి ప్రతి పేదవాడికి విద్య అందే దిశగా చర్యలు తీసుకున్నారని అన్నారు. వ్యక్తిగతంగా మతపరమైన సంప్రదాయాలు పాటిస్తూ మనమంతా భారతదేశంలో భాగమని తెలిపారని అన్నారు. మన రాష్ట్రంలో ప్రభుత్వం మైనారిటీ విద్యపై దృష్టి పెడుతూ గురుకులాలను ఏర్పాటు చేసిందని, ప్రత్యేకంగా మైనారిటీ బాలికల విద్య పై దృష్టి సారించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇక్కడ అన్ని కులాలు వర్గాల వారు కలిసి చదువుకుంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, జిల్లా మైనార్టీ శాఖ అధికారి ముజాహిద్, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఆర్. స్వాతి ఎంపిక



గద్వాల, లోకల్ గైడ్:రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలకు జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతీ టాలెంట్ హై స్కూల్ విద్యార్థిని ఎంపికైనట్లు కరస్పాండెంట్ మాకం బీచుపల్లి తెలిపారు. పాఠశాలకు చెందిన విద్యార్థిని ఆర్. స్వాతి ఈ నెల 3వ తేదీన వనపర్తి జిల్లాలో జరిగిన జోనల్ స్థాయి ఫుట్ బాల్ పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిందన్నారు. ఈ నెల 14, 15,16 తేదీలలో నల్గొండ జిల్లా డాన్ బాస్కో అకాడమీలో జరగబోతున్న అండర్ 17 రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాకం బీచుపల్లి, ప్రిన్సిపాల్ రాచల వెంకటయ్య గౌడ్, ఇంచార్జ్ వెంకట కృష్ణారెడ్డి, పిఇటి లు వేణు, ఆనంద్, పాఠశాల సిబ్బంది విద్యార్థినికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘా ఉండాలి.. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,

### నెలవారీ ఇవిఎం గోడౌన్ తనిఖీ చేపట్టిన జిల్లా కలెక్టర్



ఖమ్మం: లోకల్ గైడ్ :ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ నెలవారీ తనిఖీ చేశారు.ఇవిఎం గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. అగ్నిమాపక పరికరాలు, సిసి కెమెరాలను పరిశీలించి, పనిచేస్తున్నవి, లేనిది అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సైరన్ మోగుతున్నది పరిశీలించారు. భద్రతా సిబ్బంది షిఫ్టు ల వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. భద్రతా లోపాలు లేకుండా చూడాలన్నారు. మొదటి అంతస్తు ఆవరణలో నీరు నిల్వకుండా చేపడుతున్న పనులు పరిశీలించారు. భద్రతాపరంగా ఎలాంటి లోపాలు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, ఎన్నికల డిటి అన్సారీ, ఆర్ అండ్ బి ఏఇ లలిత, అధికారులు తదితరులు ఉన్నారు



## పేదలకు ఆరోగ్య భరోసా!

### మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చొరవ : 83 మందికి రూ. 29 లక్షల సహాయం



పాలేరు: లోకల్ గైడ్:పేద ప్రజల కష్టాలను తీర్చడమే నిజమైన ప్రజాప్రతినిధి లక్షణమని నమ్ముతూ... తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు పాలేరు నియోజకవర్గ ప్రజలకు అండగా నిలుస్తున్నారు. వైద్య సహాయం అవసరమైన లబ్ధిదారుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను వేగవంతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. ఖమ్మం క్యాంపు కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీకి చెందిన లబ్ధిదారులకు ఈ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మంత్రి పొంగులేటి కృషితో పాలేరు నియోజకవర్గానికి ప్రతి నెలా దాదాపు రూ. 1 కోటి విలువైన సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరవుతున్నాయని తెలిపారు. ఈ నిధులతో నెలకు 400 మందికి పైగా లబ్ధి పొందుతున్నారని వెల్లడించారు. తాజా పంపిణీలో 83 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 29 లక్షల విలువ చేసే చెక్కులను అందజేయడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని దయాకర్ రెడ్డి స్పష్టం చేశారు. సీఎంఆర్ఎఫ్ సహాయం అందుకున్న పేద ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తమకు ప్రభుత్వం అందించిన ఈ సహకారం ఎంతో గొప్పదని కృతజ్ఞతలు తెలిపారు.

## క్రీడల ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం బాగుంటుంది,

### ఓటమి ముగింపు కాదు, విజయానికి నాంది,

### నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడాకారులు స్నేహపూర్వకంగా క్రీడల్లో పాల్గొనాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్, ఉమ్మడి నల్గొండ జిల్లాల తెలంగాణ గిరిజన ఆశ్రమ, గిరిజన సంక్షేమ వసతి గృహాలు, గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో 6వ గిరిజన జోనల్ స్థాయి క్రీడలను గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల



కల్వకుర్తి వేదికగా మంగళవారం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ బాదావత్ సంతోష్ హాజరయ్యారు, అనంతరం కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,. ప్రతి విద్యార్థి రోజువారీ జీవితంలో క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్రీడలు కేవలం పోటీలు గెలవడం లేదా బహుమతులు అందుకోవడం కోసం కాకుండా, జీవితంలో క్రమశిక్షణతో ముందుకు సాగేందుకు ప్రేరణగా ఉండాలని సూచించారు. క్రీడల ద్వారా ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించవచ్చని కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. విద్యార్థులు క్రీడలను కేవలం పాఠశాల స్థాయిలో మాత్రమే పరిమితం చేయకుండా, భవిష్యత్తులో కూడా క్రమంగా కొనసాగించాలని సూచించారు. క్రీడలు జీవితంలో ఎంతో ముఖ్యమైన భాగమని, అవి విద్యార్థుల్లో క్రమశిక్షణ, సహనం, జట్టు భావన వంటి విలువలను పెంపొందిస్తాయని ఆయన వివరించారు. క్రీడాభ్యాసం విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంచి, వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తుందని, క్రీడల్లో గెలిచినా ఓడినా సమానమేనని, ఓటమి అనేది విజయానికి నాంది అని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి స్నేహభావాన్ని అలవర్చుకుంటూ క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. నేడు నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి క్రీడాకారుల ఎంపిక క్రీడలను అట్టహాసంగా పూర్తి చేయాలని ఆయన కోరారు. క్రీడల్లో ఓటమిని ఒక పాఠంగా తీసుకుని, మరింత సాధన చేసి విజయాన్ని సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, తహసీల్దార్ ఇబ్రహీం, పాఠశాల ప్రిన్సిపల్ వివిధ పాఠశాలల ప్రిన్సిపల్స్, పీఈటీలు, క్రీడా కారులు, పేరెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కే.రమేష్ ఎన్నిక



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:రాష్ట్రోపాధ్యాయ సంఘం 79 వ వార్షిక కౌన్సిల్ సమావేశం రాష్ట్ర భవనం హైదరాబాద్ లో జరిగిన ఎన్నికలలో నాగర్ కర్నూల్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గుడిపల్లి లోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న కే.రమేష్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు ప్రభుత్వం ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు, పెండింగ్ డి.ఏలు, పి ఆర్ సి అమలు,సి.పి.యస్ రద్దు, రిటైర్డ్ఉపాధ్యాయుల బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు.వీరి ఎన్నిక పట్ల నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొత్త శ్రీధర్ రావు,మురళి,నాగర్ కర్నూల్ మండలం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బాలస్వామి, మధుసూదన్ రెడ్డి, నాయకులు సురేష్ బాబు,సత్యనారాయణ, ఈశ్వర్, శ్రీనివాసచారి, నరసింహ,హనుమంతు, శేఖర్,కార్తీక్,శ్రీనివాస్ గౌడ్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## కనులకు శోభాయానంగా కార్తీక కోటి దీపోత్సవం

### కార్తీక దీప కాంతులతో మెరిసిన పాలెం వెంకన్న దేవాలయం..



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా: నాగర్ కర్నూలు జిల్లా బిజినపల్లి మండలం పాలెం తోటపల్లి సుబ్రహ్మణ్యం శర్మ స్ఫూర్తితో పాలెం గ్రామంలో శ్రీ అలర్మేల్ మంగ సమేత వేంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో ఆధ్యాత్మిక సాంస్కృతిక సాహితీ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరగయి.అందులో భాగంగా కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని సోమవారం రాత్రి ఆలయ ఆవరణలో దాతల సహకారంతో ప్రదోషకాలం మొదలుకొని రాత్రి వరకు కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆధ్యాత్మిక వక్త నల్లన్ చక్రవర్తి పద్మశ్రీ చే కార్తీక మాస దీప విశిష్టతను చక్కగా వివరించారు. కార్తీక మాసంలో దీపారాధన, విశిష్టతను సంపూర్ణంగా వివరించారు. వారినీ ఆలయం నుండి శాలువలతో ఘనంగా సత్కరించారు మాజీ ఎంపీటీసీ జగన్ మోహన్ మెమొంటో అందజేశారు. కోటి దీపోత్సవం దీపారాధనలో భక్తులు,మాజీ ధర్మ కర్తలు.అభివృద్ధి కమిటీ సభ్యులు ,గ్రామ పెద్దలు. మహిళలు అధిక సంఖ్యలో భక్తిశ్రద్ధలతో పాల్గొని విజయవంతం చేశారు.దీప ప్రజ్వలన కావలసిన సామాగ్రి అంతయు దాతల సహకారంతో ఏర్పాటు చేశామని, దీపారాధన అనంతరం స్వామివారికి నివేదించిన ప్రసాదాన్ని భక్తులందరికీ వితరణ చేశారని ఆలయ చైర్మన్ మనుసాని విష్ణుమూర్తి,కార్యనిర్వహణాధికారి. సీ హెచ్ రంగారావు లు తెలిపారు.కోటి దీపోత్సవ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు, మహిళలు,చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# కల్వకుర్తి మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ,

## మొక్కజొన్న నాణ్యత పరిశీలించిన,

## రైతులకు పారదర్శకంగా, సకాలంలో చెల్లింపులు చేయాలి,

## నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా,: మంగళవారం కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులతో మాట్లాడి, వారికి అందిస్తున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. మొక్కజొన్న సేకరణ కేంద్రంలో రైతుల నుండి సేకరించిన మొక్కజొన్న నిల్వల నాణ్యతను స్వయంగా పరిశీలించి, కొనుగోలు ప్రక్రియ సక్రమంగా జరుగుతున్నదా అనే అంశాన్ని పరిశీలించారు. తేమశాతం యంత్రం సహాయంతో పరీక్షించి, పంట నాణ్యతను అంచనా వేశారు. కొనుగోలు కేంద్రాల్లో తేమశాతం ప్రమాణాలు సరిగ్గా పాటించబడుతున్నాయా లేదా అనే విషయాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాలను సమీప ప్రాంతాల్లో మరింత అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే, ప్రతి కొనుగోలు కేంద్రంలో సరిపడా అన్ని వసతులను అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు.



రైతులు మార్కెట్ యార్డుకు తెచ్చిన పంటను నిల్వ చేయడంలో లేదా తరలించడంలో సమస్యలు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. రవాణా సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేయాలని, రవాణా వ్యవస్థ సజావుగా సాగేందుకు ట్రాక్టర్ల మరియు లారీలు అందుబాటును సమీక్షించాలని అధికారులు సూచించారు. పంట తేమ శాతం, నాణ్యత ప్రమాణాలపై సిబ్బంది స్పష్టమైన అవగాహనతో పని చేయాలని, రైతులకు తగిన ధర లభించేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. రైతులు కేంద్రాలకు తెచ్చిన వెంటనే తూకం వేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనవసర కాలయాపనతో రైతులను ఇబ్బంది పెట్టకుండా చూడాలన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన మొక్కజొన్న ఆన్లైన్ వివరాల నమోదు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు.మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియలో పారదర్శకతను కాపాడుతూ, రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూసుకోవాలని కలెక్టర్ ప్రత్యేకంగా సూచించారు. రైతులు ఎదుర్కొంటున్న చిన్నచిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట మార్క్ ఫెడ్ అధికారులు తహసీల్దార్ ఇబ్రహీం, తదితరులు ఉన్నారు

# పత్తి కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి .... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం రూరల్ పోలేపల్లి: లోకల్ గైడ్ :చలి తీవ్రతతో తేమ శాతం విషయంలో పత్తి రైతులు అప్రమత్తంగా ఉండాలికపాస్ కిసాన్ యాప్ లో దగ్గరలోని జిన్నింగ్ మిల్లుకు స్లాట్ నమోదు చేసుకోవాలికౌలు రైతులు సిసిఐ కేంద్రాల్లో పత్తి విక్రయానికి రైతు వేదికలలో నమోదు చేసుకోవాలిఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి లోని సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్రైతులు ప్రభుత్వ మద్దతు ధరకు పత్తి అమ్ముకునేలా చర్యలు తీసుకున్నామని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలుకు అధికార యంత్రాంగం ద్వారా అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





అన్నారు.మంగళవారం ఖమ్మం రూరల్ మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటించి, పలు సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. జి.ఆర్.ఆర్. జిన్నింగ్ మిల్స్, పొన్నేకల్లులోని సీసీఐ కేంద్రాన్ని సందర్శించి పత్తి కొనుగోలు ప్రక్రియ, ట్యాబ్ ఎంట్రీ, గేట్ ఎంట్రీ పాస్, పంట నమోదు లను పరిశీలించారు. రైతులు తీసుకువచ్చిన పత్తి పంటను తేమ యంత్రంతో పరిశీలిస్తున్న తేమశాతం ను గమనించారు. రైతులతో మాట్లాడుతూ, వారి సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. చలిమంచు దృష్ట్యా తేమశాతంలో కొంతమేర వెసులుబాటు ఇవ్వాలని, ఆకాల వర్షాల వలన కొంత పత్తి పంట దెబ్బతిన్నందున గిట్టుబాటు ధర కల్పించాలని, సెంటర్ లో కొనుగోలు సాయంత్రం సమయం పెంచాలని, తెచ్చుకున్న పంటను ఆదేరోజు కొనుగోలు చేయాలని రైతులు కలెక్టర్ కు విన్నవించుకున్నారు. తక్షణమే స్పందించిన కలెక్టర్ అధికారులను కొనుగోలులో రైతులకు అన్యాయం జరగకుండా అధికారులు బాధ్యతగా వ్యవహరించి, ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పత్తి పంట తీసుకు వచ్చిన రైతులకు కనీస మద్దతు ధరను చెల్లించడం జరుగుతుందని, అలాగే రైతులు తేమశాతం 12 ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు. జిన్నింగ్ మిల్స్ కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసువచ్చిన పత్తిని అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి తేమ శాతం పేరుతో కొనుగోలు ఆలస్యం చేయకుండా ఆదే రోజు కొనుగోలు అయ్యేలా చూడాలన్నారు. నవంబర్ నెలలో అధికంగా పత్తి పంట కొనుగోలు జరుగుతుందని, దీనికి అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేయాలని, రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు సకాలంలో అందించాలని తెలిపారు. వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి, పత్తి కొనుగోలు ప్రక్రియ సజావుగా అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి సీసీఐ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు సౌకర్యార్థం కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుకింగ్ చేసుకునే విధంగా హెల్ప్ సెల్స్ డెస్క్ ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పత్తి పంటను ఆర బెట్టుకుని 12శాతం నిర్ణీత తేమశాతం వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వెళ్తే రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని కలెక్టర్ తెలిపారు. రైతులకు సౌకర్యంగా ఉండే విధంగా సమీపంలో గల జిన్నింగ్ మిల్లు కు మ్యాప్ చేసుకొని పత్తి పంట విక్రయం జరిగేలా రైతులు చూసుకోవాలన్నారు. మారిన వాతావరణం, తీవ్రమైన చలి పరిస్థితులు దృష్ట్యా తేమ శాతం విషయంలో 12 శాతం పైగా ఉన్న పత్తిని కూడా కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతుందని అన్నారు. పత్తి రైతులతో పాటు కౌలు రైతులు కపాస్ కిసాన్ యాప్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవడం కోసం సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు అందుబాటులో ఉంటారని, రైతులతో పాటు కౌలు రైతులు యాప్ లో నమోదు చేసుకుంటే పత్తి అమ్ముకోవడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటాయని కలెక్టర్ తెలిపారు.ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట ఖమ్మం రూరల్ మండల తహసీల్దారు రాంప్రసాద్, సంబంధిత అధికారులు వీరాంజనేయులు, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కాపు సంఘం అధ్యక్షులు మిరియాల రాఘవరావు, ప్రీతం ఆధ్వర్యంలో

## -ఘనంగా కార్తీక మాస వనభోజన మహోత్సవం




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శ్రీ కృష్ణ దేవరాయ కాపు సంఘం అధ్యక్షులు మిర్యాల రాఘవరావు మిర్యాల ప్రీతం ఆధ్వర్యంలో యస్ఎన్రెడ్డి గార్డెన్లో కార్తీక మాస వనభోజన మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సంఘం నాయకులు, మహిళా సభ్యులు, యువత, పిల్లలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. సంప్రదాయ పద్ధతిలో కార్తీక వనభోజనాన్ని నిర్వహించడం ద్వారా కాపు సమాజ ఐక్యత, సాంస్కృతిక విలువలను ప్రతిబింబిస్తూ ఈ వేడుక ఉత్సాహంగా సాగింది. ఉదయం నుంచే భక్తులు, సభ్యులు పెద్ద ఎత్తున గార్డెన్కి తరలివచ్చి కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం భక్తిశ్రద్ధలతో దీపాలు వెలిగించి, భోజన వంటకాలు తయారు చేసి అందరూ కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు



మిరియాల రాఘవరావు మాట్లాడుతూ..కార్తీక మాసం పుణ్యమాసం. వనభోజనా లు మన సంప్రదాయాలను గుర్తు చేస్తాయి, సమాజ బంధాలను మరింత బలపరుస్తాయి. ఈ కార్యక్రమం ద్వారా కాపు సంఘ సభ్యుల మధ్య ఐక్యత, ప్రేమాభిమానాలు పెరుగుతున్నాయి అని అన్నారు. ఈ వేడుకలో ప్రముఖ అతిథులుగా పలువురు కాపు సమాజ పెద్దలు, విద్యావేత్తలు, వ్యాపారవేత్తలు పాల్గొని. సంఘం వారు చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. చిన్నారు లు సాంస్కృతిక ప్రదర్శనల తో ఆకట్టుకున్నారు. సాంప్రదాయ క్రీడలు, పాటలు, నృత్యాలతో వేదిక సందడిగా మారింది. ఈ కార్యక్రమం చివరగా భోజన విందు ఏర్పాటు చేయగా, అందరూ భక్తిశ్రద్ధలతో బోజనాలు చేసారు. నిర్వాహకులు పాల్గొన్న ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

# జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా విద్య ప్రాముఖ్యతపై

## - అవగాహన సదస్సు పాల్గొన్న..కన్వీనర్ రామస్వామి యాదవ్



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని కొండాపూర్ డివిజన్ పరిధిలోని గచ్చిబౌలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ నేతృత్వం వహించగా, పాఠశాల ప్రధానోపాధ్యాయిని, రిహానా బేగం అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం ఎడ్యుకేషన్ అండ్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ విభాగానికి చెందిన ఆచార్య తాళ్ళ సుమాలిని హాజరై మాట్లాడుతూ..దేశంలో గుణాత్మక విద్యకు మార్గదర్శిగా నిలిచిన అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివి. ఆయన విద్యాభివృద్ధికి, సాంస్కృతిక సంస్థల స్థాపనకు విశేష కృషి చేశారు. విద్య వలన సమాజ అభివృద్ధి, ఆర్థిక ప్రగతి, విలువలతో కూడిన జీవన విధానం సాధ్యమవుతాయి అని అన్నారు. అంతేకాక, నేటి విద్యార్థులు సాంకేతికత ను సద్వినియోగం చేసుకుంటూ, చెడు అలవాట్లకు దూరంగా ఉండి, పుస్తక పఠనం, వ్యాయామం, ధ్యానం వంటి అలవాట్లను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఆర్ ఎస్ అధికారి భాస్కర్రెడ్డి, అధ్యాపకులు జి.రాములు, జి.హన్మంతు, కె.మోహన్, మహేష్ గౌడ్, జగదీష్, విద్యార్థులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు శివరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ తీవ్రవాదుల దాడి ఒక పిరికిపంద చర్య

## కేంద్ర హెూం మంత్రి అమిత్ షా నైతిక బాధ్యత వహించి

## రాజీనామా చేయాలి, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ డిమాండ్



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా: నిన్న దేశ రాజధాని ఢిల్లీ నగరంలో జరిగిన తీవ్రవాద ముష్కరుల ఉగ్రదాడి ఒక పిరికిపంద చర్య అని భారతదేశం ఇలాంటి చర్యలకు భయపడేది లేదని సిపిఐ స్పష్టం చేసింది నేడు నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తీవ్రవాద చర్యలకు వ్యతిరేకంగా తీవ్రవాద దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ శ్రేణులు తీవ్రవాదం నశించాలి ప్రపంచ శాంతి వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా దేశంలో తీవ్రవాదుల దాడులు విచ్చలవిడిగా పెరిగిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు మతం పేరుతో దేశం పేరుతో కొంతమంది మూరు?లు చేస్తున్న ఈ నెరవేదానికి సరైన సమాధానం భారతదేశ ప్రజల ఐక్యతతో జవాబు చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా తీవ్రవాదుల దాడులు ఒక ఆనవాయితీగా మారింది మన దేశంలోని ఆయన విమర్శించారు ఢిల్లీ నగరంలో బాంబు పేలుడు మన దేశ రక్షణ వ్యవస్థకు ఒక పెద్ద సవాల్ అని అంత పెద్ద నగరంలో అంత పేలుడు పదార్థాలు అత్యంత రద్దీతో కూడిన ఎర్రకోట సమీప ప్రాంతాల్లోకి ఎలా వచ్చాయి అనేది కేంద్ర ప్రభుత్వం హెూంశాఖ సమాధానం చెప్పాలన్నారు నిత్యం దేశ రక్షణ అంటూ కబుర్లు చెప్పే మోడీ అమిత్ షాలు సమాధానం చెప్పాలన్నారు సరిగ్గా కొన్ని నెలల క్రితం పెహల్గామ్ లో జరిగిన దాడిని దేశం ఇంకా మరువలేదని ఆ చేతు జ్ఞాపకాల మరువక ముందే దేశ రాజధాని నడిబొడ్డున ఇంత పెద్ద పేలుడు జరగడం అనేది దేశ ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని ఫయాజ్ ఆవేదన వ్యక్తం చేశారు దేశంలో కేంద్ర ప్రభుత్వం చేసే ప్రతి చర్యకు దేశ రక్షణ కోసం చేశాం దేశంలో తీవ్రవాద చర్యలు అరికట్టడానికి చేసామని గొప్పలు చెప్పే అమిత్ షా ఈ దాడికి నైతిక బాధ్యత వహించి తక్షణం కేంద్ర హెూంమంత్రికి రాజీనామా చేయాలని సిపిఐ డిమాండ్ చేస్తుందన్నారు పెద్ద ఎత్తున తీవ్రవాదులు దేశంలోకి చొరబడుతుంటే మన ఇంటలిజెన్స్ వ్యవస్థ రక్షణ ఏజెన్సీలు ఏం చేస్తున్నాయని ఆయన ప్రశ్నించారు ఇప్పటికైనా దేశమంతా ఏకమై తీవ్రవాద మూకలకు వారి కర్తవ్యం భాషలో సమాధానం చెప్పేందుకు ఐక్యతతో ముందుకు నడవాలని ఆయన కోరారు అనంతరం తీవ్రవాద దిష్టిబొమ్మను దగ్ధం చేశారు,ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు మారేడు శివశంకర్, కృష్ణాజి, టి, కిరణ్ కుమార్, ఎండి కుతుబ్దిన్, సిపిఐ నాయకులు, మధు గౌడ్, ఈర్ల భూపేష్, సిపిఐ నాగర్ కర్నూల్ పట్టణ సహాయ కార్యదర్శి, కొత్త రామస్వామి కల్వకోల్ శాఖ కార్యదర్శి సంఘముని కృష్ణ , సంగం కుమార్, సి శేఖర్, తక్షణమూర్తి, శేఖర్ జి శివకుమార్, తదితరులు పాల్గొన్నారు

# మియాపూర్, ప్రశాంత్నగర్ రోడ్డుపై కల్వర్టు పనులు

## -నిలిచిపోవడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

## -పట్టించుకొని అధికారులు, ప్రజా ప్రతినిధులు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): మియాపూర్ వీడియ కాలనీ వెనకవైపు నుండి ప్రశాంత్నగర్కు వెళ్లే రహదారిపై పటేల్ చెరువు వద్ద నెలల క్రితమే ప్రారంభించిన కల్వర్టు పనులు ఇంకా పూర్తి కాలేదు. పనులు మధ్యలోనే ఆగిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కల్వర్టు నిర్మాణం ఆగిపోయిన కారణంగా చెరువు నీటిని పక్క దారిలో మళ్లించడం జరిగింది. దీని వల్ల యం నగర్, ప్రశాంత్నగర్, స్టాలిన్నగర్ ప్రాంతాలతో పాటు సెంట్రిటా స్కూల్, గవర్నమెంట్ స్కూల్, శారదా స్కూల్, అలాగే టివిన్ నగర్ పరిధిలోని లీడింగ్ స్ట్రింగ్స్ స్కూల్కు వెళ్లే విద్యార్థులు రోజూ తీవ్ర ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నారు. అలాగే సమీప బస్తీల నుండి అపార్ట్మెంట్లకు గృహ సేవల కోసం వెళ్లే మహిళలు కూడా తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుతం ఈ దారిని మూసివేయడంతో ప్రజలు జెపి నగర్ మీదుగా లేదా ఆల్విన్ చౌరస్తా రోడ్ మార్గం మీదుగా సుమారు 4 కిలోమీటర్ల దూరం తిరిగి వెళ్లాల్సి వస్తోంది. ఈ దూరం తిరగలేక చాలా మంది కాలువలో రాళ్లు వేసుకుని దాటుతున్నారు. ఈ క్రమంలో పలువురు పిల్లలు కాలు జారి కాలువలో పడిన సంఘటన లు చోటుచేసుకున్నాయి. అదృష్టవశాత్తూ కాలువ లోతు తక్కువగా ఉండటంతో ప్రమాదం తప్పింది. స్థానికులు ఈ రహదారి కల్వర్టు పనులను వెంటనే పునఃప్రారంభించి పూర్తి చేయాలని, ప్రజల రాకపోకలకు భద్రత కల్పించాలని సంబంధిత అధికారులను విజ్ఞప్తి చేశారు.

# జూబ్లీహిల్స్లో బీఆర్ఎస్ విజయం ఖాయం

## -శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్, ముద్దంగుల మల్లేష్



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ మీడియా సమావేశం మంగళవారం నివసించారు. ఈ సమావేశానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రవీందర్ యాదవ్ హాజరై ఆమెకు పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ..మాగంటి సునీత గోపీనాథ్ కేవలం పార్టీ అభ్యర్థి మాత్రమే కాదు, ప్రజా సేవలో నిబద్ధతతో ఉన్న నాయకురాలు. ఆమె అభ్యర్థిత్వం బీఆర్ఎస్ పార్టీ బలం, ప్రజల విశ్వాసానికి ప్రతీక. సీఎం కేసీఆర్ సంక్షేమ పాలనను కొనసాగించగల సత్తా సునీతకే ఉంది అని అన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు ఈసారి అభివృద్ధి, స్థిరత్వానికి ఓటు వేస్తారు. బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ప్రజలలో స్పష్టమైన అభిప్రాయం నెలకొంది అని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో గత దశాబ్ద కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన పలు అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతుల మెరుగుదల, మహిళా శక్తీకరణ కార్యక్రమాలు ప్రజల మన్ననలు పొందాయని చెప్పారు. మాగంటి సునీత గోపీనాథ్ విజయం అంటే అభివృద్ధి కొనసాగింపుకి మద్దతు అని ఆయన పేర్కొన్నారు. ఈ ఉప ఎన్నికలలో బి ఆర్ ఎస్ అభ్యర్థి మాగంటి సునీత విజయం సాధించాలని పలువురు వ్యక్తం చేశారు. మీడియా సమావేశంలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# అందెశ్రీ కి హెచ్ సియు తెలుగుశాఖ నివాళి



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): తెలంగాణ జాతీయగీతం రచించిన అందెశ్రీ మరణం తెలుగు సాహిత్యానికి తీరని లోటని, నిరుపేద కుటుంబంలో పుట్టి, తన ప్రతిభతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోగలగడం సామాన్య మైన విషయం కాదనీ హెచ్ సియు తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య పిల్లలమర్రి రాములు వ్యాఖ్యానించారు. అందెశ్రీ మరణానికి సంతాపాన్నితెలుపుతూ అధ్యాపకులందరూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. మాయమై పోతున్నడమ్మా మనిషన్న వాడు అనే గేయ రచన ద్వారా మనుషులలోని మానవత్వాన్ని తట్టి లేపిన ఒక ఉత్తమ గేయరచయిత అని ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు తెలిపారు. ఎంతో ప్రతిభావంతుడైన అందెశ్రీకి ఆరోగ్యం సహకరించి ఉంటే ఎన్నో ఉత్తమ గేయాలు రచించి ఉండేవాడని ఆచార్య గోనా నాయక్ అభిప్రాయపడ్డారు.అందెశ్రీ మరణించిన సందర్భంగా హెచ్ సియు తెలుగు శాఖలో ఆచార్య పిల్లలమర్రి రాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలుగు శాఖకు చెందిన అధ్యాపకులు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, ఆచార్య ఎం.గోనానాయక్, ఆచార్య పమ్మి పవన్ కుమార్, ఆచార్య డి.విజయలక్ష్మి, ఆచార్య పి.వారిజారాణి, ఆచార్య త్రివేణి వంగరి, ఆచార్య భూక్య తిరుపతి, డా.బి.భుజంగరెడ్డి, డా.పి.విజయ్ కుమార్, డా.బాశెట్టి లత, డా.డి.విజయకుమారి తదితరులు పాల్గొని వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఘనంగా నివాళులు అర్పించారు.

# రోడ్డును కబ్జా చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

## -కాలనీ వాసులు డిమాండ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): మక్త మహబూబ్పేట్ గ్రామ ప్రజలకు రాకపోకలు సులభం కావడానికి ప్రభుత్వం వేసిన రోడ్డును ఒక వ్యక్తి ఆక్రమించడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డును వెంటనే తెరవాలని, కబ్జాదారుడిపై చర్యలు తీసుకోవాలని చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్కు గ్రామ సంక్షేమ సంఘం సభ్యులు ఫిర్యాదు సమర్పించారు. గ్రామస్థుల వివరాల ప్రకారం.. శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మియాపూర్ డివిజన్ పరిధిలో గల మక్త మహబూబ్పేట్, రెడ్డి కాలనీ, బీకే ఎన్క్లేవ్, జేపీ నగర్, హెచ్ఎమ్టి స్వర్ణపూరి వంటి కాలనీల ప్రజలు దీప్తిశ్రీ నగర్, లింగంపల్లి, చందానగర్ వైపు వెళ్లడానికి గత వందేళ్లుగా ఒక మట్టి రోడ్డు ఉపయోగిస్తున్నారు. కాలక్రమేణా ప్రభుత్వం ఆ మార్గంపై బీటీ రోడ్డు వేసింది. అయితే ఇటీవల మక్త ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఓ వ్యక్తి రోడ్డును తన భూమి అంటూ ఆక్రమించి రేకులు పాతి రోడ్డును మూసివేశాడు. దీంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తాయి. ప్రజా అవసరాల దృష్ట్యా వేయించిన రోడ్డును మూసివేయడం అర్థరహితం. అధికారులు ఇంతకాలం మౌనంగా ఉండటం విచారకరం అని గ్రామస్తులు విమర్శించారు. ఈ సందర్భంగా సంక్షేమ సంఘం సభ్యులు మాట్లాడుతూ.. ఒకవేళ ఆ స్థలం అతనిది అయితే ప్రభుత్వం ప్రత్యామ్నాయం చూపి రోడ్డును పునరుద్ధరించాలి. లేనిపక్షంలో జీహెచ్ఎంసీ కార్యాలయం ముందు ధర్నా చేస్తాం అని హెచ్చరించారు. ప్రజా రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్న కబ్జాదారుడిపై తక్షణ చర్యలు తీసుకొని రోడ్డును తిరిగి తెరవాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిగూడలో ఓటు హక్కు వినియోగించిన -బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్, ఎల్లారెడ్డి గూడలోని శ్రీ కృష్ణ దేవరాయ వెల్ఫేర్ సెంటర్ బూత్ నెంబర్-290లో తన ఓటు హక్కును వినియోగించారు. ఈ సందర్భంగా ఆమె ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క ఓటు విలువైనదని, ప్రజలు తమ ఓటు హక్కును తప్పక వినియోగించి మంచి నాయకత్వాన్ని ఎన్ను కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాగంటి సునీత గోపీనాథ్ తో పాటు కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు కూడా ఈ సందర్భంగా ఆమెతో కలసి పాల్గొన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద ఆమెను చూసిన స్థానికులు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆహార విక్రయ కేంద్రాల పై తనిఖీలు నిర్వహించాలి.

## రాష్ట్రీయ శ్రీరామ్ సేన ఆధ్వర్యంలో

## మున్సిపల్ ఉప కమిషనర్ , ఫుడ్ సేఫ్టీ జోనల్ ఇన్చార్జికి వినతిపత్రం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).రాష్ట్రీయ శ్రీరాంసేన ఆధ్వర్యంలో మంగళవారం నల్గొండ మున్సిపల్ ఉప కమిషనర్ రవీందర్ రెడ్డి ని, ఫుడ్ సేఫ్టీ జోనల్ ఇంచార్జ్ జ్యోతిర్మయి ని, కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది.నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఆహార పదార్థాల విక్రయ కేంద్రాలను ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా పరిధి లోకి వచ్చు ఆహార విక్రయ కేంద్రాలు అన్నియు తనిఖీలు నిర్వహించగలరని ఆహారం నాణ్యత పరిణామాలు పాటించని యజమానులకు తగు జరిమానాలు, తగు నోటీసులు విధించి తగు చట్టపరమైన చర్యలు చేపట్టగలరని, పౌర హక్కుల పరిరక్షణ చట్టము - 1955, పౌర హక్కుల పరిరక్షణ నిబంధనలు- 1977, జాతీయ మానవ హక్కుల కమిషన్ (కార్య విధానం) నిబంధనలు -1994, ప్రకారం-21 నకు సంబంధించి, వ్యక్తి ప్రాణానికి, స్వేచ్ఛకు, రక్షణ హక్కు వ్యక్తి స్వేచ్ఛ, జీవించే హక్కులకు భంగం ఆటంకం, అంతరాయం, కలిగే విధంగా శాఖాహారం, మాంసాహారం, విక్రయదారులు, ఎన్విరాన్మెంటల్ సానిటేషన్, ఎన్విరాన్మెంటల్ హెల్త్, ఎన్విరాన్మెంటల్ హైజీన్ , పాటించని ఫుడ్ విక్రయదారులపై తగు చట్టపరమైన చర్యలు చేపట్టగలరని మనవి, అభ్యర్థన. ఇందులకు తగు విధముగా తగు తనిఖీలు నిర్వహించగలరని లీక్స్ కలిగి లేని ఫుడ్ విక్రయ షాపులకు తగు నోటీసులు జారీ చేయగలరు నిర్ణీత ధరల కంటే అధిక ధరలకు ఆహ ర విక్రయాలు, అక్రమ చార్జీలకు పాల్పడుతున్న వారిపై తగు చట్టపరమైన చర్యలు చేపట్టగలరని మనవి. తమరి మున్సిపాలిటీ పరిధిలో కోతుల బెడద కుక్కల బెడద అధికంగా ఉన్నందున తగు చర్యల ద్వారా నియంత్రించగలరు. తగు చర్యలు చేపట్టగలరు అన్ని మున్సిపాలిటీ ఉప కమిషనర్ ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ శ్రీరాంసేన, వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జల్లెల గోవర్ధన్ , కన్నెకంటి క్రాంతి కుమార్ , రిటైర్డ్ ఆర్మీ సత్యనారాయణ, పోతేపాక యాదగిరి, మరియు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు

## కల్లు గీత వృత్తిదారుల సమస్యల పరిష్కారించాలి.
## పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి.
## జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట గీత కార్మికుల ధర్నా



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్).కల్లుగీత వృత్తిలో చెట్లపై నుండి పడి మరణించిన కుటుంబాలతో పాటు శాశ్వతంగా గాయపడిన వారికి చెల్లించా ల్సిన రూ.13 కోట్ల ఎక్స్రేషియా బకాయిలను తక్షణమే విడుదల చేయాలని చేయాలని తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షులు పబ్బు వీరాస్వామి,జిల్లా కార్యదర్శి బొడిగె సైదులు డిమాండ్ చేశారు.కల్లు గీత వృత్తిదారుల సమస్యల పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ గీత వృత్తిలో చనిపోయిన కుటుంబాలకు ఎక్స్రేషియోను 5 నుండి 10లక్షలకు తాత్కాలిక గాయాలతో భాదితులైన వారికి 2 లక్షలకు పెంచాలి. మెడికల్ బోర్డు విధానాన్ని రద్దుచేసి, ప్రభుత్వ సివిల్ అసిస్టెంట్ సర్జన్ పర్యవేక్షనలో తాత్కాలిక శాశ్వత వికలాంగుల నిర్ధాణ పాత పద్ధతిలోనే సర్టిఫికెట్ పద్ధతిని పునరుద్ధరించాన్నారు. షెడ్యూల్ ఏరియాలోని కల్లు గీత వృత్తిలో వున్న గీత వృత్తిదారులకు సహకార సంఘాలు, టిఎఫ్తాలు ఇవ్వాలని, గీత వృత్తిదారు లందరికి రక్షణ వృత్తి పరికరాలు అందించాలని, నీర స్కీమ్ కల్లు గీత సహకార సంఘాల ద్వారా అమలు చేయాలని, పెన్షన్ రూ.5వేలకు పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కల్లుగీత వృత్తిదారులకు 560 జీవో ప్రకారం సొసైటీలకు భూమి, షాపులకు స్థలాలు, వృత్తి అభివృద్ధికి సంక్షేమ నిధులు కేటాయించా లని డిమాండ్ చేశారు. ఏండ్లు తరబడి పెండింగ్ లో ఉన్న ఎక్స్రేషియా బకాయిల విడుదల చేయాలన్నారు. పెండింగ్ వున్న గీత కార్మికుల పెన్షన్ దరఖాస్తులు, గుర్తింపు కార్డులు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ధర్నా అనంతరం గీతా కార్మికుల సమస్యలపై జిల్లా కలెక్టర్ కార్యాలయం ఏఓ మోతిలాల్ కు మెమొరండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గీత పనివాళ్ల సంఘం జిల్లా అధ్యక్షులు పబ్బు వీరస్వామి, ప్రధాన కార్యదర్శి బొడిగె సైదులు, ఆర్గనైజింగ్ కార్యదర్శి సురిగి చలపతి, సాయ కార్యదర్శి పల్లె శంకర్ జిల్లా కార్యవర్గ సభ్యులు చింతపల్లి పుల్లయ కుంభం జయరాములు, జోగు సురేందర్, గంట నాగేష్, మారగొని మల్లయ్య బొడిగ బక్క శెట్టి , వనం వెంకన్న, కర్నాటి వెంకటేష్, దోతి పందరి, మిద్దెల రామలింగయ్య, బొడిగ బక్క శెట్టి, మారగొని మల్లయ్య, బొడిగె సత్తయ్య, ఉయ్యాల చంద్రయ్య, లెనిన్, కట్కూరి వెంకన్న, బోయపల్లి నరసింహ తదితరులు గీత కార్మికులు మొదలు వారు పాల్గొన్నారు.

## భారత స్వాతంత్ర సమరయోధుడు, భాషా కోవిదుడు, దేశ విద్యా రంగ అభివృద్ధికి కృషిచేసిన మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ స్పూర్తితో ముందుకెళ్లాలి.

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) భారత స్వాతంత్ర సమరయోధుడు, బహుభాషా కోవిదుడు, దేశ విద్యారంగ పురోభివృద్ధికి కృషిచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్పూర్తితో ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు.భారత దేశ మొదటి విద్యా శాఖ మంత్రి, మైనార్టీల అభివృద్ధికి ఎంతో కృషిచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి, జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు . ఈ సందర్భంగా కలెక్టర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశ విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని, ఆయన సమయంలోనే ఐఐటి వంటి అత్యున్నత విద్యా సంస్థలను స్థాపించడం జరిగిందని తెలిపారు. అంతేకాక ఆయన భారతరత్న గ్రహీత అని,సకల భాషా కోవిదుడని, అరబిక్, ఇంగ్లీష్ ,ఉర్దూ, హిందీ, పర్షియా,బెంగాలీ వంటి భాషలలో మంచి ప్రావీణ్యం సంపాదించారని తెలిపారు. అందరితో సౌమ్యంగా మాట్లాడుతూ మృదుస్వభావిగా పేరుపొందారని, మైనార్టీల సంక్షేమానికి ఎంతో కృషి చేశారని చెప్పారు. వారి ఆశయాల కనుగుణంగా, వారి స్పూర్తితో జిల్లాలో విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,ఇంచార్జ్ డి ఆర్ ఓ వై.అశోక్ రెడ్డి,జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి విజయేందర్ రెడ్డి,డి ఈ ఓ భిక్షపతి,కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతీలాల్,మైనారిటీ పెద్దలుడాక్టర్ ఎం ఏ ఖాన్,సయ్యద్ హసన్,ఎం డి సలీం,ఎం ఏ రఫీ,ఉమర్ షరీఫ్,సయ్యద్ జాఫర్,బాబాజియఉద్దీన్,మసిఉద్దీన్,అహ్మద్ ఖలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను , ఏరియా హాస్పిటల్స్ ను బలోపేతం చేయాలి .

### ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ.



నల్లగొండ .(లోకల్ గైడ్ నల్లగొండ పట్టణంలోని మాన్యం చిలక హాస్పిటలను ఐద్వా ఆధ్వర్యంలో మంగళవారం సర్వే నిర్వహించారు . సర్వే ఉద్దేశించి ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ మాట్లాడుతూ మాన్యం చిలుక హాస్పిటల్ కి సొంత భవనం లేదు 150 మంది వరకు నిత్యం ఓపీ పేషెంట్లు వస్తుంటారు. మంగళవారం ఆరోగ్య మహిళకార్యక్రమం నిర్వహిస్తున్నారు. చీకటిగా వెలుతురు లేకుండా గాలి లేకుండా మహిళలు ఇబ్బంది పడుతున్నారు. సిబ్బందికి వేతనాలు మూడు నెలల వరకు కూడా రావడంలేదని ఇబ్బంది పడుతున్నారు సిబ్బందికి ప్రతి నెల కూడా వేతనాలు అందించాలని, మందులు అందుబాటులో ఉంచాలని, మన్యం చిలుకహాస్పిటల్కు నూతన బిల్డింగ్ కు కేటాయించిన నిధులు అయిపోయినాయి బిల్డింగ్ అసంపూర్తి గానే ఉంది. బిల్డింగుకు కొత్త నిధులను కేటాయించి అసంపూర్తిగా ఉన్న బిల్డింగును త్వరగా పూర్తిచేసిసొంత భవనం అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ఇద్దరు స్టాఫ్ నర్స్ ఉండాల్సింది ఒక్కరే ఉన్నారు అదనంగా ఇంకో నర్సును కేటాయించాలని అన్ని మందులను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో నాగలక్ష్మి, శృతి, శ్రావ్య తదితరులు పాల్గొన్నారు.

## కేఎస్‌పీపీలో విద్యా షా 'రంగ్ సుఫియానా' సంగీత కచేరీతో

### -మంత్రముగ్ధులైన ప్రేక్షకులు




పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): హైదరాబాద్ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కేఎస్‌పీపీ)లో మంగళవారం జరిగిన 'సంస్కృతి' కార్యక్రమంలో ప్రఖ్యాత గాయని, స్వరకర్త విద్యా షా సూఫీ సంగీత కచేరీ 'రంగ్ సుఫియానా'తో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు.కర్ణాటక సంగీతంలో శిక్షణ పొందిన విద్యా షా తుమ్రీ, దాద్రా, సూఫీ సంగీతం వంటి పలు సంప్రదాయాలను సమాన నైపుణ్యంతో ప్రదర్శించారు. సంగీతం హృదయాలను తాకే భావోద్వేగ బంధమే దాని సారం అని ఆమె పేర్కొన్నారు. సారంగిపై కమల్ అహ్మద్, తబలాపై సర్దార్ ఖాన్, కీబోర్డుపై ఉమర్ ఖాన్, ప్యాడ్‌లో మానస్ దాస్ గుప్తా విద్యా షాకు సహకరించారు. న్యూఢిల్లీకి చెందిన విద్యా షా



తాన్సేన్ సమరోహ్ (గ్వాలియర్), ది కెన్నెడీ సెంటర్ (వాషింగ్టన్ డీసీ), ది ఆసియా సొసైటీ (న్యూయార్క్), ది బోడే మ్యూజియం (బెర్లిన్) వంటి వేదికలపై ప్రదర్శనలు ఇచ్చారు. ఆమె 'ఉమెన్ ఆన్ రికార్డ్' ప్రాజెక్టుకు చార్లెస్ వాలెస్ అవార్డు, భారత ప్రభుత్వ సీనియర్ ఫెలోషిప్ లభించాయి. జల్సా, ఇండియన్ ఉమెన్స్ జర్నీ ఫ్రమ్ ది సలోన్ టు ది స్టూడియో రచయిత్రి అయిన విద్యా షా, గోవా విశ్వవిద్యాలయంలో సంగీత ప్రొఫెసర్‌గా పనిచేశారు. మాంటో' చిత్రంలోని 'బోల్ కే లబ్ ఆజాద్ హై తేరే పాటతో బాలీవుడ్‌లో అడుగుపెట్టిన ఆమె ప్రస్తుతం భూమా ట్రస్టు డైరెక్టర్‌గా భారతీయ సాంస్కృతిక వారసత్వ సంరక్షణకు కృషి చేస్తున్నారు.

## విద్యార్థుల మేధాశక్తిని వెలికితీయడానికి ఈ ఎల్ ఎం మెగా మేళ ఎంతో ఉపయోగపడుతుంది.

### పాఠశాల ఏజీఎం శ్రీనివాస్ రెడ్డి

### నారాయణ పాఠశాలలో టీఎల్ఎం మెగా మేళ.





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్).హైదరాబాద్ రోడ్డులోని నారాయణ పాఠశాలలో టీఎల్ఎం నీ గణంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను ప్రదర్శించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏజీఎం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చిన్నతనంలోనే విద్యార్థులు వారి మేధ శక్తిని వెలికితేయడానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుంది అని మాట్లాడారు.విద్యార్థులను , ఉపాధ్యాయులను అభినందించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దివ్య , కోఆర్డినేటర్ ప్రమీల వైస్ ప్రిన్సిపల్స్ అఫ్రీన్,కవిత , విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొనడం జరిగినది.

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివి



గద్వాల, లోకల్ గైడ్ :స్వాతంత్ర్య సమరయో ధుడిగా, కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి అందించిన సేవలు ఎప్పటికీ మరువలేమని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. మంగళవారం భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137 వ జయంతి పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహించుకుంటున్న నేపథ్యంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గద్వాల ఐడిఓసి వద్ద ఆయన చిత్రపటానికి కలెక్టర్ బి. ఎం. సంతోష్, గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ఇతర అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మౌలానా అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పర్షియన్, బెంగాలీ తదితర అనేక భాషల్లో ప్రావీణ్యత పొందారన్నారు. హిందూ, ముస్లిం ఐక్యత ఆధారంగా ఆల్ బలగ్ అనే పత్రికను ప్రారంభించి భారత జాతీయ వాదిగా పేరుగాంచా రన్నారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని పదేళ్లపాటు జైలు శిక్ష అనుభవించారని పేర్కొన్నారు. ఆజాద్ ఖిలాఫత్ ఉద్యమం ద్వారా ముస్లిం కమ్యూనిటీలో బ్రిటిష్ వ్యతిరేక భావాలు పెంచి అన్ని వర్గాల ప్రజలు స్వాతంత్రోద్యమంలో పాల్గొనేలా కీలకపాత్ర పోషించారన్నారు. దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా 11 ఏళ్ల పాటు పనిచేసిన మౌలానాకు మరణాంతరం 1992లో భారతరత్న పురస్కారం లభించిందన్నారు. విద్య లేకుండా దేశము అభివృద్ధి చెందదని, విద్య స్వాతంత్రానికి రెండో రూపముగా పేర్కొన్న మౌలానా భారత విద్యావ్యవస్థకు బలమైన పునాదివేసిన మహాను భావుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, మైనారిటీ సంక్షేమ శాఖ ఇన్చార్జి జిల్లా అధికారి నిషిత, ఏవో భూపాల్ రెడ్డి, ఇతర అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు, ముస్లిం మైనారిటీ సంఘాల నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## వానకాలం దాన్య సేకరణ పై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి .

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్). వానాకాలం ధాన్యం సేకరణ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.మంగళవారం ఆమె ధాన్యం సేకరణ పై సంబంధిత శాఖల అధికారులు, తహసిల్దార్లు , మండల వ్యవసాయ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా యంత్రాంగం ధాన్యం సేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, నవంబర్ తోపాటు, డిసెంబర్ మొదటి వారం వరకు జిల్లాలో కొనుగోలు కేంద్రాలకు పెద్ద ఎత్తున ధాన్యం వచ్చేందుకు అవకాశం ఉన్నందున దీనిని దృష్టిలో ఉంచుకొని ధాన్యం సేకరణ లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని అన్నారు. ధాన్యం సేకరణలో అక్రమాలకు పాల్పడిన, నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ప్రత్యేకించి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలు పూర్తి అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని తక్షణమే తేమశాతాన్ని పరిశీలించి 17% తేమ వచ్చిన వెంటనే తాలు,తరుగు వంటివి లేకుండా నాణ్యత ప్రమాణాలతో ఉంటే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలన్నారు. ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లలో ఏలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలని, ప్రత్యేకించి ధాన్యం వర్షానికి తడవకుండా టార్పాలిన్లు, తూకం వేసే యంత్రాలు అన్నింటిని సంసిద్ధం చేసుకోవాలని, లారీలు ,హమాలీల కొరత ఉంటే తక్షణమే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అంతేకాక మిల్లుల వద్ద కూడా మిల్లర్లు వచ్చిన ధాన్యాన్ని వెంటనే అన్లోడ్ చేసుకోవాలని, స్థలం ,హమాలీల సాకుతో, తాలు,తరుగు పేరుతో ఎలాంటి కోతలు విధించకూడదని, ఎవరైనా ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంబంధిత మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు ధాన్యం సేకరణ పట్ల పూర్తి అప్రమత్తంగా ఉండాలని, ట్రక్ సీట్ల జారీ, తూకం, నాణ్యత ప్రమాణాల ధృవపత్రాలు జారీ విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే శ్రీనివాస్ ధాన్యం సేకరణకు సంబంధించి సూచనలను జారీ చేశారు . మిర్యాలగూడ సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్డీవోలు అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, డి.ఎస్.ఓ వెంకటేష్,పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ,డిసిఓ పత్యా నాయక్ ,డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, తదితరులు మాట్లాడారు. ఈ టెలి కాన్ఫరెన్స్ కు తహసిల్దార్లు, మండల వ్యవసాయ అధికారులు హాజరయ్యారు.

## చదువులతో పాటు క్రమ శిక్షణ అలవరచుకోవాలి



గట్టు, లోకల్ గైడ్ :విద్యార్థులు చదువుతో పాటు క్రమ శిక్షణను అలవరచు కోవాలని జిల్లా ఉపాధి కల్పనా ధి కారిణి ప్రియాంక సూచించారు. గట్టు మండలం లోని బోయలగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు అందుతున్న బోధనలు, ఆహార సదుపాయాలు, వ్యక్తిగత క్రమశిక్షణ, ఉపాధ్యాయుల హాజరు తదితరఅంశాలను పరిశీలించారు. అనంతరం 9, 10 తరగతుల విద్యార్థుల కు ప్రేరణ తరగతులను నిర్వహించారు. వార్షిక పరీక్షల్లో తీసుకోవాల్సిన మెలకువలను వివరించారు. పరీక్ష ల్లో వంద శాతం ఫలితాలు సాధించే విధంగా చూడాలని ఉపాధ్యాయు లకు సూచించారు. కార్యక్రమంలో సంబందించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చర్ల సాయిబాబా గుడి రోడ్డు పనులు వెంటనే మొదలు పెట్టాలి

### బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో మహా ధర్నా



భద్రాద్రి జిల్లా, చర్ల : లోకల్ గైడ్ : టీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో సాయిబాబా గుడి రోడ్డు పనులు వెంటనే మొదలు పెట్టాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ చర్ల బస్టాండ్ ఎదురుగా ఉన్న సాయిబాబా గుడి, ప్రభుత్వం కళాశాలకు వెళ్ళే రోడ్డు గత జనవరిలో రూ 1 కోటి 10 లక్షలతో రోడ్డుకి అధికారులు అనుమతి ఇచ్చారని, 7 నెలల క్రితం బీఆర్ఎస్ పార్టీ రోడ్డు వేయించాలని ధర్నా చేయడం జరిగింది దానికి స్పందించి అడవుడిగా జూన్ 27 భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు శంకుస్థాపన చేసారని, రోడ్డు అనుమతి పోంది సంవత్సరం శంఖుస్థాపన చేసి 6 నెలలు అయినా ఇంత వరకు దాన్ని పట్టించుకున్న నాధుడే లేదని ఇది ప్రభుత్వ వైఫల్యమా లేక కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా అని అన్నారు. 6 గ్యారంటీలు 420 హామీలతో అనేక అబద్ధాలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెసు ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని, ఇప్పుడు ప్రజాప్రతినిధులు శంకుస్థాపనలతో మోసం చేస్తున్నారని, రాష్ట్రంలో ఏ వర్గానికి సంబంధించిన ప్రజలకు న్యాయం చేయడం లేదన్నారు. వెంటనే ఈ రోడ్డు పనులు ప్రారంభంచక పోతె నిరాహార దీక్షకు కూడ వెనుకాడమని, ప్రభుత్వానికి తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, దినసరపు భాస్కర్ రెడ్డి, పంజా రాజు, కాకి అనిల్, కోంభతిని రాము, తడికల బులేబ్బాయి, తుర్రం రవికుమార్, గోరంట్ల వెంకటేశ్వరరావు, కట్టం కన్నారావు, అంబోజి సతీష్, కారం కన్నారావు, కేప గణేష్, సంతపూరి సతీష్, ఎడ్ల రామదాసు, బట్ట కొమరయ్య, గాదం శెట్టి కిషోర్, యన్నమూరి సృజన్, కుకడపు సాయి, చెన్నుమల్ల వంశి, తడికల వెంకటేశ్వర్లు, సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు రేపు 12,13 తేదీల్లో జైపూర్లో యంసిపిఐ (యు) పోలిట్ బ్యూరో ఐక్యత సమావేశాలు

### యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ

### సమావేశంలో పోలిట్ బ్యూరో సభ్యులు,రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి




జిల్లా ప్రతినిధి నవంబర్ 11(లోకల్ గైడ్ న్యూస్): యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సమావేశం కామ్రేడ్ గోనె కుమారస్వామి అధ్యక్షతన ఓంకార్ భవన్ నర్సంపేటలో జరిగిందిఅన్నారు. సమావేశం లో నిన్న గుండె పోటుతో మరణించిన కవి రచయిత కళాకారుడు అందెశ్రీ ఆకస్మిక మరణం పట్ల, డిల్లీ ఎర్ర కోట వద్ద జరిగిన కుట్ర పూరిత కారు పేల్చి వేతలో మరణించిన 9 మంది పౌరులకు తుపాను లో, బస్సు ప్రమాదంలో ఇతర వైపరీత్యాల లో మరణించిన వారందరికీ సమావేశం 2 నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించనైనది అని తెలిపారు.ఈసమావేశంలోయంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ దేశంలో వివిధ రాష్ట్రాలలో ఉన్న యంసిపిఐ(యు) పార్టీ నాయకత్వం లో 2018 లో కొన్ని నిర్మాణ భిన్నాభిప్రాయాలు ఉండి ఎడబాటు గా ఉన్న కామ్రేడ్సు అందరితో గత మే నెల నుంచి చర్చలు జరిపి సెప్టెంబర్, అక్టోబర్ నెలలో తెలంగాణ నుంచి ప్రారంభం. అన్ని రాష్ట్రాల్లో సంయుక్త సమావేశం లు రాష్ట్ర స్థాయి పూర్తి చేసుకుని ఈ నవంబర్ 12,13 తేదీలలో రాజస్థాన్ జైపూర్ లో యూనిట్ పోలిట్బ్యూరో సమావేశం జరుగుతున్నది అన్నారు. ఈసమావేశంలో యూనిటి నిర్ణయం జరుగుతుంది అన్నారు. ఈ ఐక్యత దేశం లో పార్టీ ఇప్పటికే ఇతర కమ్యూనిస్టు పార్టీ లతో జరుపుతున్న ఐక్యతకు మరింత ఊతం ఇస్తుంది అని తద్వారా యంసిపిఐ(యు) దేశంలో బలమైన కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం కోసం చేస్తున్న కృషి విజయవంతం అవుతుంది అన్నారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సమావేశం యంసిపిఐ(యు)- ఆర్ యం పి ఐ ల ఐక్యత కోసం ఏర్పడ్డ కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ నిర్ణయం లో బాగంగా రెండు పార్టీల రైతు సంఘాల ఐక్యత కోసం కార్యక్రమం చర్చించి దేశం లో ఒకే రైతు సంఘం నిర్మాణం కోసం అఖిల భారత రైతు ఐక్య సమావేశం డిసెంబర్ 9,10 తేదీలలో వరంగల్ జిల్లా గిర్నిబావిలో నిర్వహించాలని ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి రైతాంగ సెమీనార్ నిర్వహించాలని, దేశం లో జాతీయ స్థాయిలో ఒకే యువజన సంఘం నిర్మాణం కోసం డిసెంబర్ 20,21 తేదీలలో జాతీయ ఐక్య యువజన సమావేశం పంజాబ్ జలంధర్ నిర్వహించాలని, నవంబర్ 19, తేదీన రైతు, వ్యవసాయ కార్మిక సంఘం ల ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద అమరజీవి కామ్రేడ్ బి యన్ స్మారక చిహ్నాలు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని శ్రీ రాం సాగర్ 2వ దశకు వారి పేరు పెట్టాలని జరుగుతున్న రాష్ట్ర స్థాయి ధర్నాకు పెద్ద ఎత్తున సమీకరణ చేయాలని, నవంబర్ 26వ తేదీన కిసాన్ సంయుక్త మోర్చా జిల్లా కేంద్రాల్లో జరుగుతున్న ఆందోళనకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు సమావేశంలో తీర్మానాన్ని ఆమోదించింది అన్నారు.ఈ సమావేశం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి కాటం నాగభూషణం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్, కుంభం సుకన్య, పెద్దారపు రమేష్,వస్కుల మట్టయ్య,వరికుప్పల వెంకన్న తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## : మత్తు పదార్థాలను రవాణా చేసే వ్యక్తుల సమాచారం అందించండి

### జిల్లా ఎస్ పీ రోహిత్ రాజు ఐపీఎస్

### కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ




కొత్తగూడెం : లోకల్ గైడ్ :జిల్లా ఎస్ పీ రోహిత్ రాజు ఐపీఎస్ పిలుపు మేరకు నవంబర్ 15వ తేదీ వరకు జిల్లా పోలీసులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చైతన్యం-డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమాలలో భాగంగా సుజాతనగర్ పోలీసుల ఆధ్వర్యంలో సుజాతనగర్ సెంటర్ నుండి లక్ష్మీదేవిపల్లి, ఇల్లందు క్రాస్ రోడ్డు వరకు భారీ బైకు ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ చైతన్యం అనే కార్యక్రమం ద్వారా నిషేదిత గంజాయి వంటి మత్తు పదార్ధాల బారిన యువత పడకుండా, వారికి అవగాహన కల్పించడం, గంజాయి అక్రమ రవాణాను అడ్డుకోవడం కోసం నిరంతర తనిఖీలు చేపట్టడం వంటి కార్యక్రమాలను జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు పోలీసులు చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి ప్రజలు సహకరిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. గంజాయి అక్రమ రవాణా చేసే వారి సమాచారం అందించి భాద్యత గల పౌరులుగా తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని కోరారు. మత్తుకు బానిసలై యువత తమ భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని అన్నారు. ఎవరైనా నిషేదిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ, విక్రయిస్తూ గాని పట్టుబడితే అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుని, అవసరమైతే పీడియాక్టులను కూడా నమోదు చేస్తామని తెలిపారు. అనంతరం ఎస్పీ జెండాను ఊపి బైకు ర్యాలీని ప్రారంభించారు.1000 మందికి పైగా ఈ ర్యాలీలో స్థానికులు, ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, కొత్తగూడెం 2 టౌన్ సీఐ ప్రతాప్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, 1 టౌన్ సీఐ కరుణాకర్, లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి, సుజాతనగర్ ఎస్సై రమాదేవి సిబ్బంది పాల్గొన్నారు.

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరనీయం

### జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



లోకల్ గైడ్ వికారాబాద్:స్వాతంత్ర్యసమరయోధుడిగా,కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి అందించిన సేవలు ఎప్పటికీ చరస్మరణీయ మని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు. మంగళవారం భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137 వ జయంతి సందర్బంగా జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహించుకుంటున్న నేపథ్యంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశం హాలు నందు ఆయన చిత్రపటానికి అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుదీర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మౌలానా అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పర్షియన్, బెంగాలీ తదితర అనేక భాషల్లో ప్రావీణ్యత పొందారన్నారు. హిందూ, ముస్లిం ఐక్యత ఆధారంగా ఆల్ బలగ్ అనే పత్రికను ప్రారంభించి భారత జాతీయ వాదిగా పేరుగాంచారన్నారు.ఆజాద్ ఖిలాఫత్ ఉద్యమం ద్వారా ముస్లిం కమ్యూనిటీలో బ్రిటిష్ వ్యతిరేక భావాలు పెంచి అన్ని వర్గాల ప్రజలు స్వాతంత్రోద్యమంలో పాల్గొనేలా కీలకపాత్ర పోషించారన్నారు.దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా 11 ఏళ్ల పాటు పనిచేసిన మౌలానాకు మరణాంతరం 1992లో భారతరత్న పురస్కారం లభించిందన్నారు. విద్య లేకుండా దేశము అభివృద్ధి చెందదని, విద్య స్వాతంత్రానికి రెండో రూపముగా పేర్కొన్న మౌలానా భారత విద్యావ్యవస్థకు బలమైన పునాదివేసిన మహానుభావుడని ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ మంగీ లాల్, ఎ ఓ పరహీన జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# నవీన్ యాదవ్ విజయం ప్రజలు అంచనా వేస్తున్నారు

## జూబ్లీహిల్స్ బై పోలింగ్ లో హస్తానిదే హవా...



హైదరాబాద్ నవంబర్ 11 : (లోకల్ గైడ్ ప్రతినిధి)నవీన్ యాదవ్ ప్రభంజనానికి కారు షెడ్డు కు వెళ్లడం ఖాయమైంది..విజయం దిశగా దూసుకుపోతున్న నవీన్ యాదవ్ హస్తంజూబ్లీహిల్స్ ఓటర్లంతా కాంగ్రెస్కు ఓటు గుద్ది . నవీన్ యాదవ్ కు హారతులు పడుతున్నారుఉదయం నుండి ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం వరకు 45 శాతానికి పైగా పోలింగ్ అయినట్లు అధికారులు తెలిపారు.



బై పోలింగ్లో ప్రతి బూతులో కాంగ్రెస్ ప్రభంజనం సృష్టిస్తుంది.ఓటర్ల నాడిని బట్టి ..వారు వన్ సైడే జూబ్లీహిల్స్ ఓటర్లంతా కాంగ్రెస్ వైపే..జూబ్లీహిల్స్ ప్రజలంతా నవీన్ యాదవ్ కు బ్రహ్మరథం పడుతున్నారునవీన్ యాదవ్ విజయం పక్కా నేటితరం కథనం అక్షర సత్యం. నవీన్ యాదవ్ తన ఓటు హక్కును 217వ కేంద్రంలో వినియోగించుకున్నారు

# ఘనంగా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 11(లోకల్ గైడ్ న్యూస్):మంగళవారం రోజున బాలసముద్రం లోని హనుమకొండ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 137వ జయంతి వేడుకలను బి ఆర్ ఎస్ మైనారిటీ నాయకులు ఖలీల్ అహ్మద్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది, ముందుగా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు, ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్మాట్లాడుతూ అబ్దుల్ కలామ్ భారత దేశ మొదటి విద్యా శాఖ మంత్రి గా పని చేశారని అన్నారు, బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో కేసీఆర్ అధికారికంగా జయంతిని నిర్వహించడమే కాకుండా మైనారిటీ సంక్షేమ దినోత్సవం గా ప్రకటించారని గుర్తు చేశారు, తెలంగాణ రాష్ట్రం లో కేసీఆర్ అబ్దుల్ కలామ్ స్ఫూర్తితో 250 కి పైగా మైనారిటీ గురుకులాలను ఏర్పాటు చేసి వేలాది మంది విద్యార్థులకు విద్యను అందించే విధంగా కేసీఆర్ కృషి చేశారని అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ మాజీ కార్పొరేటర్, జోరిక రమేష్,నాయకులు బుద్దే వెంకన్న, పొలపల్లి రామ్మూర్తి, సుధాకర్,సారయ్య, శ్రీనివాస్,అజయ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జరుగకుండా పకడ్బందిగా చర్యలు చేపట్టాలి

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా:జిల్లాలో అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా జరిగితే కటిన చర్యలు తీసుకుంటామని, అనుమతి లేని వాహనాలను తప్పని సరిగా సీజ్ చేయాలనీ సంబందిత అధికారులను ఆదేశించారు.మంగళవారము కలెక్టర్ చాంబర్ లో సంబంధిత అధికారులతో ఇసుక రవాణా పై సమావేశము నిర్వహించారు. జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా సంబంధిత శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో ఇసుక అక్రమ రవాణా జరగకుండా విస్తృత తనిఖీలు చేపట్టడంతో పాటు సరిహద్దుల వద్ద ప్రత్యేక నిఘా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఇరిగేషన్,గ్రౌండ్ వాటర్, రెవెన్యూ శాఖల సమన్వయంతో తనిఖీ లు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) లింగ్యా నాయక్, డి ఆర్ ఓ మంగీ లాల్ ,ఎ డి మైన్స్ సత్యనారాయణ , అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్ ,ఇరిగేషన్ ఇ ఇ అశోక్ ,గ్రౌండ్ వాటర్ రవి తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ చాలీసా లక్ష గళపారాయణము ప్రచార రథాన్ని ప్రారంభించిన కమిటీ సభ్యులు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఈ నెల 15 న ఎన్జీ కళాశాలలో జరిగే హనుమాన్ చాలీసా లక్ష గళపారాయణము ప్రచార రథాన్ని గౌరవ అధ్యక్షులు కర్నాటి యాదగిరి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమాన్ చాలీసా లక్ష గళపారాయణము కార్యక్రమానికి హిందూబంధువులు, మాలధారణ చేసిన హనుమాన్ స్వాములు, అయ్యప్ప స్వాములు, శివ స్వాములు, భవానీ స్వాములు, మహిళలు, సివిల్ స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. హనుమాన్ చాలీసా అనంతరం స్వాములతో పాటు అందరికీ అన్నదానం కార్యక్రమం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ చాలీసా లక్ష గళపారాయణం అధ్యక్షులు మాడిశెట్టి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి బజరంగ్ దళ్ నరసింహ, ప్రదాన కార్యదర్శి 2 సురకారపు యాదగిరి గౌడ్, ఉపాధ్యక్షులు బల్లేం యాదగిరి, ఉపాధ్యక్షులు ఉంధ్యాల ప్రకాష్ రెడ్డి, ఆర్గనైజేర్ చర్లపల్లి అశోక్, కార్యదర్శి యలిజాల శంకర్, మీడియా ప్రముఖ్ పాలకూరి నర్సింహ, కార్యదర్శి విశ్వనాథుల రాము, తదితరులు పాల్గొన్నారు

# ప్రజల రక్షణ కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలు...

### మంచిర్యాల డిసిపి భాస్కర్.....



బెల్లంపల్లి **(లోకల్ గైడ్):**ప్రజల రక్షణ కొరకే పోలీస్ శాఖ కమ్యూనిటీ కాంట్రాక్ట్ కార్యక్రమాలు నిర్వహిస్తుందని మంచిర్యాల డిసిపి ఎ భాస్కర్ పేర్కొన్నారు.మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అల్లూరి సీతారామరాజు నగర్ లో సోమవారం రాత్రి కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతు బెల్ట్ షాపులలో,గుడుంబా అమ్మకాదరుల ఇండ్లల్లో తనిఖీలు నిర్వహించి మద్యం,గుడుంబా స్వాధీనం చేసుకుని సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.పట్టణ ప్రజలు మీ మీ ఏరియాలలో,కాలనీలలో ఎవరైనా కొత్త వ్యక్తులు కనపడినా,ఎవరైనా చట్ట వ్యతిరేక పనులు చేసినా,మద్యం అమ్మకాలు,గుడుంబా తయారీ,గంజాయి అమ్మకం,సేవించడం లాంటి పనులు చేసినట్లుగా తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు,లేదా డయల్100కు కాల్ చేసి సమాచారం అందించాలని డిసిపి పేర్కొన్నారు.పట్టణంలో ఎలాంటి సమాచారమైనా,ఏవైనా సమస్యలు ఉన్నా వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చి నేరాలు అదుపులో ఉండేందుకు సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా స్థానిక అల్లూరి సీతారామరాజు నగర్ ప్రజలు పోలీసులు నిర్వహించిన కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం వలన అనేక రకాలుగా ప్రజలకు మంచి జరుగుతుందని,అంతేకాకుండా తమ కాలనీలో నేరాల నియంత్రణ జరుగుతుందని తరచు ఇలాంటి తనిఖీలు నిర్వహిస్తే బాగుంటుందని సంతోషం వ్యక్తం చేశారు.సరైన గుర్తింపు ధ్రువీకరణ పత్రాలు లేని 31వాహనాలకు పోలీసులు జరిమానాలు విధించారు.ఈ కార్యక్రమంలో మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి,రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కనీస వేతన జీవోను సవరించి రోజు కూలి ఎనిమిది వందలు ఇవ్వాలి.

### వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య డిమాండ్.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్). వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల జీవోను సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజు కూలి వ్యవసాయ కార్మికునికి 600 రూపాయలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య. రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవన్లో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా విస్తృత సమావేశం బొజ్జ చిన్న వెంకులుఅధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ 2013 సంవత్సరం నుండి నీటి వరకు గడిచిన 12 సంవత్సరాల కాలములో కనీస వేతనాల జీవోను గత ప్రభుత్వం నేడున్న కాంగ్రెస్ ప్రభుత్వం సవరించకపోవడం సిగ్గుచూటని ఆయన విమర్శించారు .రెండు సంవత్సరాలకు ఒకసారి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతన జీవోను సవరించి వ్యవసాయ కూలీల వేతనాలు పెంచాల్సిన అవసరం ఉన్న అది అమలు చేయడంలో పాలకులు విఫలమయ్యారని విమర్శించారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన భూ భారతి చట్టంలో కూడా పేదలు , దళితులు , గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు అందలేదని, అట్టి సమస్యలు నేటికీ పరిష్కారం కాలేదని తెలియజేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పేరుతో పేదలు సాగు చేసుకుంటున్న భూములను వివిధ ప్రభుత్వ అవసరాల పేరుతో గుంజుకున్నారని, అనేక సమస్యలను సృష్టించి పాసుబుక్కులను రద్దుచేసి కొత్త పాసుబుక్కులు కూడా ఇవ్వకుండా నానా ఇబ్బందులు పెట్టారని విమర్శించారు. కాంగ్రెసు పార్టీ ఎన్నికల్లో మమ్ములను అధికారంలోకి తీసుకొస్తే ధరణి చట్టాన్ని రద్దుచేసి కొత్త చట్టం తెచ్చి భూసమస్యలన్నింటికీ పరిష్కారం చూపిస్తామని చెప్పారని ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం నూతన చట్టాన్ని తెచ్చిన పేదలకు మాత్రము ఒరిగింది ఏమీ లేదని ఎద్దేవ చేశారు. పెద్ద ఎత్తున గ్రామ రెవెన్యూ సభలు పెట్టి దరఖాస్తులు తీసుకొని సమస్యలు పరిష్కరిస్తామన్న ప్రభుత్వము ఎందుకు పేదలు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఆనాటి ప్రభుత్వాలు భూ పంపిణీ నిషేధం పెడితే మేము అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో ని కొన్ని జిల్లాల్లో పట్టణాల్లో భూ పంపిణి నిషేధము ఎత్తివేస్తామన్న హామీని ఎందుకు అమలు చేయడం లేదని పాలకుల హామీలు ఎన్నికల్లో తమ గెలుపు కోసం, తమ పదవుల కోసం తప్ప పేదల సంక్షేమం కోసం కాదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల ఆర్థిక పరిస్థితిలో మార్పు రావాలన్న, ఆత్మగౌరవంతో జీవించాలన్న భూమి చాలా కీలకమని వెంటనే జిల్లాలో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధాన్ని ఎత్తివేసి పేదలు సాగు చేసుకుంటున్నా భూములకు పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని అందులో భాగంగా 50 ఏళ్ల నిండిన వ్యవసాయ పేదలందరికీ నాలుగు వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని అలాగే అర్హులైన ఇండ్లు లేని పేదలందరికీ 200 గజాల ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారీ ఐలయ్య రాష్ట్ర కమిటీ సభ్యులు దండంపల్లి సరోజ కంబాలపల్లి ఆనంద్ కత్తుల లింగస్వామి జిల్లా ఉపాధ్యక్షులు చెరుకు పెద్దలు. మన్నె బిక్షం సహాయ కార్యదర్శిలు ఉడుగుండ్ల రాములు చింతపల్లి లూర్దు మారయ్య. పెంట మల్ల సుకన్య జిల్లా కమిటీ సభ్యులు దండు నాగరాజు. పోలే యాదయ్య కావాలి కృష్ణయ్య నాగయ్య. పూలమ్మ. అలివేలు. శ్రీరాములు నాయక్. కొమ్ము లక్ష్మయ్య. లెగిసెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న మంత్రి వివేక్...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)తెలంగాణ రాష్ట్ర కార్మిక,మైనింగ్ శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ బుధవారం మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ కార్యక్రమాలలో పాల్గొననున్నారు.ఉదయం9గంటలకు భీమారంలోని కస్తూర్బా నూతన పాఠశాల భవనం ప్రారంభోత్సవం,10గంటలకు భీమారంలోని గొల్లవాగు ప్రాజెక్టులో చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని 11గంటలకు చెన్నూరు మండలం శివలింగాపూర్ గ్రామంలోని జిఆర్ఆర్ ఇండస్ట్రీస్ లో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభించనున్నారు.అదేవిధంగా 12గంటలకు కోటపల్లి మండలం దేవులవాడ గ్రామంలో నూతన సబ్ సెంటర్ భవన్ ప్రారంభోత్సవం చేయనున్నట్లు మంత్రి కార్యాలయ వర్గాలు తెలిపాయి.

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం ఆదర్శనీయం -జిల్లా రెవెన్యూ అధికారి సంగీత



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్):మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జీవితం ఆదర్శనీయమని రంగారెడ్డి జిల్లా రెవెన్యూ అధికారిని సంగీత అన్నారు. మంగళవారం అబుల్ కలాం 137 ఆజాద్ జయంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని (కలెక్టరేట్) సమావేశ మందిరంలో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిణి సంగీత అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా డీఆర్ఓ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖామంత్రి, మౌలానా అబుల్ కలాం ఆజాద్. అతను అసలు పేరు “మొహియుద్దీన్ అహ్మద్ అని తెలిపారు. ‘అబుల్ కలాం’ అనేది బిరుదుతో ఆజాద్’ కలం పేరుగా ఏర్పడిందన్నారు. ఆయన ఆలియా బేగమ్, ఖైరుద్దీన్ అహమ్మద్ లకు 1888 నవంబరు 11 న మక్కాలో జన్మించారన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత స్వాతంత్ర్య సమరయోధులలో ముఖ్య నాయకులలో ముఖ్యడన్నారు. అతనోక ప్రఖ్యాత పండితుడు కూడా అని వివరించారు. కవి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పెర్షియన్, బెంగాలీ మొదలగు అనేక భాషలలో ప్రావిణ్యుడని తెలిపారు. దేశంలోని విద్యాభివృద్ధికి బాటలు వేసిన మొదటి దేశ విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని కొనియాడారు. జర్నలిజంలో అపార అనుభవంతో ఉర్దూ పత్రికను నెలకొల్పి సమాజంలో నెలకొన్న రుగ్మతలను రూపుమాపేందుకు కృషి చేశారని తెలిపారు. కేంద్ర విద్యాశాఖా మంత్రిగా పని చేసి విద్యా వ్యవస్థలో గణనీయమైన మార్పులు తీసుకవచ్చారని, ఆజాద్ జయంతి రోజును జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ అధికారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన గాంధీజీ విద్యార్థులు

## జిల్లా స్థాయి కరాటే పోటీలలో సత్తా చాటిన గాంధీజీ విద్యార్థులు

### రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన గాంధీజీ విద్యార్థులను అభినందించిన ఎస్సై వెంకన్న గౌడ్



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్). నల్లగొండ ఇండోర్ స్టేడియంలో 69వ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎస్ జి ఎఫ్ అండర్ -14, అండర్ -17 బాల బాలికల కరాటే పోటీలలో స్థానిక గాంధీజీ విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొని ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ కరాటే పోటీలకు ఎంపికైన సందర్భంగా గాంధీజీ విద్యాసంస్థలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో స్థానిక ఎస్సై వెంకన్న గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి పాల్గొని విద్యార్థులను శాలువాలు, మెమొంటోలతో సత్కరించి, అభినందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో స్వీయ రక్షణ కోసం విద్యార్థులు ముఖ్యంగా బాలికలు కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ పొందడం చాలా అవసరం అన్నారు. రాష్ట్ర స్థాయిలోనూ విద్యార్థులు ప్రతిభ చూపి, జాతీయ స్థాయికి వెళ్లి విజయం సాధించి చదివిన పాఠశాలకు, పుట్టిన ఊరుకు, కన్న తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆశించారు. సైబర్ క్రైమ్, రోడ్డు భద్రత, మహిళల భద్రతలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన వారిలో ఎం. శ్రీనిధి (అండర్ -17), గోపీలత (అండర్-17) ఎం చక్రధర్ (అండర్-14)లు,అదేవిధంగా సిల్వర్ మెడల్ సాధించిన టి.అన్నవరం (అండర్-17) సి.హెచ్. విష్ణు (అండర్-17) పి.సహస్ర (అండర్-14) లు సన్మానం పొందిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, కరాటే కోచ్ శ్రీధర్ సాగర్,ప్రిన్సిపల్స్ భార్గవ్, పులిపాటి రాధిక, పిఈటి సాయిరాం, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ పతాకం అదృశ్యం!

## - రూ.25లక్షల విలువ చేసే జాతీయ జెండా ఎక్కడ?

### - అధికారులను ప్రశ్నిస్తున్న పట్టణ ప్రజలు.



లోకల్ గైడ్/ తాండూర్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో 30 మీటర్ల ఎత్తులో ప్రగతి నిధుల ద్వారా ఏర్పాటు చేసిన జాతీయ పతాకం అదృశ్యమైంది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి...గత సంవత్సరం 2024 లో తాండూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి చేతుల మీదుగా సుమారు రూ. 25 లక్షల వ్యయంతో పట్టణ ప్రగతి నిధుల ద్వారా జాతీయ పతాకాన్ని నిర్మించారు. ఉన్నట్టుండి గత కొద్దిరోజుల నుంచి జాతీయ జెండా కనిపించకపోవడంతో, పట్టణ ప్రజల విస్మయం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ జెండా ఎక్కడ అంటు పలువురు అధికారులను ప్రశ్నిస్తున్నారు.కాగా జాతీయ పతాక నిర్వాహణలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శలు గుప్పిస్తున్నారు.లక్షల రూపాయల వ్యయంతో జాతీయ జెండాను నిర్మిస్తే, నేడు మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా కనిపించకపోవడంతో పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే జాతీయ పతాకానికి సంబంధించి పూర్తి వివరణ ఇవ్వాలని పట్టణ ప్రజలు మున్సిపల్ అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

# : ఈనాటి బాలలే రేపటి పౌరులు

- దేశ భవిష్యత్తును మార్చ గల శక్తి విద్యకు మాత్రమే ఉంది
- విద్యతోనే దేశం సమాజం అభివృద్ధి చెందుతాయి
- తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా:వికారాబాద్ జిల్లా పరిధిలోని మంగళవారం భారత రత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మ దినాన్ని పురస్కరించుకొని తెలంగాణ మైనారిటీ బాలికల గురుకుల జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ విద్య, మైనారిటీ సంక్షేమ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరికి విద్య అందాలి, అందరూ చదువుకోవాలి అనేదే జాతీయ విద్య దినోత్సవ ఉద్యేశమన్నారు.మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ దేశ విద్యా విదాన రూపకల్పనలో క్రియాశీల పాత్రను పోషించారని సభాపతి తెలిపారు. విద్యతోనే దేశం, సమాజం కూడా అభివృద్ధి చెందుతాయనే లక్ష్యంతో అబుల్ కలాం ఆజాద్ విద్యాభివృద్ధికి అనేక ఆధునిక సంస్కరణలు తీసుకువచ్చారని ఆయన తెలిపారు. దేశంలో ఐఐటి లను స్థాపించి ఆధునిక విద్యకు శ్రీకారం చిట్టిన మహా వ్యక్తి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని ఆయన పేర్కొన్నారు. ఆయన అడుగు జాడల్లో నడుస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వం లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యధికంగా ప్రాధాన్యత ఇస్తున్నది, అందుకే తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్స్ దేశానికి ఆదర్శంగా ఉన్నాయని ఆయన తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ హాస్టళ్ళు, గురుకులాలలో ఎనిమిది లక్షల మంది విద్యార్థులు వసతి పొందుతున్నారని,గురుకులాలలో చదువుకునే పిల్లలు ప్రభుత్వ పిల్లలు, అంటే మా పిల్లలని, మా బిడ్డలు ఎంతో మీరు కూడా మాకు అంతే అన్న భావనతో పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచమని సభాపతి ఈ సందర్భంగా గుర్తు చేశారు. విద్యార్థులు ఎంత మొత్తుకున్నా, ఆందోళనలు చేసినా గత ప్రభుత్వం పదేళ్ళు పట్టించుకోలేదని కానీ ప్రజా ప్రభుత్వం వచ్చాక మానవత్వంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంచుతూ విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకున్నారని ఆయన అన్నారు.ప్రస్తుతం విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందుతుందని, ప్రభుత్వ హాస్టళ్ళలో సన్న బియ్యంతో అన్నం పెడుతున్నారని తెలుపుతూ.. గతంలో కంటే మీకు ఇప్పుడు మంచిగా భోజనం అందుతుందా ? అని విద్యార్థినీలను అడుగగా మంచిగా అందుతుందని చప్పట్ల ద్వారా సమాధానమిచ్చారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ప్రత్యేక చొరవ తీసుకుని ప్రభుత్వ వసతి గృహాలకు వంట సామాగ్రిని అందించడం అభినందనీయమని స్పీకర్ అన్నారు. అన్ని వర్గాల పిల్లలు కలిసి మెలసి చదువుకోవడానికి అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 200 కోట్ల నిధులతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ప్రజా ప్రభుత్వం వచ్చాకనే మొదటిసారి డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ నియామకాలు చేపట్టడం జరిగిందని అదేవిధంగావిద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం దేశంలోనే మొట్టమొదటిసారి విద్యా కమిషన్ నియమించడంతో పాటు యువత కోసం స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగిందని స్పీకర్ తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి అధికంగా ప్రాధాన్యత ఇస్తూనే ఈ ఏడాది రాష్ట్ర బడ్జెట్లో మైనారిటీల సంక్షేమానికి మూడు వేల 591 కోట్ల రూపాయల నిధులను కేటాయించిందని అదేవిధంగా మాజీ ఇండియా క్రికెట్ టీం కెప్టెన్ మహమ్మద్ అజారుద్దీన్ ను మంత్రి మండలి లోకి తీసుకున్నట్లు సభావతి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి హైదరాబాద్ లోని పాతబస్తీ మీదుగా మెట్రో రైలు ఏర్పాటు చేసే పనులు ప్రారంభించిన క్రమంలో ఇది ఓల్డ్ సిటీ కాదు ఒరిజినల్ సిటీ అని తెలియజేయడం జరిగిందని స్పీకర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు మైనార్టీ బాలికల గురుకుల కళాశాలకు 5 ఎకరాల భూమి కేటాయింపు : స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వికారాబాద్ లో గురుకుల పాఠశాలకు 5 ఎకరాల స్థలం కేటాయించాలని జిల్లా కలెక్టర్ కు సూచిస్తూ , నిర్మాణ పనులకు సంబంధించి నిధులను మంజూరు చేస్తానని స్పీకర్ ప్రసాద్ కుమార్ హామీ ఇచ్చారు.జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... పోటీ పరీక్షలకు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకునే దిశగా కృషి చేయాలన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత జాతీయ ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించారన్నారు. దేశ నిర్మాణానికి అసలైన బలం విద్య మాత్రమేనని గ్రహించిన ఆయన ఐఐటీలను స్థాపించడం జరిగిందని ఆయన తెలిపారు. ఆజాద్ స్థాపించిన ఐఐటీ లోనే విద్యను అభ్యసించానని కలెక్టర్ తెలిపారు.




నీట్, ఐఐటి పోటీ పరీక్షలకు ఆన్ లైన్ న్ ద్వారా శిక్షణ పొందేందుకుగాను ఫిజికల్ వాళ ఆన్లైన్ కోచింగ్ ను కొనుగోలు చేయడం జరిగిందని, దీనిని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు అధిగమించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థినీలు చదువుకున్న కళాశాలకు, చదువు చెప్పిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు వచ్చే విధంగా అందరూ ఉన్నతంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ అభిలాషించారు. ముందుగా నీట్, ఐఐటి పరీక్షలకు ఆన్లైన్ ద్వారా శిక్షణకు సంబంధించిన ల్యాబ్ లను రాష్ట్ర సభాపతి, జిల్లా కలెక్టర్ ప్రారంభించి విద్యార్థినీలకు ఆల్ ది బెస్ట్ చెప్పారు.ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీలకు మెరిటోరియల్ సర్టిఫికెట్లు,మెమొంటోలను సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, జిల్లా కలెక్టర్ ప్రతి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్ టిఎ సభ్యులు జాఫర్, కళాశాల ప్రిన్సిపాల్ మహబూబా ఫాతిమా, మైనార్టీ నాయకులు మహమ్మద్ హఫీజ్, వహీద్, ఆశం, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డి లతో పాటు ఉపాధ్యాలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# న్యాయవాదిగా పట్టా పొందిన దైనంపెల్లి కవిత



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 11(లోకల్ గైడ్ న్యూస్):పేద కుటుంబంలో పుట్టి ఎన్నో ఒడిదుడుకులు ఛేదించుకుంటూ.. హనుమకొండ లోని ఆదర్శ లా కళాశాలలో ఉన్నతమైన న్యాయస్థానంలో అడుగుపెట్టి ఎం ఏ( ఎం.హెచ్. ఆర్. ఎం)ఎం ఏ ( పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ )లో ఎల్.ఎల్.బి కోర్సులో పట్టా సాధించి మహిళలు అన్ని రంగాల్లో ముందుంటారని నిరూపించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాయంపేట గ్రామస్తురాలైన దైనంపెల్లి కవిత. కవిత తల్లిదండ్రులైన సారయ్య తల్లి రాజమ్మలకు ఆరుగురు సంతానం కాగా చివరి కూతురైన కవిత..చిన్నతనంలోనే ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని. పేదవారికి సహాయం చేయాలని ఆలోచనతో చిన్ననాటి నుండి న్యాయవాది వృత్తిపై ఆసక్తితో కష్టపడి చదివి తెలంగాణ హైకోర్టు నుండి న్యాయవాది పట్టా సాధించడం పట్ల శాయంపేట మండల వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా న్యాయవాది పట్టా పొందిన కవిత మాట్లాడుతూ.. జీవిత భాగస్వామిని కోల్పోయిన మనోధైర్యాన్ని కోల్పోకుండా..నిరుపేద కుటుంబాలకు ఏదైనా చేయాలనే దృఢమైన సంకల్పంతో న్యాయవాది వృత్తిని ఎంచుకొని పట్టా సాధించాన్నారు. రాబోయే కాలంలో నిరుపేదలకు.. ఉచితంగా న్యాయం చేసే విధంగా తాను పాటుపడతానని తెలిపారు.తనకు అన్ని రకాలుగా అండగా నిలిచిన తల్లిదండ్రులతో పాటు..బంధువులు మిత్రులకు కవిత కృతజ్ఞతలు తెలియజేశారు.కవిత తెలంగాణ హైకోర్టు నుండి న్యాయవాది పట్టా పొందడంతో పరకాల మార్కెట్ కమిటీ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు రవీందర్ (బుజ్జి ) ఆనందాన్ని వ్యక్తం చేశారు. కవిత జీవితంలో ఎన్నో కోల్పోయిన పట్టుదలతో చదివి ఉన్నతమైన న్యాయవాది పట్టా పొందడం ఎంతో గర్వకారణంగా ఉందని అన్నారు.

# సిఐటియు మండల సభ్యుడుగా రమేష్ నాయక్ ఏకగ్రీవ ఎన్నిక



లోకల్ గైడ్ ప్రతినిధి మహబూబాబాద్ జిల్లా మహబూబాబాద్ జిల్లా : కురవి మండలంలోని సిఐటియు ఆఫీసులో జిల్లా నాయకులు ఆధ్వర్యంలో మండల సభ్యుడిగా ఎన్నుకోవడం జరిగింది విషయము: పొలం పల్లి తండా గ్రామపంచాయతీ కారోబార్గా విధులు నిర్వహిస్తున్న గుగులోత్ రమేష్ నాయక్ ను తను గతంలో గ్రామపంచాయతీ కార్మికులు 45 రోజుల సమ్మె చేసిన సమయంలో చురుకైన పనితనంతో ఎదిరించే తత్వంతో ముందుకు సాగి తన వంతు సహాయ సహృతులు సంఘానికి అందించి అన్నివేళలా అందుబాటులో ఉంటూ ఎలాంటి మీటింగ్ లైనా ఎలాంటి కార్యక్రమాలైనా ఎక్కడ ధర్నా కార్యక్రమం జరిగిన ఎలాంటి సమ్మె నైనా ధైర్యంతో అనుకువతో తనదైన రీతిలో చురుగ్గా పనిచేస్తూ ఉండంగా జిల్లా కమిటీ వారు తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ యూనియన్ తరపున మండల సోషల్ మీడియా కన్వీనర్ గా ఉండగా అదేవిధంగా అలుపెరగని పోరాటంతో ముందుకు వెళుతున్న తన స్వభావాన్ని చ గుర్తించి సిఐటియు మండల సభ్యుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది కావున రమేష్ నాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇలాంటి బాధ్యతలు అప్పగించినందుకు సంఘానికి అన్నివేళలా అందుబాటులో ఉంటానని నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని హామీ ఇస్తూ నా నియమకానికి ప్రోత్సహించిన సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ గారికి మరియు కురవి మండల కన్వీనర్ పోతుగంటి మల్లయ్య గారికి మరి గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ యూనియన్ మండల కార్యదర్శి ఎం లచ్చన్న గారికి మరియు విష్ణు శ్రీను, బ్రహ్మంగారికి నా నియమకానికి సహకరించిన తోటి కార్మికులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకున్నాను

# ట్రస్మా షాద్‌నగర్ నూతన కమిటీ ఎన్నిక
## ట్రస్మా షాద్నగర్ అధ్యక్షుడి అధ్యక్షుడిగా కె. వంశీకృష్ణ



( లోకల్ గైడ్ షాద్ నగర్ )తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ (ట్రస్మ) షాద్‌నగర్ నూతన కమిటీ ఏర్పాటు షాద్ నగర్ పట్టణానికి చందిన 46 ప్రైవేట్ స్కూల్స్ గాను నిన్న సాయత్రం జరిగిన సమావేశం లో మానేజ్మెంట్ అండ్ ప్రిన్సిపాల్ సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఎన్ కె రాజేంద్ర ప్రసాద్ మరియు డివిఎన్ స్వామి (రాష్ట్ర సలహాదారు, ట్రస్మ తెలంగాణ రాష్ట్రం) సమక్షంలో, కొత్త ట్రస్మ షాద్‌నగర్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది.

### కొత్తగా ఎన్నికైన ట్రస్మా షాద్‌నగర్ కమిటీ:

అధ్యక్షుడు: కె. వంశీ కృష్ణ – కాకతీయ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఉపాధ్యక్షుడు: రిజ్వాన్ – ఆక్స్‌ఫర్డ్ హై స్కూల్ జనరల్ సెక్రటరీ: పి. ఆనంద్ – శ్రీ చైతన్య స్కూల్ ట్రెజరర్: స్వాతి రెడ్డి – శ్రీ కాకతీయ హై స్కూల్ జాయింట్ సెక్రటరీ: భీమ్ శంకర్ – విశ్వశాంతి హై స్కూల్

### ఎగ్జిక్యూటివ్ సభ్యులు:

1. ప్రణీత్ – నవజ్యోతి హై స్కూల్2. రాజన్ – ఓంకార్ హై స్కూల్3. రవి ప్రకాష్ – వివేకానంద గర్ల్స్ హై స్కూల్

# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ తో కలిసి బూత్‌లను పరిశీలించిన
## –రాష్ట్ర నాయకుడు..రవి యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మరబోయిన రవి యాదవ్ మంగళవారం జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ తో కలిసి యూసఫ్ గూడ ప్రాంతంలోని అన్ని పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఈ బూత్



సందర్శనలో బీఆర్ఎస్ అభ్యర్థి సునీత మాట్లాడుతూ..పోలింగ్ ప్రక్రియను ప్రభావితం చేయడానికి కాంగ్రెస్ పార్టీ నకిలీ ఓట్లు వేయించే ప్రయత్నం చేస్తోంది. రౌడీ షీటర్లను ఉపయోగించి బెదిరింపులకు పాల్పడుతోంది అని. నవీన్ యాదవ్ అనుచరులు మా బీఆర్ఎస్ కార్యకర్తలను కొట్టేస్తామని బెదిరిస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్న ఈ చర్యలను ఎన్నికల సంఘం వెంటనే అరికట్టాలి అని ఘాటుగా హెచ్చరించారు. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ..బీఆర్ఎస్ కార్యకర్తలపై బెదిరింపులు, దౌర్జన్యాలు జరిగితే కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రజాస్వామ్యం పై దాడి చేసే కుట్రలు విజయవంతం కావు. ప్రజలు బీఆర్ఎస్‌కు భారీ మద్దతు తెలుపుతున్నారు అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజలు భారీగా హాజరై బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతు తెలియజేశారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ నల్లగొండ జిల్లాకు చక్రహరి రామరాజు ఏకగ్రీవ ఎన్నిక
## రాష్ట్రము ఉద్యమ కార్యాచరణను అమలు చేసి
## రాష్ట్ర ప్రభుత్వం మరి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతానని వెల్లడి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్). నల్లగొండ జిల్లాలోని బిసి సంఘాల నాయకులు, బీసీ కుల సంఘాల నాయకులు, వివిధ పార్టీలకు అనుబంధ బీసీ సంఘాల నాయకులు, విద్యార్థులు మేధావులు , ఎమ్మార్పీఎస్, మాల మహానాడు నాయకుల సర్వసభ్య సమావేశము డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్, (జిల్లా కోర్టు ప్రక్కన)



నల్లగొండ లో చక్రహరి రామరాజు జిల్లా అధ్యక్షులు బీసీ సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ కి అనుబంధంగా నల్లగొండ జిల్లా బీసీ జేఏసీ ఏర్పడింది. ఈ జాయింట్ యాక్షన్ కమిటీ కి జిల్లా చైర్మన్గా చక్రహరి రామరాజు ఏకగ్రీవంగా ఎన్నికైనారు., విద్యా, ఉద్యోగ మరియు రాజకీయ రంగంలో 42 శాతం చట్టబద్ధమైన రిజర్వేషన్లు సాధించేవరకు రాష్ట్ర పిలుపుమేరకు ఉద్యమ కార్యచరణను రూపొందించి జయప్రదం చేస్తానని అన్నారు. 42% రిజర్వేషన్ల హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వము మరియు అమలు చేయాల్సిన కేంద్ర ప్రభుత్వము తత్సారం చేస్తూ, రిజర్వేషన్లను అమలు చేయకుండా బీసీలను మోసం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వము అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి కేంద్రం దగ్గర తీసుకొని పోయి 42% రిజర్వేషన్లు అమలు చేసే దిశగా, చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం కూడా కుంటి సాకులు చెప్పకుండా శీతాకాల సమావేశంలో ఈ బిల్లును ప్రవేశపెట్టి 9వ షెడ్యూల్లో పెట్టి చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఇవి సాధించే వరకు గల్లి నుండి ఢిల్లీ దాకా ఉద్యమాలు చేస్తూ సాధిస్తామన్నారు. చట్టబద్ధంగా రావలసిన మా హక్కులను కాలరాస్తే చూస్తూ ఊరుకోమన్నారు. రాష్ట్ర బీసీ సంక్షేమ అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ గారు మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ల సాధన కొరకు అష్టాంగ కార్యక్రమాలను నిర్వహించ తనిపెట్టామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా బీసీల సత్తాను ఢిల్లీ ప్రభుత్వానికి చూపిస్తామన్నారు. రాష్ట్రంలోని అన్ని జేఏసీలు ఈ కార్యక్రమాలను అమలు చేసి మన సత్తా చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లి రామరాజు, తండు సైదులు గౌడ్, సింగం రామ్మోహన్ , కేశబోయిన శంకర్ ముదిరాజ్ , కంది సూర్యనారాయణ , కాసోజు విశ్వనాధం , నకరికంటి కాశయ్య గౌడ్ , నేలపట్ల సత్యనారాయణ , నల్ల సోమ మల్లన్న , జెల్లా ఆదినారాయణ , వాడపల్లి సాయిబాబా , గుంటోజు గోవర్ధనా చారి, నోముల రవి, ఆరూరు వెంకటేశ్వర్లు, గుంటోజు వెంకటాచారి, ఎరుకల శంకరయ్య గౌడ్, సొల్లేటి రమేష్, కాసోజు శంకరాచారి, చిక్కుళ్ళ రాములు, చాగంటి రాములు ముదిరాజ్, మిరియాల యాదగిరి, చొల్లేటి ప్రభాకర్, నల్ల మదు యాదవ్, గోలి విజయ్ కుమార్, ఓం పూరి వెంకటాచారి, జువాది ఇంద్రయ్య, పసుపులేటి సీతారాములు, రాపోలు పరమేష్, నాగులపల్లి శ్యాంసుందర్, మాధవి గౌడ్, రాజు ముదిరాజ్, సింగారం మల్లయ్య ముదిరాజ్, నాగిళ్ల దామోదర్, పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయానికి 10 వేల విరాళం గ్రామ యువనాయకుడు సభావట్ మల్లేష్ నాయక్



లోకల్ గైడ్ న్యూస్ (కల్వకుర్తి) కడ్తాల్ మండలం గోవిందాయి పల్లి తండా శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయానికి తన వంతు సహాయంగా తాండకు చెందిన సభావాట్ మల్లేష్ నాయక్ 10,000 రూపాయలను దేవాలయ ధర్మకర్తలకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మల్లేష్ నాయక్ మాట్లాడుతూ ఆంజనేయ స్వామి దేవాలయానికి తనకు తోచినంత సహాయం చేయడం జరిగిందని, కల్వకుర్తి ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిను ఆదర్శంగా తీసుకొని సేవా కార్యక్రమాలు చేస్తున్నానని మల్లేష్ నాయక్ అన్నారు,తండాలోని గ్రామస్తులు ముందుకు వచ్చి తాండా ఆంజనేయస్వామి దేవాలయం అభివృద్ధికి పాలు పంచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో గౌతమ్ రతన్ హరి గోపి కళ్యాణ్ పర్ష తదితరులు తాండావాసులు పాల్గొన్నారు.

# విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం



లోకల్ గైడ్ న్యూస్ (కల్వకుర్తి) కల్వకుర్తి మండలంలోని మార్చాల గ్రామంలో మహిత హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ శివరాం ముఖ్య అతిథిగా పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది.మహిత హాస్పిటల్ కన్సల్టెంట్ సర్జన్ డాక్టర్ కె.యశోద బాయి మరియు డా.సురేష్ , డా.రాజు, 400 మందికి ఉచితంగా బిపి, షుగర్,టెస్టులు చేసిన అనంతరం ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఆరోగ్యం మెరుగు పరుచుకోవడానికి క్యాంపు నిర్వహించడం జరిగింది అన్నారు.హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది ఏజస్, కిరణ్,స్టాఫ్ మెంబర్స్ గీత, అజహర్, రఘు,ప్రశాంత్, హరి, అశోక్,నరేష్,బిందు,ప్రియాంక,లక్ష్మమ్మ,సందీప్,వెంకటేశ్,రాజశేఖర్,సాయి, మార్చాల గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ చైర్మన్ బాలయ్య , మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు కడల మల్లేష్ సంతోష్ , మాజీ ఉప సర్పంచ్ మదన్మోహన్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీధర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు డొక్కా లింగం,దున్న భాస్కర్ , కల్వకుర్తి మండల బీ ఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షులు వట్టేపు కిషోర్, బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు నిజాం సర్కార్, వజ్ర లింగం, పల్స జంగయ్య గౌడ్, తాండ్ర తిరుపతి మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మండల పరిషత్ కార్యాలయం పై చెరిగిపోయిన పేరు!
## – కళ్ళ ముందు ఉన్న పట్టించుకోని అధికారులు.
## – నూతన బోర్డును ఏర్పాటు చేయాలని మండల ప్రజల డిమాండ్.




లోకల్ గైడ్/ తాండూర్: పెద్దేముల్ మండల పరిషత్ కార్యాలయ భవనంపై ఉన్న పేరు పలక స్పష్టంగా కనిపించడం లేదు. పూర్తిగా మసకబారింది. కాలక్రమేణా వర్ణాలు చిరిగిపోవడంతో, ఆ కార్యాలయం ఎక్కడో గుర్తించడం కష్టంగా మారింది.కాగా ప్రభుత్వ కార్యాలయాలకు బోర్డు పైన పేర్లు సరిగ్గా ఉంటేనే ప్రజలకు ఇది ఏ కార్యాలయమో అనే స్పష్టత ఉంటుంది. పేర్లు సరిగ్గా లేకపోవడం చేత ఏ కార్యాలయం ఎక్కడుందోనని చాలామంది ప్రజలు అయోమయానికి గురవుతుంటారు.కావున ప్రతీ ప్రభుత్వ కార్యాలయానికి, ఏ శాఖకు సంబంధించిందో బోర్డుపై పేరు స్పష్టంగా ఉండడం తప్పనిసరి అని మండల ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వివిధ పనుల నిమిత్తం ఆయా గ్రామాల నుంచి మండలానికి వచ్చే ప్రజలు అయోమయానికి గురికాకుండా ఉండాలంటే, బోర్డులు తప్పనిసరి ఏర్పాటు చేయాలి.అయితే పెద్దేముల్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయానికి సంబంధించి బోర్డులో స్పష్టమైన పేరు మసకబారింది. ఎప్పుడో కార్యాలయం నిర్మాణం సమయంలో ఏర్పాటు చేసిన బోర్డ కాలక్రమేనా వర్ణాలు చిరిగిపోవడంతో... ప్రస్తుతం కార్యాలయం పైన ఉన్న పేరు స్పష్టంగా కనిపించడం లేదు.ఇందుకు సంబంధించి గతంలోనే అధికారుల దృష్టికి తీసుకెళ్లిన తమకేం సంబంధం లేదు అన్నట్లు అధికారుల తీరు మండల ప్రజలను విస్మయానికి గురిచేస్తుంది.ప్రజా సేవలకు ప్రతీకగా నిలవాల్సిన మండల పరిషత్ కార్యాలయం పేరే కనబడకపోవడం, అధికార నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఉందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.భవనం అందంగా కనిపించేలా పేరు పలకను తక్షణమే పునరుద్ధరించాలని మండల ప్రజలు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# మాలల రణభేరి మహాసభ కరపత్రాలు ఆవిష్కరణ

ఈనెల 23- 11- 2025 నాడు సరూర్నగర్ స్టేడియంలో జరిగే మాలల రణభేరి మహాసభను విజయవంతం చేయండి

మహేష్ మాల మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి



( లోకల్ గైడ్ షాద్ నగర్ )ఈరోజు కొందుర్గు మండల్ రేగడి చిల్కమర్రి ,ముటుపూర్, టేకులపల్లి.ఉమ్మెంతలా,లాలాపేట్, కొందుర్గ, తంగాలపల్లి,చౌదర్ గూడెం, తూంపల్లి. జిల్లేడు.గ్రామంలో మాల మహానాడు ఆధ్వర్యంలో మాలల రణభేరి మహాసభ కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ దేశంలో మనువాద పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాల్లో భాగంగా దళితులను విభజించి మన ఐక్యతను తీర్చే రాజాధికారం కి దూరం చేసే కుట్రనే సుప్రీంకోర్టు సూచనలను విరుద్ధంగా 2011 జనాభా లెక్కలతో సరైన ఎంప్లాయికల్ డేటా లేకుండా కులాల వారిగా చేసిన ఎస్ వర్గీకరణ ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి మరియు రోస్టర్ పాయింట్ కేటాయింపులను పునర్ సమీకరించి జీవో 99 ను సంహరించి మాలలతో గ్రూప్ 3 లో ఉన్న మరో 25 కులాలకు న్యాయం చేయాలి చేవెళ్లే డిక్లరేషన్ ప్రకారం ప్రస్తుతం జనాభా అనుగుణంగా ఎస్సీల రిజర్వేషన్ వెంటనే పెంచాలి పెండింగ్ లో ఉన్న ఎస్సీ విద్యార్థుల స్కాలర్ షిప్లను వెంటనే విడుదల చేయాలి మాల కార్పొరేషన్ ఏర్పాటుచేసి వెయ్యి కోట్ల మంది కేటాయించాలి కృషి ఎస్సీ సప్లై నిధులపై శ్వేత పత్రాన్ని విడుదల చేసి నిధులను ఖర్చు చేయాలని అధికారుల పైన చర్యలు తీసుకోవాలి కోరారు మాలల రణభేరి కార్యక్రమానికి షాద్ నగర్ నియోజకవర్గంలోని మాల ఉద్యోగులు మాల మహానాడు నాయకులు మేధావులు కార్యకర్తలు విద్యార్థులు కవులు కళాకారులు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయగలరు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు ఫరూక్నగర్ మండల అధ్యక్షుడు శేఖర్ షాద్నగర్ మున్సిపాలిటీ టౌన్ ప్రెసిడెంట్ శీను కొందరు మండల్ ప్రెసిడెంట్ ప్రవీణ్ షాద్నగర్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మల్లేష్ రవీందర్ కృష్ణ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్పొరేషన్ నిధులు రూ.2.10 కోట్లు స్వాహా,మోసపూరితం,నిర్ధారణ
## ఈస్ట్ జోన్ డిసిపి వెల్లడి

హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 11(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మంగళవారం రోజున మీడియా సమావేశంలో ఈస్ట్ జోన్ డిసిపి మాట్లాడుతూ,ప్రస్తుత కేసులో ప్రధాన నిందితుడు బెజ్జంకి శ్రీనివాస్ రబీ సీజన్ సమయంలో బండ లలితతో పరిచయం ఏర్పరచుకొని, ఆమెతో పాటు ట్యాబ్ ఆపరేటర్ చరణ్ సింగ్ సహకారంతో నకిలీ పంట వివరాలు నమోదు చేసి, ప్రభుత్వ నిధులను అక్రమంగా పొందినట్లు దర్యాప్తులో వెల్లడైంది.ఇద్దరు (బండ లలిత, చరణ్ సింగ్) ఒక్కో క్వింటాకు రూ.120/- చొప్పున కమీషన్, బెజ్జంకి శ్రీనివాస్ ఒక్కో క్వింటాకు రూ.500/- బోనస్, రూ.50/- మిల్లింగ్ చార్జీ రూపంలో లాభం పొందేలా ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. మొత్తం 8,049 క్వింటాళ్లపై రూ. 2.10 కోట్లు విలువైన నిధులు అక్రమంగా పొందినట్లు తేలింది.ఇందులో భాగంగా బెజ్జంకి శ్రీనివాస్ తన కుటుంబ సభ్యులు, బంధువులు 12 మందిని నకిలీ రైతులుగా చూపించి, శాయంపేట మండల పరిధిలోని 278 ఎకరాల ప్రభుత్వ పోడు భూమిలో వరి పంట పండించినట్లు తప్పుడు వివరాలు సమర్పించాడు. టోకెన్ బుక్స్ నకిలీగా వ్రాసి, మండల ఏ ఈ ఓ, ఏ ఓలాగిన్ ఐడి ల ద్వారా నకిలీ ఎంట్రీలు చేశాడు.దాంతో ప్రభుత్వ కార్పొరేషన్ నిధి నుండి ఈ నకిలీ రైతుల 12 మంది అకౌంట్లలో రూ.1.86 కోట్లు, అదనంగా బండ లలిత, చరణ్ సింగ్, బండ రజినీకర్ రెడ్డి అకౌంట్లలో రూ.24 లక్షలు జమ అయ్యాయి. మొత్తం 15 మంది పేర్లపై 314 ఎకరాలకు, 9,100 క్వింటాళ్లకు గాను రూ.2.10 కోట్లు మోసపూరితంగా పొందినట్లు నిర్ధారణ అయింది.నిందితుల లాభం ఇలా ఉంది:బండ లలిత, చరణ్ సింగ్– ఒక్కో క్వింటాకు రూ.120 చొప్పున మొత్తం రూ.10.92 లక్షలుబెజ్జంకి శ్రీనివాస్– బోనస్ రూ.500 చొప్పున రూ.45 లక్షలు, మిల్లింగ్ చార్జ్ రూ.50 చొప్పున రూ.4.5 లక్షలుతర్వాత బెజ్జంకి శ్రీనివాస్ రూ.1.32 కోట్లు డ్రా చేసి, అందులో భాగంగా–రూ.32 లక్షలు (రిజిస్ట్రేషన్ ఖర్చులతో కలిపి) వెచ్చించి కమలాపూర్ మండలం, పంగిడిపల్లి గ్రామం, సర్వే నం.25/ఏప్ లో ఒక ఎకరం భూమి తన కుమారులు బెజ్జంకి పున్నం చారి, బెజ్జంకి శివ కుమార్ పేర్లపై కొనుగోలు చేశాడు.రూ.8 లక్షలు వెచ్చించి 2471) కారు కొనుగోలు చేశాడు.రూ.1.06 కోట్లు ఖర్చు చేసి గత సీజన్, ప్రస్తుత సీజన్ షార్టేజ్ ధాన్యం కొనుగోలు చేశాడు.లారీ ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్ సుదాటి రాజేశ్వర్ రావు రూ.4 లక్షలు సివిల్ సప్లై డిపార్ట్‌మెంట్‌కు తిరిగి చెల్లించాడు.దర్యాప్తు సమయంలో రూ.54 లక్షలు నిందితుల బ్యాంక్ అకౌంట్లలో ఫ్రీజ్ చేయబడ్డాయి అన్నారు. అదనంగా రూ.9.50 లక్షల నగదు,రూ.8 లక్షల విలువైన కారు మరియు రూ.32 లక్షల విలువైన భూమి పత్రాలు స్వాధీనం చేయబడ్డాయి అని తెలిపారు. పోలీసు దర్యాప్తు లో భాగంగా మొత్తం రూ.1,07,84,134/- విలువైన ఆస్తులు, నగదు స్వాధీనం చేయడం జరిగింది అన్నారు.

# న్యాయబద్ధంగా జూబ్లీహిల్స్ ఎన్నికలు నిర్వహించడంలో ఈసీ విఫలమైందంటూ బీఆర్ఎస్ నాయకుల ధర్నా




హైదరాబాద్ నవంబర్ 11 : (లోకల్ గైడ్ ప్రతినిధి)మహమ్మద్ ఫంక్షన్ హాల్ సమీపంలో.. 'ఈసీ డౌన్ డౌన్, కాంగ్రెస్ అరాచకం నశించాలి' అంటూ నినాదాలుబీఆర్ఎస్ నాయకులపై పోలీసుల దాడి.. ఈ దాడుల్లో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి తీవ్ర గాయాలు. టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత ఆరోపిస్తూ నా జీవితంలో రౌడీ రాజ్యాన్ని చూడలేదని ఇప్పుడు వీలు చేస్తున్న రౌడీ జానీ చూస్తూ తట్టుకోలేకపోతున్నానని ఆమె చెప్పారు ఓటర్లు వచ్చి భయం లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కాంగ్రెస్ ఆమె కోరారు టిఆర్ఎస్ అంటేనే కాంగ్రెస్ పార్టీ వారు గొడవలు సృష్టిస్తున్నారని ఆరోపించారు నేను ఎవరికీ భయపడను 14 తేదీ తర్వాత నా పవర్ ఏంటో చూపిస్తానంటూ ఆరోపణలు చేశారు

# వివిధ దేవాలయాల వార్షికోత్సవాల్లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి





( లోకల్ గైడ్ కేశంపేట్ )కేశంపేట మండలం పోమాల్ పల్లి గ్రామంలో కార్తీకమాసం సందర్భంగా గ్రామంలో హరే రామ హరే కృష్ణ పారాయణం 21వ రోజు పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద శాంతిహోమం మరియు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు కంచుకోట అనూష మహేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.అలాగే కొందుర్గు మండలం ముట్పూర్ గ్రామంలో హనుమాన్ దేవాలయం వార్షికోత్సవంలో బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మండల వైస్ ఎంపీపీ పసుల నరసింహ యాదవ్, కొందుర్గు మండల అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు ఇసునాతి శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు సుధాకర్ అప్ప, జిల్లా నాయకులు కరెడ్ల నరేందర్ రెడ్డి, బోయ అశోక్, జట్టూరి గోపాల్ రెడ్డి, వీరేషం, ప్రకాష్ రెడ్డి, శివకుమార్, మహేందర్, కృష్ణయ్య గ్రామ పెద్దలు కోక్కల్ల భాస్కర్ బుర్రి భూపాల్ రెడ్డి, బుర్రి అంతిరెడ్డి, భావనల రాజు, బండ శేఖర్, నిజం జంగయ్య, చాకలి మహేందర్, బండ నరేందర్, నిదురం రాజు, చాకలి వినోద్, మరియు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## కేపీహెచ్‌బీ హత్యకేసు లో ఆరుగురు అరెస్ట్

–కలహంతో మొదలైన వివాదం రక్తపాతానికి దారి..కూకట్ పల్లి ఏసిపి



కూకట్ పల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న భయానక హత్యకేసును పోలీసులు ఛేదించారు. చెత్త సేకరణ పనిలో కలహంతో మొదలైన వివాదం రక్తపాతానికి దారి తీసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..అరెస్ట్ అయిన ప్రధాన నిందితుడు బంగి బోయ రాము (37) కర్నూలు జిల్లా హోలిగేర గ్రామానికి చెందినవాడు. చెత్త సేకరణ పనిపై హనుమంతు అనే వ్యక్తితో తగాదా ఏర్పడటంతో, హనుమంతు పై పగ పెంచుకున్నాడు. అనంతరం తన బంధువులైన ఇతర ఐదుగురితో కలిసి హనుమంతు కుటుంబాన్ని చంపాలని పన్నాగం పన్నాడు. నవంబర్ 7 రాత్రి నిందితులు మందు సేవించి హనుమంతు ఇంటి వద్దకు వెళ్లి వాహనం గాజు పగలగొట్టారు. ఆ శబ్దం విని బయట నిద్రిస్తున్న బోయ నెట్టికళ్ల (58) అనే వృద్ధుడు ప్రశ్నించగా, నిందితులు అతనిపై జాకీ రాడ్, కర్రలతో దాడి చేసి చంపేశారు. బంగి బోయ రాము (37), బోయ నరేష్ (32), బోయ సందు అనిల్‌కుమార్ (32), బంగి ఎరన్నా అలియాస్ వీరన్న (40), బోయ ఆలూరు ఉరుకుందప్ప (34), బోయ బంగి రమంజనేయులు అలియాస్ గజిని (41) లను అరెస్ట్ చేసి పోలీసులు. మొదటి ముగ్గురిని నవంబర్ 8న, మిగిలిన ముగ్గురిని నవంబర్ 10న పోలీసులు అదుపులోకి తీసుకుని కోర్టుకు హాజరుపరిచారు. జాకీ రాడ్, మూడు కర్రలు, రక్త నమూనాలు, ఫోన్లు వివో, రియల్మీ, శామ్సంగ్, వన్ ప్లస్ స్వాధీనం చేసుకున్న వస్తువులు, ఈ కేసును ఛేదించడంలో డీసీపీ కోటిరెడ్డి, ఏసీపీ ఈ. రవికిరణ్ రెడ్డి, ఇన్స్ పెక్టర్ ఎస్.రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ పోలీసు బృందం కీలక పాత్ర పోషించింది. విచారణలో నైపుణ్యం చూపిన సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

## భారతదేశ మొట్ట మొదటి విద్యా శాఖ మంత్రి
## మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతి వేడుకలు



భద్రాచలం : లోకల్ గైడ్ :భారతదేశ ముద్దుబిడ్డ స్వాతంత్ర సమరయోధుడు, విద్యా ప్రదాత, స్వతంత్ర భారత తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న దివంగత మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా జాతీయ విద్యా దినోత్సవం, మైనారిటీ సంక్షేమ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భద్రాచలం తెలంగాణ మెన్స్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి, దేశం కోసం, దేశ స్వాతంత్ర్యం కోసం, ఉజ్వల భవిష్యత్తు కోసం తమ ప్రాణాలను అర్పించిన మహనీయుల అందరికీ జోహార్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, జమాత్-ఇస్లామీ- హింద్ అధ్యక్షులు మునాఫ్, ఐటీసీ ఐడియల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అబ్దుల్ సాబీర్ పాల్గొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రముఖులు అధిక సంఖ్యలో హాజరై మౌలానా ఆజాద్ ని స్మరించారు. ఈ సందర్భంగా మొహమ్మద్ అబ్దుల్ సాబీర్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత స్వాతంత్ర్య పోరాటంలో మాత్రమే కాకుండా, స్వతంత్ర భారతదేశ నిర్మాణంలో కూడా కీలక పాత్ర పోషించారని, ఆయన భారత విద్యా వ్యవస్థకు పునాది వేసిన దూరదృష్టి గల నాయకుడని, ఆయన నమ్మకం ప్రకారం విద్య అనేది వ్యక్తిగత అభివృద్ధి కోసం మాత్రమే కాక, సమాజ ప్రగతి కోసం కూడా అత్యవసరమని, ఆయన చెప్పిన మాటలు నేటికీ మార్గదర్శకంగా ఉన్నాయని అన్నారు. విద్య అనేది కేవలం పుస్తకాలలో కాకుండా, మన ఆలోచనల్లో, మన మనసులో మార్పును తెచ్చేది కావాలని, దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే తయారవుతుందని, అన్నీ మతాలు సత్యం నేర్పుతాయి, కానీ విద్య మనిషిని ఆ సత్యాన్ని అర్థం చేసుకునే స్థాయికి తీసుకెళ్తుందని తెలిపారు. మౌలానా స్ఫూర్తి మన విద్యా వ్యవస్థను సమానత్వం, మానవతా విలువలు, సామాజిక న్యాయం పట్ల కట్టుబడి ఉండేలా చేయాలని మనందరం సంకల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆజాద్ జీవిత స్ఫూర్తిదాయక ఘట్టాలను ప్రతిబింబించే సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం అందరూ ఆయన సేవలను స్మరించి నివాళ్ళు అర్పించారు.



## ధారూర్ మెథడిస్ట్ జాతరకు ప్రత్యేక బందోబస్త్

### జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి ఐపీఎస్



లోకల్ గైడ్ వికారాబాద్ జిల్లా:వికారాబాద్ జిల్లా, ధారూర్ గ్రామంలో నవంబర్ 11 నుండి ఐపీఎస్ 16వ తేదీ వరకు జరగనున్న ప్రసిద్ధ మేథడిస్ట్ జాతర ఏర్పాట్లను జిల్లా ఎస్పీ శ్రీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ధరూర్ ఇన్‌స్పెక్టర్ రఘురాములు, ధరూర్ ఎస్ఐతో సహా సబ్ డివిజన్ అధికారులతో మరియు జాతర నిర్వాహకులతో కలిసి ఆయన జాతర ప్రాంగణాన్ని, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ,ముగ్గురు డీఎస్పీలు 8 మంది ఇన్స్పెక్టర్లు,30 మంది ఎస్ఐ లు, 350 మంది పోలీస్ సిబ్బంది తో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగింది. ముఖ్యంగా, భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌లు వంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీసు పెట్రోలింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. జాతర పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు వివిధ శాఖ అధికారులతో మరియు అదనపు సిబ్బందిని, నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది అని ఎస్పీ తెలిపినారు జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని శాఖల అధికారులతో కలసి పని చెయాలనీ,జాతరకు వచ్చే భక్తులు అప్రమత్తం గా ఉంటూ, పోలీస్ అధికారులకు సహకరించాలని జిల్లా ఎస్పీ తెలియజేయడం జరిగింది.

## విద్యార్థి దశ నుండే
## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి....

### భరోసా టీం ఇంచార్జి ఎస్ఐ తిరుమల.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని బంబారాలోని ఆశ్రమ పాఠశాల బాలురు,వాంకిడి గ్రామంలోని కస్తూరిబా పాఠశాల బాలికల ఆశ్రమ పాఠశాలలో భరోసా టీం ఆద్వర్యంలో చట్టాలపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు.జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు ఆసిఫాబాద్ ఎఎస్పి చిత్తరంజన్ పర్యవేక్షణలో భరోసా టీం ఇంచార్జి మహిళ ఎస్ఐ తిరుమల బాల బాలికలకు చట్టాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు బాలికలకు భరోసా సెంటర్లు అన్నివిధాలుగా సహాయ పడతున్నాయని,అత్యాచార బాధితులకు భరోసా సెంటర్ అండగా ఉంటుందని తెలిపారు.భరోసా సెంటర్లో బాధితులకు లభించే సేవల గురించి వివరించారు.భరోసా లీగల్ కౌన్సిలర్ మాట్లాడుతు బాలికలకు సేఫ్ టచ్,అన్ సేఫ్ టచ్ టచ్,ఫోక్సో చట్టం,పోక్సో చట్టం ప్రకారం అమలులో ఉన్న శిక్షల గురించి,బాల్య వివాహ నిరోధక చట్టం గురించి వివరించారు.ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని,విద్య ద్వారానే సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని వివరించారు.బాలికలకు సెల్ఫ్ కాన్ఫిడెన్స్ తో ఎలా ముందుకు వెళ్లాలో వివరించారు.ప్రస్తుత సమాజంలో ఉన్న పరిస్థితులను గురించి అవగాహన కల్పించి,మొబైల్ ఫోన్స్ ద్వారా ఉండే లాభాలు,నష్టాలు తెలియజేశారు.ముఖ్యంగా సామాజిక మాధ్యమాలైన ఫేస్ బుక్,వాట్సప్,ఇన్స్టా గ్రాం వంటి వాటి వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు,వీడియోలు పోస్ట్ చేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని,జిల్లాలోని మహిళలకు రక్షణ కల్పించడం కోసమే షీటీం,భరోసా సెంటర్లు పనిచేస్తున్నాయని తెలిపారు.అదేవిధంగా ఏదైనా అత్యవసర సమయంలో డయల్100కు కాల్ చేయాలని అదేవిధంగా భరోసా నెంబర్ 8712670561కు సమాచారం అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,భరోసా టీం సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో చక్కగా
## పాల్గొన్న ద్వారా ఆరోగ్యపత్రం జీవితం ఉల్లాసానిస్తాయి.

క్రీడల ద్వారా క్రమశిక్షణ,నాయకత్వ లక్షణాలు అలవాడతాయి.

చూడల ద్వారా విద్యార్థులు ప్రతిభను చాటుకోవాలి.

మహాత్మ జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల విద్యాలయంలో

ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్).మహాత్మా జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల విద్యాలయంలో ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడా పోటీలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఘనంగా ప్రారంభించారు .మంగళవారం నాగార్జునసాగర్. మహాత్మ



జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల గురుకుల విద్యాలయంలో ఉమ్మడి జిల్లా స్థాయి అండర్ 14.19 పోటీలను నిర్వహించిన ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల క్రీడల్లో చురుకుగా పాల్గొనడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితం ఉల్లాసానిస్తాయన్నారు క్రీడల ద్వారా క్రమశిక్షణ జట్టు భావన నాయకత్వ లక్షణాలు అలవడుతాయనీ. క్రీడల ద్వారా విద్యార్థులు తమ ప్రతిభ చాటుకోవాలనీ చెప్పారు.ఇప్పటినుంచి బాలికల పాఠశాలను నిత్యం విజిట్ చేస్తానన్నారు బాలుర పాఠశాలలో కూడా విజిట్ చేస్తానన్నారు తెలుగువారికి క్రీడల పట్ల ఎక్కువ మక్కువ చూపిస్తారు వి ఎస్ లక్ష్మణ్ క్యాబినెట్ మంత్రి అజారుద్దీన్ ఐపీఎల్ 6 కొట్టిన క్రీడాకారుడు షెమిద్దీన్ లాంటి క్రీడ ప్రముఖులను ఆదర్శంగా తీసుకోవాలని ఈ దిగజాల కృషి క్రమశిక్షణ పట్టుదల యువతకు ఆదర్శమని క్రీడలతో మానసిక ధైర్యం పెరుగుతాయన్నారుకవాతు చేసిన విద్యార్థులను చూసి అభినందించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ సంస్థ పిడి రాజకుమార్ . ఆర్ సి ఓ స్వప్న మండల విద్యాధికారి తరిరాము డిప్యూటీ ఎమ్మార్వో శ్రీదేవి మున్సిపల్ కమిషనర్.వేణు ప్రిన్సిపల్ రవికుమార్. ఎస్సై ముత్తయ్య పాల్గొన్నారు

## చించొడ్ ప్రభుత్వ పాఠశాలలో
## కరాటే శిక్షణ తరగతులు ప్రారంభం

### ప్రారంభించిన ఇంచార్జ్ రామచంద్రయ్య

### సమగ్ర శిక్ష పీఎంశ్రీ జెండర్ ఏక్విటీ సేఫ్ డిఫెన్స్ ప్రోగ్రాము



( లోకల్ గైడ్ షాద్ నగర్ ) చించొడ్ హై స్కూల్లో అమ్మాయిలకు కరాటే క్లాసులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చించొడ్ హై స్కూల్ ఇంచార్జ్ రామచంద్రయ్య మాట్లాడుతూ... ఈరోజుల్లో అమ్మాయిలపై జరుగుతున్నటువంటి అగైతాలను గుర్తుపెట్టుకుని అమ్మాయిలకు మార్షల్ ఆర్ట్స్ లాంటి యుద్ధ కలలు నేర్పించడం చాలా అవసరము అని అంటూ ఈ యొక్క కరాటే నేర్పడం వలన అమ్మాయిలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తుంది అలాగే దృఢంగా ఉంటారు చదువుపై చక్కటి శ్రద్ధతో చదువుకుంటారని అలాగే %= ా% కరాటే మాస్టర్ ని మా అమ్మాయిలకు చక్కగా నేర్పి అన్ని విషయాలలో ముందుకు తీసుకెళ్లాలని ఇన్చార్జి రామచంద్రయ్య తెలిపారు .ఈ కార్యక్రమంలో నటరాజ్ మరియు రవి మరియు ఫిజికల్ డైరెక్టర్ చెంద్రశేఖర్ కరాటే మాస్టర్ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు

## డాక్టరేట్ పొందిన
## తిరుపతి నాయక్ కి ఘన సన్మానం



హుస్నాబాద్, నవంబర్ 11 లోకల్ గైడ్:- సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం మోత్కులపల్లి పెద్ద తండాకు చెందిన గుగులోతు తిరుపతి నాయక్ ఉన్నత గ్రామీణ ప్రాంతం నుండి నిరుపేద కుటుంబంలో పుట్టిపెరిగి ఉన్నత చదువులు చదువుకొని ఉస్మానియా యూనివర్సిటీలో పిహెచ్ డీ విభాగంలో బంజార అనుబంధ కులాల సాహిత్యంలో పరిశోదన చేసి డాక్టరేట్ పొందారు. ఈ సందర్భంగా గుగులోతు దున్యా నాయక్ చిలుకమ్మ ల మూడవ సంతానమైన తిరుపతి నాయక్ ను మంగళవారం రోజున హుస్నాబాద్ పట్టణంలోని సింగిల్ విండో కార్యాలయంలో సింగిల్ విండో చైర్మన్ బోలిశెట్టి శివయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శివయ్య మాట్లాడుతూ... తిరుపతి నాయక్ ఇంకా ఉన్నత చదువులు చదువుకోవాలని, మరెన్నో పరిశోదనలు చేయాలని, మరెన్నో పిహెచ్ డీలు, డాక్టరేట్ లు పొందాలని, గొప్ప గౌరవం పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుగు లోతు రాంబాబు నాయక్, చాపతండా మాజీ సర్పంచ్ వీరన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూం ఇండ్లను పరిశీలించిన హౌసింగ్ పిడి..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలోని కన్నాల గ్రామపంచాయతీలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం ఇండ్లను హౌసింగ్ పిడి బన్సీలాల్ నాయక్ మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు.గత కొద్దిరోజులుగా డబుల్ బెడ్ రూం ఇండ్లు 3లక్షలకే అమ్మకాలు జరుగుతున్నాయనే వార్త కథనాలు సోషల్ మీడియాలో వ్యాప్తి చెందడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలు జరుగుతున్న ఏరియాను సిబ్బందితో కలిసి పరిశీలించినట్లు ఆయన తెలిపారు.బెల్లంపల్లి పట్టణంలోని ఇండ్లు లేని నిరుపేదలు ఈనెల16వరకు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం ప్రకటించిందని,ప్రభుత్వ నిబంధనల మేరకు నిష్పక్షపాతంగా విచారణ జరిపి అర్హులైన పేదవారికి ఇల్లు కేటాయించే విధంగా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.హౌసింగ్ పిడి డబుల్ బెడ్ రూం ఇండ్లను పరిశీలిస్తున్న విషయం తెలుసుకున్న ఓబిసి సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్,టిపిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి లు అక్కడికి చేరుకొని డబుల్ బెడ్ రూం ఇండ్ల కేటాయింపుల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా అర్హులైన నిరుపేదలకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయనను కోరారు.అదేవిధంగా కొంతమంది కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడానికి సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారాలు జరుపుతున్నారని అలాంటి మాటలు,ప్రచారాలు నమ్మవద్దని పిడిని కోరారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల విషయాల్లో తప్పుడు ఫిర్యాదులు నమ్మవద్దని,అదేవిధంగా అర్హులైన పేదవారు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్ల పై కొంతమంది అధికారులను తప్పుదోవ పట్టించే విధంగా తప్పుడు ఫిర్యాదు చేస్తున్నారని అలాంటి ఫిర్యాదులను నమ్మవద్దని,విచారణ జరిపి లబ్ధిదారులకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.నిజాయితీకి మారుపేరైన తమ ఎమ్మెల్యే గడ్డం వినోద్ పేద ప్రజల పక్షపాతి అని,పేద ప్రజలకు న్యాయం చేసేందుకే ఆయన పని చేస్తారని తెలిపారు.కాగా ఓ ప్రాజెక్టు అధికారి స్థానికంగా డబుల్ బెడ్ రూం ఇండ్లను పరిశీలిస్తున్న విషయం స్థానిక పంచాయతీ కార్యదర్శి,మున్సిపల్,హౌసింగ్ అధికారులు తమకు సమాచారం తెలియలేదని అధికారులు రాకపోవడం అందరిని విస్మయానికి గురి చేసింది.వారి వెంట హనీఫ్,జిల్లపల్లి వెంకటస్వామి తదితరులు ఉన్నారు.

## రాజ శేఖర్ గౌడ్
## మరణం పట్ల బీసీ సేన నాయకులు తీవ్ర సంతాపం





( లోకల్ గైడ్ షాద్ నగర్ )షాద్‌నగర్ టౌన్ బీసీ సేన మహిళా అధ్యక్షురాలు కాటం భాగ్యలక్ష్మి మరిది కీ.శే. రాజ శేఖర్ గౌడ్ అకస్మిక మరణం పట్ల బీసీ సేన నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. బీసీ సేన సభ్యులు మిలీనియం టౌన్ షిప్ కాలనీలోని వారి నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించి ఆత్మస్థైర్యం ఇచ్చారు. మరణించిన రాజేష్ ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబానికి భగవంతుడు ధైర్యం ఇవ్వాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జక్కుల జలజ, స్రవంతి, అరుణ, కత్తి చంద్రశేఖర్ అప్ప, జమాల్పూర్ చందూలాల్, మేకల వెంకటేష్, తంగెడపల్లి శంకర్, జూపల్లి చంద్రశేఖర్, మొలగని నర్సింలు తదితరులు పాల్గొన్నారు..

## కక్షిదారులు మెగా లోక్
## అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి..

### రాజీమార్గమే రాజమార్గం...రూరల్ సిఐ సిహెచ్ హనోక్....



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఈ నెల15న ప్రత్యేక లోక్ అదాలత్ లో వేగవంతమైన న్యాయం పొందేందుకు కక్షిదారులు ముందుకు రావాలని బెల్లంపల్లి రూరల్ సిఐ సిహెచ్ హనోక్ విజ్ఞప్తి చేశారు.కాలం,ధనాన్ని వృథా చేసుకోవడం కంటే,సామరస్యంగా రాజీమార్గమే రాజమార్గం అని కక్షిదారులకు పిలుపునిచ్చారు.లోక్ అదాలత్ కేసుల పరిష్కారానికి ఒక అద్భుతమైన వేదిక అని,క్షణికావేశంలో నమోదు చేసుకున్న చిన్న చిన్న కేసులు,కుటుంబ కలహాలు,ఆస్తి వివాదాలు,చెక్ బౌన్స్,చిన్నపాటి సివిల్ తగాదాల వంటి కేసులలో రాజీ పడడానికి అవకాశం ఉన్న కేసులను దేశ,రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానాల ఆదేశాల మేరకు స్థానిక న్యాయస్థానం పరిధిలో స్వచ్ఛందంగా రాజీ కుదుర్చుకోవడం ద్వారా త్వరితగతిన సమస్యలు పరిష్కరించుకోవచ్చు అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ ప్రక్రియ ద్వారా న్యాయం తక్కువ సమయంలో లభించడమే కాకుండా,ఇరు పక్షాల మధ్య సయోధ్య కుదిరి,సత్సంబంధాలు శాశ్వతంగా మెరుగుపడతాయని,న్యాయం కోసం కోర్టుల చుట్టు తిరిగే శ్రమ,ఖర్చు పూర్తిగా ఆదా అవుతుందని,ఈ అవకాశాన్ని బెల్లంపల్లి రూరల్ పరిధిలో ఉన్న ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని కక్షిదారులు వినియోగించుకోవాలని సిఐ కోరారు.

## ప్రజల రక్షణ కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్.....

### మంచిర్యాల డిసిపి భాస్కర్.....



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రజల రక్షణ కొరకే పోలీస్ శాఖ కమ్యూనిటీ కాంట్రాక్ట్ కార్యక్రమాలు నిర్వహిస్తుందని మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్ అన్నారు.మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అల్లూరి సీతారామరాజు నగర్ లో సోమవారం రాత్రి కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతు బెల్ట్ షాపులలో,గుడుంబా అమ్మకందారుల ఇండ్లలో తనిఖీలు నిర్వహించి మద్యం,గుడుంబా స్వాధీనం చేసుకుని సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు



చేసినట్లు తెలిపారు.పట్టణ ప్రజలు మీ మీ ఏరియాలు,కాలనీలలో ఎవరైనా కొత్త వ్యక్తులు కనపడినా చట్ట వ్యతిరేక పనులు చేసినా,మద్యం అమ్మకాలు,గుడుంబా తయారీ,గంజాయి అమ్మకం,సేవించడం లాంటి పనులు చేసినట్లుగా తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు,లేదా డయల్100కు కాల్ చేసి సమాచారం అందించాలని డిసిపి పేర్కొన్నారు.పట్టణంలో ఎలాంటి సమాచారమైనా,ఏవైనా సమస్యలు ఉన్నా వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చి నేరాలు అదుపులో ఉండేందుకు సహకరించాలని కోరారు.ఈ కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం వలన అనేక రకాలుగా ప్రజలకు మంచి జరుగుతుందని,అంతేకాకుండా తమ కాలనీలో నేరాల నియంత్రణ జరుగుతుందని తరచు ఇలాంటి తనిఖీలు నిర్వహిస్తే బాగుంటుందని కాలనీ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 31వాహనాలకు పోలీసులు జరిమానాలు విధించారు.ఈ కార్యక్రమంలో మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి,రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అందెశ్రీకి కళాకారుల అంతిమ వీడ్కోలు




హైదరాబాద్ నవంబర్ 11 : (లోకల్ గైడ్ ప్రతినిధి)ప్రసిద్ధ వాగ్గేయకారుడు లోక కవి అందెశ్రీ అంతిమయాత్రలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్




స్వయంగా అందెశ్రీ పాడే మోసి మానవత్వం విలువలను చాటుకున్నారు ప్రభుత్వ లాంఛనాలతో నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. అందెశ్రీ మరణం కళా, సాహిత్య రంగానికి తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ జాతీయ గీతాన్ని అందించిన అందెశ్రీ అంత్యక్రియలు ప్రభుత్వ లాంచరులతో నిర్వహించడం అభినందనీయమని అన్నారు అలాగే కరీంనగర్ కళాకారులు ఈ కార్యక్రమంలో ద్రావిడ సాహిత్య సంస్కృతిక కళామండలి వ్యవస్థాపక అధ్యక్షులు రామంచ భరత్, జనజాగృతి కళాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ముక్కెర సంపత్ కుమార్, మాజీ సర్పంచ్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బోయిని సమ్మన్న, ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు బోయిని రాజశేఖర్, పొన్నాల వినోద్ కుమార్ వివిధ జిల్లాల కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం పోలీస్ కమీషనరేట్
## బాంబు పేలుళ్ల నేపథ్యంలో అలర్ట్
## కమీషనరేట్ పరిధిలో బాంబు స్క్వాడ్, జాగిలాలతో విస్తృత తనిఖీలు



ఢిల్లీ (లోకల్ గైడ్ న్యూస్):ఎర్రకోట సమీపంలో జరిగిన బాంబు పేలుళ్ల నేపథ్యంలో పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి మంచిర్యాల జోన్ పోలీసులు అలర్ట్ అయ్యారు. ఈ రోజు పరిధిలోని గోదావరిఖని, రామగుండం, పెద్దపల్లి, మంచిర్యాల, బెల్లంపల్లి, లక్షెట్టిపేట, అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసుల నేతృత్వంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. రద్దీగా ఉండే ప్రాంతాలలో పోలీసులు బాంబు స్క్వాడ్, జాగిలాలతో తనిఖీలు నాకబంది నిర్వహించి వాహనాల తనిఖీలు చేపట్టారు. జనసంచారం ఎక్కువగా ఉండే ఏరియాలలో పోలీసులు అడుగడుగునా సోదాలు జరిపారు. బస్టాండ్, రైల్వే స్టేషన్, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, అదేవిధంగా ప్రధాన చౌరస్తా లతో పాటు వివిధ ప్రాంతాలలో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. అదేవిధంగా నిత్యం రద్దీగా ఉండే దుకాణ సముదాయాల ప్రాంతాల్లో నిలిచి ఉన్న వాహనాలను బాంబు స్క్వాడ్ తో తనిఖీలు చేపట్టారు. అనుమానం వచ్చిన వస్తువులను జాగిలాలతో సోదాలు చేశారు. ఈ తనిఖీ లలో డీసీపీ, ఏసీపీ లు, ఇన్స్పెక్టర్ లు, ఎస్ఐ లు బాంబు స్క్వాడ్, జాగిలాల బృందం పాల్గొన్నారు.

## విద్యార్థులు మౌలానా అబుల్ కలాం ఆజాద్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి:
### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ : లోకల్ గైడ్ : విద్యార్థులంతా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితాన్ని మార్గదర్శకంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మంగళవారం చించోలి (బి) సమీపంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, కళాశాలలో భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా నిర్వహించిన జాతీయ విద్యా దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన కలెక్టర్‌కు విద్యార్థులు పుష్పగుచ్ఛం అందజేసి, బ్యాండ్ మేళాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర సమరయోధులలో ముందువరుసలో నిలిచి, దేశ స్వాతంత్రం కోసం ప్రాణం పణంగా పెట్టారని పేర్కొన్నారు. ఆయన జయంతిని మైనారిటీ సంక్షేమ దినోత్సవంగా కూడా జరుపుకుంటామని తెలిపారు. స్వాతంత్రం అనంతరం భారత తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేసి, విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని చెప్పారు. విద్య కొద్దిమందికి మాత్రమే అందుబాటులో ఉన్న కాలంలో, మౌలానా ఆజాద్ దేశంలో విద్యా వ్యాప్తి, సమాన అవకాశాల కోసం నిరంతర కృషి చేశారని కలెక్టర్ వివరించారు. మైనార్టీ వర్గాల ఉన్నతికి, సమాజ సమగ్రాభివృద్ధికి కృషి చేసిన గొప్ప వ్యక్తి అని గుర్తు చేశారు. విద్యార్థులు ఆయన గొప్పతనాన్ని తెలుసుకొని ఆదర్శంగా తీసుకోవాలని, ముఖ్యంగా బాలికలు విద్యను మధ్యలో ఆపివేయకుండా, మంచి ఉద్యోగాలను సాధించి సమసమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని సూచించారు. రాజ్యాంగం మహిళలకు అనేక హక్కులు కల్పించిందని, వాటిపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ప్రభుత్వాలు బాలికల విద్యాభివృద్ధికి విస్తృత ప్రోత్సాహకాలు అందిస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాణంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. స్వాతంత్ర సమరయోధుడు, తొలి విద్యాశాఖ మంత్రి అయిన ఆయన జీవితకాలం ప్రతి ఒక్కరికి విద్య అనే లక్ష్య సాధనకు కృషి చేశారని తెలిపారు. విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం ఉద్యోగ నిర్వహణలో ప్రతిభ కనబరిచిన మైనార్టీ శాఖ ఉద్యోగులకు కలెక్టర్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవిత చరిత్రపై ఉపన్యాసాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్, తహసిల్దార్ రాజు, కళాశాల, పాఠశాల ప్రిన్సిపల్ రహత్ నజ్మీన్, సుజాతా రాథోడ్, ఇతర అధికారులు, మైనార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి
### అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 11(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జాతీయ విద్యా దినోత్సవం, స్వాతంత్య్ర సమరయోధుడు, దేశ తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి కార్యక్రమాన్ని మంగళవారం జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి రోజైన నవంబర్ 11న జాతీయ విద్యా దినోత్సవాన్ని ప్రతి ఏటా నిర్వహిస్తారు. దేశ తొలి విద్యాశాఖ మంత్రి అయిన మౌలానా అబుల్ కలామ్ దేశంలో విద్యాభివృద్ధికి బాటలు వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి.గణేష్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కె.ఏ. గౌస్ హైదర్, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం.




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)బెల్లంపల్లిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శాంభవి ఐ విజన్ సెంటర్లో మంగళవారం ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు.ప్రతి నెల 2వ మంగళవారం ఉచిత కంటి పరీక్ష శిబిరం,డయాబెటిక్ క్యాంప్ నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు అరుణ సుందరి తెలిపారు.ఈ శిబిరంలో డాక్టర్ కొంకటి అంజయ్య 65మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా,ఈ పరీక్షలలో 6గురికి కంటి ఆపరేషన్ చేయాలని నిర్ధారించారు.ఈ ఉచిత కంటి ఆపరేషన్ లు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఆదర్శ్ వర్ధన్ రాజు,పి ఆర్ సి అరికిల్ల రాజయ్య,జాయింట్ సెక్రటరీ కుక్కల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాసర మండలంలో
## వివిధ పాఠశాలలను సందర్శించిన జిల్లా విద్యాధికారి



నిర్మల్ : లోకల్ గైడ్ : జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న మంగళవారం బాసర మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల లాబ్ది , ప్రాథమిక పాఠశాల దొండాపూర్ మరియు ప్రాథమిక పాఠశాల టాక్లి లను ఆకస్మికంగా సందర్శించారు. ఈ పాఠశాలల్లో విద్యార్థుల ఉపాధ్యాయుల ఎఫ్ ఆర్ ఎస్ హాజరు, విద్యార్థుల తొలిమెట్టు సామర్థ్యాల ప్రగతి, పాఠశాల పరిసరాలు, మధ్యాహ్న భోజనం, విద్యా కేలండర్ అమలు మొదలగు అంశాలను స్వయంగా పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మైసాజీ, జిల్లా విద్యాశాఖ సమన్వయ కర్త లింబాద్రి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పోడు భూముల కుంభకోణం....లో 22 మంది అరెస్టు

### డీసీపీ అంకిత్ కుమార్ వెల్లడి




హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 11(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో 278 ఎకరాల ప్రభుత్వ పోడు భూమిని 12 మంది నకిలీ రైతుల పేర్లతో కాజేస్తున్న 22 మంది ముఠా సభ్యులను పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.1.07 కోట్లు స్వాధీనం చేసుకున్నారు. వీరిలో ఇద్దరు వ్యవసాయ శాఖ అధికారులు కూడా ఉన్నారని డీసీపీ అంకిత్ కుమార్ తెలిపారు.ప్రస్తుత కేసులో ప్రధాన నిందితుడు బెజ్జంకి శ్రీనివాస్ రబీ సీజన్ సమయంలో బండ లలితతో పరిచయం ఏర్పరచుకొని, ఆమెతో పాటు ట్యాబ్ ఆపరేటర్ చరణ్ సింగ్ సహకారంతో నకిలీ పంట వివరాలు నమోదు చేసి, ప్రభుత్వ నిధులను అక్రమంగా పొందినట్లు దర్యాప్తులో వెల్లడైంది.ఇద్దరు (బండ లలిత, చరణ్ సింగ్) ఒక్కో క్వింటాకు రూ.120 చొప్పున కమీషన్, బెజ్జంకి శ్రీనివాస్ ఒక్కో క్వింటాకు రూ.500 బోనస్, రూ.50 మిల్లింగ్ చార్జీ రూపంలో లాభం పొందేలా ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. మొత్తం 8,049 క్వింటాళ్లపై రూ. 2.10 కోట్లు విలువైన నిధులు అక్రమంగా పొందినట్లు తేలింది.ఇందులో భాగంగా బెజ్జంకి శ్రీనివాస్ తన కుటుంబ సభ్యులు, బంధువులు 12 మందిని నకిలీ రైతులుగా చూపించి, శాయంపేట మండల పరిధిలోని 278 ఎకరాల ప్రభుత్వ పోడు భూమిలో వరి పంట పండించినట్లు తప్పుడు వివరాలు సమర్పించాడు. టోకెన్ బుక్స్ నకిలీగా వ్రాసి, మండల ఏఈఓ, ఏఓ లాగిన్ ఐడీ ల ద్వారా నకిలీ ఎంట్రీలు చేశాడు.దాంతో ప్రభుత్వ కార్పొరేషన్ నిధి నుండి ఈ నకిలీ రైతుల 12 మంది అకౌంట్లలో రూ.1.86 కోట్లు, అదనంగా బండ లలిత, చరణ్ సింగ్, బండ రజినీకర్ రెడ్డి అకౌంట్లలో రూ.24 లక్షలు జమ అయ్యాయి. మొత్తం 15 మంది పేర్లపై 314 ఎకరాలకు, 9,100 క్వింటాళ్లకు గాను రూ.2.10 కోట్లు మోసపూరితంగా పొందినట్లు నిర్ధారణ అయింది.




**నిందితుల లాభం ఇలా ఉంది:**
**బండ లలిత, చరణ్ సింగ్ ఒక్కో క్వింటాకు రూ.120 చొప్పున మొత్తం రూ.10.92 లక్షలు**
**బెజ్జంకి శ్రీనివాస్ం బోనస్ రూ.500 చొప్పున రూ.45 లక్షలు, మిల్లింగ్ చార్జ్ రూ.50 చొప్పున రూ.4.5 లక్షలు,**

తర్వాత బెజ్జంకి శ్రీనివాస్ రూ.1.32 కోట్లు డ్రా చేసి, అందులో భాగంగా రూ.32 లక్షలు (రిజిస్ట్రేషన్ ఖర్చులతో కలిపి) వెచ్చించి కమలాపూర్ మండలం, పంగిడిపల్లి గ్రామం, సర్వే నం.25/ఎఫ్ లో ఒక ఎకరం భూమి తన కుమారులు బెజ్జంకి పున్నం చారి, బెజ్జంకి శివ కుమార్ పేర్లపై కొనుగోలు చేశాడు.రూ.8 లక్షలు వెచ్చించి టాటా నెక్సాన్ (టీఎస్ 08 జేఆర్ 2471) కారు కొనుగోలు చేశాడు.రూ.1.06 కోట్లు ఖర్చు చేసి గత సీజన్, ప్రస్తుత సీజన్ షార్టేజ్ ధాన్యం కొనుగోలు చేశాడు.లారీ ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్ సుదాటి రాజేశ్వర్ రావు రూ.4 లక్షలు సివిల్ సప్లై డిపార్ట్‌మెంట్‌కు తిరిగి చెల్లించాడు.దర్యాప్తు సమయంలో రూ.54 లక్షలు నిందితుల బ్యాంక్ అకౌంట్లలో ఫ్రీజ్ చేయబడ్డాయి. అదనంగా ,రూ.9.50 లక్షల నగదు,రూ.8 లక్షల విలువైన టాటా నెక్సాన్ కారు,ఆర్సీ, రూ.32 లక్షల విలువైన భూమి పత్రాలు స్వాధీనం చేయబడ్డాయి.దర్యాప్తు లో భాగంగా మొత్తం రూ.1,07,84,134/- విలువైన ఆస్తులు, నగదు స్వాధీనం చేయడం జరిగిందని డీసీపీ తెలిపారు.

## ప్రజా కవి అందెశ్రీ కి ఘనమైన నివాళి.
## మహా కవి అందెశ్రీ ఆశయాలను కొనసాగిద్దాం
### ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 11(లోకల్ గైడ్ న్యూస్):ప్రజా సంఘాల ఆద్వర్యంలో,పీడిత ప్రజల విముక్తి కోసం, మానవీయ విలువల సమాజ నిర్మాణం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం రచించి పాడిన మహా కవి ఆశయాలను కొనసాగించాలని తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ అన్నారు. వివిధ ప్రజా సంఘాల ఆద్వర్యంలో హనుమకొండ జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్ లో మంగళవారం జరిగిన ప్రజా కవి అందెశ్రీ నివాళి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పసితనంలోనే పశువుల కాపరిగా ఎన్నో కష్టాలు పడిన అందెశ్రీ తన కష్టాలతో పాటు, సమాజ కష్టాలపై నిరంతరం ఆలోచించిన అందెశ్రీ సహజ కవిగా, ప్రజా కవిగా ఎన్నో గీతాలను వ్రాసి పాడి ప్రజలను చైతన్యం చేసిన ఘనత వారికి దక్కింది. ప్రాంతీయ రాజకీయ దోపిడీలో ఆగమవుతున్న తెలంగాణ విముక్తి కోసం మలిదశ తెలంగాణ ఉద్యమంలో తను వ్రాసి పాడిన జయ జయహే తెలంగాణ పాట ద్వారా యావత్ తెలంగాణ ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తి నింపినారని అన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో తన పాటల ద్వారా కీలకపాత్ర పోషించిన పాఠశాలకు వెళ్లని అందెశ్రీకి కాకతీయ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ఇచ్చి గౌరవించిందని అలాంటి మహా కవి అందెశ్రీ బాటలో అందరూ పయనించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, బి.సి మహాసేన రాష్ట్ర కన్వీనర్ తాడిశెట్టి క్రాంతికుమార్, టిజెఎస్ జిల్లా అధ్యక్షులు న్యాయవాది చిల్ల రాజేంద్రప్రసాద్, రాజ్ మహ్మద్, కొంగ వీరాస్వామి లు మాట్లాడుతూ వలసాంధ్ర దోపిడీ పాలనను అంతమొందించేందుకు ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన అందెశ్రీ కెసిఆర్ దుష్ట పాలన అంతం కోసం కూడా అంతే పోరాటం చేశాడని, ప్రజల పక్షాన నికార్సుగా నిలబడి కలబడిన ధిక్కార స్వరం నేటితరం యువతకు, ఉద్యమకారులకు ఆదర్శం కావాలని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం అందెశ్రీ లాంటి కవులను, కళాకారులను, ఉద్యమకారులను నిర్లక్ష్యం చేసినప్పటికీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సముచిత స్థానం ఇచ్చి గౌరవించిందని అన్నారు. అకాల మరణం చెందిన అందెశ్రీ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు సాయిని నరేందర్, తాడిశెట్టి క్రాంతికుమార్, చిల్ల రాజేంద్రప్రసాద్, కొంగ వీరాస్వామి, రాజ్ మహ్మద్, నేదునూరి రాజమౌళి, చుంచు రాజేందర్, సంఘాని మల్లేశ్వర్, నలిగింటి చంద్రమౌళి, చాపర్తి కుమార్ గాడ్గే, మంద వీరస్వామి, సూరం నిరంజన్ పటేల్, కత్తెరపల్లి దామోదర్, జల్లెల కృష్ణమూర్తి యాదవ్, డేవిడ్, బక్కీ యాదగిరి, అనిశెట్టి సాయితేజ, పి వి చారి, ఎం రఘువీర్, నలబోల అమరేందర్, కొండి కృష్ణ గౌడ్, మామిడి రాఖీ, జె రవీందర్, బి పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా స్థాయి యువజన
## ఉత్సవాలు సంస్కృతిక కార్యక్రమాల పై ప్రత్యేక శ్రద్ధ



పెద్దపల్లి .నవంబర్ ,11 :( లోకల్ గైడ్)పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గల సిరి ఫంక్షన్ హాల్ లో జాతీయ యువజన ఉత్సవాలను పురస్కరించుకుని జిల్లా యువజన ఉత్సవాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పెద్దపెల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు గారు, జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం రాజశేఖర్ గారు, జిల్లా యువజన మరియు క్రీడా అధికారి ఏ సురేష్ గార్లు ప్రారంభించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో భాగంగా ఫోక్ డాన్స్, ఫోక్ సాంగ్స్, పెయింటింగ్, సైన్స్ మేళా, పోయెట్రీ, స్టోరీ రైటింగ్ మరియు ప్రకటన లకు సంబంధించిన అంశాలపై పోటీలను నిర్వహించడం జరిగింది . ఈ పోటీలకు న్యాయ నిర్ణయితలుగా జాతీయ యువజన అవార్డు గ్రహీతలు ఈదునూరి శంకర్, కొండ రవి యాదవ్ యువజన నాయకులు కన్నూరి ఆంజనేయులు గార్లు వహించి పోటీలలో పాల్గొన్న వారిలో నుంచి మంచి ప్రతిభ కనబరిచిన వారిని విజేతలగా ప్రకటించారు. ఈ సందర్భంగా జాతీయ యువజన అవార్డు గ్రహీతలను సన్మానించడం జరిగింది. సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ కల్పన, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రంగారెడ్డి, పే అండ్ అకౌంట్ ఆఫీసర్ ప్రభాకర్ గారు, ఎస్సీ కార్పొరేషన్ ఎఇఒ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో విజేతలు గా నిలిచిన వారు రాష్ట్రస్థాయిలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పేట ప్రెసిడెంట్ డాక్టర్ వేల్పుల సురేందర్ వ్యాయామ ఉపాధ్యాయులు దుర్గాప్రసాద్, కుమార్ తదితరులు పాల్గొన్నారు

## మక్కల కొనుగోలును మరింత వేగవంతం చేయాలి
### ఆన్లైన్లో మొక్కజొన్న పంటను నమోదు చేసుకోని రైతుల వివరాలను తక్షణమే నమోదు చేయాలి
### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 11(లోకల్ గైడ్ న్యూస్):ఐనవోలు మండలం నందనంలోని మొక్కజొన్నల (మక్కల) కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి,కొనుగోలు కేంద్రాలకు వచ్చిన మక్కల(మొక్కజొన్నల) కొనుగోళ్ల ప్రక్రియ ను త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం నందనంలోని ఫార్మర్ సర్వీస్ కోఆపరేటివ్ సొసైటీ ( పిఎసిఎస్ )లో నిర్వహిస్తున్న మక్కల కొనుగోళ్ల ను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి పరిశీలించారు. మక్కల కొనుగోలు కేంద్రానికి ఇప్పటివరకు ఎంతమంది రైతులు మక్కలను తీసుకువచ్చారని, ఇప్పటివరకు ఎంత కొనుగోలు చేశారని, ఇంకా ఎంత పంట ఉత్పత్తి రానుందని, అధికారులు, నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వరి ధాన్యం పరిశీలించి కొనుగోలు ప్రక్రియ గురించి అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్న మొక్కజొన్న రైతులతో కలెక్టర్ మాట్లాడారు. కేంద్రంలోనికి రైతులు తీసుకువచ్చిన మక్కలను పరిశీలించి రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ సొసైటీ ద్వారా వరి ధాన్యము కొనుగోలును ప్రారంభించాలన్నారు. మక్కల కొనుగోలు కేంద్రానికి మక్కలను తీసుకువచ్చే రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఇంకా మొక్కజొన్న పంటలు వేసుకున్న రైతులు ఆన్లైన్లో నమోదు చేసుకోనట్లయితే వెంటనే వారి వివరాలు నమోదు చేయాలని మండల వ్యవసాయ అధికారికి సూచించారు. మొక్కజొన్నలు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించి జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఎఫ్ ఎస్ సీ ఎస్ మార్ట్ ను సందర్శించిన కలెక్టర్ ఐనవోలులోని నందనం ఫార్మర్స్ సర్వీస్ కో ఆపరేటివ్ సొసైటీ రూరల్ మార్ట్ ను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి సందర్శించారు. మార్ట్ ద్వారా ఏయే వస్తువుల విక్రయాల ను చేపడుతున్నారనే వివరాలను నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, తహసీల్దార్ విక్రమ్ కుమార్, మార్క్ ఫెడ్ డిఎం శ్యామ్, మండల వ్యవసాయ అధికారి సునీల్, ఇతర అధికారులు, పాల్గొన్నారు.

## త్రివేణిలో మౌలానా
## అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు



ఖమ్మం, లోకల్ గైడ్:ఈ రోజు త్రివేణి లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గారు మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారతదేశానికి మొదటి విద్యాశాఖ మంత్రిగా పనిచేసారు. ఆయన గౌరవార్ధం ఆయన పుట్టినరోజును జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకోవాలని 2008, సెప్టెంబరు 11న కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రకటించింది అని తెలియజేశారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ గారు మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ పుట్టినరోజు సందర్భంగా విద్య, జాతీయాభివృద్ధికి, సంస్థల బలోపేతానికి ఆయన చేసిన సేవలను నేడు స్మరించుకుంటారు. ఈ రోజు చదువు విలువ గురించి అవగాహన కల్పించడానికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. తద్వారా ప్రజలకు విద్య ఆవశ్యకతపై అవగాహన పెంచి, ఎక్కువ మంది పిల్లలను స్కూళ్లకు రప్పించే ఏర్పాట్లు చేస్తారు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి సంస్థల అధిపతి వై వెంకటేశ్వర రావు గారు సి ఆర్ ఓ మురళీకృష్ణ గారు వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా స్వప్న గారు మరియు క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ బై పోల్ తామే గెలుస్తామంటున్న
## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత



హైదరాబాద్ జూబ్లీహిల్స్ నవంబర్ 11 : ( లోకల్ గైడ్ ప్రతినిధి) మంగళవారం నాడు జూబ్లీహిల్స్ బైపోల్ ఓటింగ్ ప్రక్రియ ఉదయం 7 గంటల నుండి ప్రారంభమై సాయంత్రం ఏడు గంటల వరకు ముగిసింది ఈ ఓటింగ్ ప్రక్రియలో 48.5% ఓటర్లు తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకున్నారు . టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత కూడా తన యొక్క ఓటు హక్కును ఫ్యామిలీ అందరూ వెళ్లి వారి యొక్క ఓటు హక్కును ఉపయోగించుకున్నారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత మాట్లాడుతూ ఇప్పుడే గుండాయిజం దాదాగిరీ మొదలుపెట్టిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు,నవంబర్ 14 తర్వాత మా పార్టీ అధికారంలోకి రాగానే నేనేంటో చూపిస్తానంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. పోలీస్ వ్యవస్థ సైతం కాంగ్రెస్ పార్టీకే వత్తాసు పలికిందని తన యొక్క ఆవేదన వ్యక్తం చేసింది. ఎవరు ఎన్ని కుట్రలు ,రౌడీజాలు చేసిన జూబ్లీహిల్స్ లో ఎగిరేది టిఆర్ఎస్ జెండా అని మరోసారి గుర్తుపెట్టుకోండి అంటూ తమ యొక్క విజయాన్ని ముందే ఆకాంక్షిస్తూ చెప్పడం జరిగింది.

# ప్రారంభమైన చెకుముకి సైన్స్ సంబరాలు.



నిర్మల్ : లోకల్ గైడ్ :విద్యార్థుల లో నైపుణ్యాన్ని వెలికితీయడానికి ప్రభుత్వం చేపట్టిన జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించు చెకుముకి సైన్స్ సంబరాలు ప్రారంభమైనట్లు తానూర్ మండలంలోని భోసి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి .రాజశేఖర్ తెలిపారు. తమ పాఠశాలలో విద్యార్థులకు పాఠశాల స్థాయి చెకుముకి పరీక్షను నిర్వహించారు .అనంతరం జన విజ్ఞాన వేదిక పోస్టర్లను తోటి ఉపాధ్యాయులచే విడుదల చేశారు. ఈనెల 21 మండల స్థాయి పరీక్షలు ఉండునట్లు ఆయన తెలిపారు.

# చోరీకి గురైన 71 సెల్ ఫోన్లను తిరిగి అప్పగించిన నిర్మల్ పోలీసులు




నిర్మల్ : లోకల్ గైడ్ : నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల ఐపీఎస్ ఆదేశనుసారంగా, నిర్మల్ పోలీసులు మొబైల్ దొంగతనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి నెల రోజుల్లో 71 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూమొబైల్ వినియోగదారులను అప్రమత్తంగా ఉండాలన్నారు. పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఇది వ్యక్తిగత, సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి సి ఇ ఐ ఆర్వెబ్సైట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సి ఇ ఐ ఆర్ వెబ్సైట్లో వినియోగదారులు సంబంధిత పోలీస్ స్టేషన్ లో వారి వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్ ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. పోయిన సెల్ ఫోన్ల రికవరీ కోసం ఒక ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 1806 ఫోన్లు (సుమారుగా రెండు కోట్ల పదహారు లక్షల డెబ్బై రెండు వేల రూపాయల విలువ గల ఫోన్లను) రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందని అన్నారు. సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ల కొనుగోలు, విక్రయాలపై కఠినంగా పర్యవేక్షణ చేయాలని సూచించారు.వినియోగ దారులు,సెకండ్ హ్యాండ్ మొబైల్స్ కొనేటప్పుడు అవి ఎక్కడి నుండి వచ్చినవి, చోరీకి గురైనవో కాదో సరిచూసుకోవాలని, అనుమానం ఉన్న ఫోన్లను కొనరాదని తెలిపారు. అంతేకాకుండా ఒకే వ్యక్తి వద్ద లేదా కొద్ది మంది వద్ద పెద్ద సంఖ్యలో మొబైల్స్ దొరికితే, వారు ఏదైనా చోరీ ముఠా లేదా అనుమానాస్పద కార్యకలాపాలలో భాగమా అనే దానిపై సమగ్ర విచారణ చేయాలని అడిషనల్ ఎస్పీకి ప్రత్యేక సూచనలు ఇచ్చారు. సి ఇ ఐ ఆర్ ఆవశ్యకతను తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.ఎవరికైనా సెల్ఫోన్లు దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని లేదా ఆ నెంబర్ వారికి ఫోన్ చేసి వారికి అప్పగించాల్సిందిగా సూచించారు.ఈ సందర్భంగా సాంకేతికతను ఉపయోగించి మొబైల్ ఫోన్లు రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన ఐటి కోర్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# బిజెపి కార్యకర్త భూక్య సంతోష్ యాక్సిడెంట్ జరిగితే పరామర్శించిన

## ....మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వల్లబు వెంకటేశ్వర్లు



లోకల్ గైడ్ మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :మహబూబాబాద్ జిల్లా కురవి మండలం లో కార్తీక పౌర్ణమి రోజు కందికొండ జాతర రోజు కురవి మండల సమీపంలో జరిగిన యాక్సిడెంట్లో నారాయణపురం కు చెందిన బిజెపి కార్యకర్త భూక్య సంతోష్ యాక్సిడెంట్ అయి కాళ్లు విరగడం జరిగింది.. హాస్పిటల్లో ట్రీట్మెంట్ తీసుకొని ఇంటికి రాగా.. బిజెపి జిల్లా నాయకులు, వారి ఇంటికి వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు... ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వల్లబు వెంకటేశ్వర్లు జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం అశోక్ కుమార్ జిల్లా కార్యదర్శి పంజాల అశోక్ సోషల్ మీడియా ఐటి కన్వీనర్ వెన్నెముల సందీప్ బిజెపి పార్టీ ఆఫీస్ సెక్రటరీ పల్లె సందీప్ బిజెపి సీనియర్ నాయకులు గుగులోతు శంకర్ నాయక్ కురవి మండల అధ్యక్షుడు కిషన్ నాయక్ , కురవి మండల ప్రధాన కార్యదర్శి జిన్నా కృష్ణ , ఉపాధ్యక్షులు మాలోతు వెంకన్న నాయక్ గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోతు బాలు నాయక్ సోషల్ మీడియా కన్వీనర్ బానోతు సుధాకర్ నాయక్ , టౌన్ జనరల్ సెక్రటరీ నరేష్ నాయక్ ,అడిగి తెలుసుకున్నారు... ఈ కార్యక్రమంలో నారాయణపురం బీజేపీ పార్టీ నాయకులు ధరవత్ రమేష్ నాయక్,భూక్యా సాయి, గుగులోత్ సాయికుమార్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు

# వ్యభిచార గృహంపై దాడులు -ఐదు గురు విదేశీయులను అరెస్టు చేసిన మియాపూర్ పోలీసులు



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): సైబరాబాద్ పరిధిలోని మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుట్టుచప్పుడు కాకుండా ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్న ఐదు గురు విదేశీయులను అరెస్ట్ చేసిన సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ శివప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం, న్యూ హాఫీస్ పెట్ సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీలో ఓ ఇంట్లో గుట్టు చప్పుడు కాకుండా వ్యభిచారం నిర్వహిస్తున్నార ని విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఓటి, మియాపూర్ పోలీసులు సంయుక్తంగా సోమవారం రాత్రి దాడులు నిర్వహించి, అక్కడ తనిఖీ చేయగా విదేశీయులతో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. లైబేరియా దేశంలోని మొన్రోవియా సిటీకి చెందిన డేరియస్ (28) 2021 సంవత్సరంలో విద్యాభ్యాసం నిమిత్తం భారతదేశానికి వచ్చి సుభాష్ చంద్రబోస్ నగర్ లో ఉంటూ ఓ కళాశాల లో చదువుకుంటున్నాడు. ప్రస్తుతం ఆన్ లైన్లో విద్యను అభ్యసిస్తున్నాడు. ఇతనితో పాటు కెన్య దేశానికి చెందిన ఇద్దరు మహిళలు ఉగాండా దేశానికి చెందిన వారు కాగా ఇద్దరు మహిళలతో కలిసి వ్యభిచారం చేయిస్తున్నట్లు గుర్తించారు. డేరియస్ తో పాటు నలుగురు విదేశీ మహిళలను అరెస్టు చేసి మియాపూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. వారి వద్ద నుండి 4 వేల రూపాయల నగదు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. నలుగురు మహిళలను రెస్క్యూ హొంకు తరలించగా డేరియస్ ను రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. వీరి వెంట ఇంకా ఎవరైనా ఉన్నారా అనే కోణంలో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# బహుభాషల దార్శనికుడు ఆజాద్: డీఐఈఓ

## మైనారిటి కళాశాలల్లో జాతీయ విద్యా దినోత్సవం



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 11(లోకల్ గైడ్ న్యూస్):మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వతంత్ర్య భారతావనికి మొదటి విద్యా మంత్రియే కాకుండా అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పర్షియన్ మరియు బెంగాలీతో సహా అనేక భాషలలో నిష్ణాతుడని, ఆజాద్ ను బహుభాషల దార్శనికుడిగా పేర్కొనవచ్చని జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ అన్నారు. మంగళవారం వరంగల్ జిల్లాలోని మైనారిటీ బాలుర, మైనారిటీ బాలికల కళాశాలల్లో నిర్వహించబడిన మైనారిటీ దినోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మౌలానా ఆజాద్ హిందూ-ముస్లిం సయోధ్య కోసం,భారత విద్యా వ్యవస్థ వికాసం కోసం కృషి చేసారని అన్నారు. దూరదృష్టి గల వ్యక్తికి 'మా గురువు' అనే అర్థం వచ్చే మౌలానా అనే బిరుదునిచ్చారని, ఆజాద్ అనే కలం పేరుతో



ప్రసిద్ధిగాంచారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్లు భిక్షపతి, నీలిమా దేవి, అధ్యాపకులు నాన్-టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి జీవితంలో క్రీడలు కూడా ఎంతగానో ఉపయోగపడతాయి

## కలెక్టర్ కుమార్ దీపక్




లక్షెట్టిపేట :లోకల్ గైడ్ లక్షెట్టిపేట నవంబర్ 11 :- విద్యార్థి జీవితంలో క్రీడలు కూడా ఒక భాగమేనని, విద్యార్థిలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించడానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల బాలుర పాఠశాల కళాశాలలో మంగళవారం అండర్ 14 -19 అథ్లెటిక్స్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు వారి భవిష్యత్తులో ఉపయోగపడతాయన్నారు. ఇలాంటి పోటీలు నిర్వహించడం వల్ల విద్యార్థులు దాగి ఉన్న ప్రతిభ బయటకు వస్తుందన్నారు. ఇప్పుడు జాతీయస్థాయిలో ఆడే క్రీడాకారులంతా దాదాపుగా గ్రామస్థాయి నుండి వచ్చిన వారేనని తెలిపారు. క్రీడలు స్నేహపూరిత వాతావరణంలో ఆడుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసంతో పాటు ఒక లక్ష్యాన్ని ముందు పెట్టుకొని వెళ్లాలన్నారు.ముందుగా కలెక్టర్,అదనపు కలెక్టర్లకు పాఠశాల విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రయ్య, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖఅధికారి భాగ్యవతి, మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్, మండల విద్యాధికారిణి శైలజ, పాఠశాల ప్ ప్రిన్సిపాల్ లు సిహెచ్ మంగ, నాగచంద్రిక, ఏటీపీ తిరుమల్, ఆయా పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# క్రికెట్ బెట్టింగ్ మోసంతో ఆత్మహత్యకు పాల్పడిన యువకుడు



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): రామచంద్రాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో విషాద ఘటన చోటుచేసుకుంది. బీరంగూడ కమాన్ సమీపంలోని లావీష్ ఓక్ పేరుగల ఓయో రూంలో అఖిల్ (31) అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాలు ఇలా ఉన్నాయి రామచంద్రాపురం సాయినగర్ కాలనీలో నివాసం ఉంటున్న అఖిల్ నవంబర్10న లావీష్ ఓక్ ఓయో రూంలో గది తీసుకున్నాడు. అదే రోజు సాయంత్రం తన తండ్రి సంగీత్ రావుకు ఫోన్ చేసి, క్రికెట్ బెట్టింగ్లో మోసపోయానని చెప్పాడు, ఇంటికి వస్తానని మెసేజ్ పంపిన తర్వాత ఆచూకీ తెలియకపోవడంతో కుటుంబసభ్యులు, స్నేహితులు వెతకడం ప్రారంభించారు. ఇదిలా ఉండగా, ఓయో రూం సిబ్బంది రూం డోర్ తెరవడం లేదని గమనించి ఆర్.సిపురం పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు కుటుంబ సభ్యుల సమక్షంలో డోర్, అద్దాలు పగలగొట్టి లోపలకు వెళ్లగా, అఖిల్ ఫ్యాన్కు టవల్తో ఉరేసుకుని మృతిచెందినట్టు గుర్తించారు. తండ్రి సంగీత్ రావు ఫిర్యాదు మేరకు రామచంద్రాపురం ఎస్ఐ రామకృష్ణ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పఠాన్ చేరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# నరేంద్ర మోడీ నాయకత్వం లో చేస్తునటువంటి సంక్షేమ పథకాలు అభివృద్ధికి ఆకర్షితులై 100 కార్యకర్తలు చేరినారు



లోకల్ గైడ్ ప్రతినిధి మహబూబాబాద్ జిల్లా:కురవి మండలలోని స్టేషన్ గుండ్రాతి మడుగు గ్రామానికి చెందిన వివిధ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో సుమారు100 మందికి పైగా నరేంద్ర



మోడీ నాయకత్వం లో కేంద్ర ప్రభుత్వం చేస్తునటువంటి సంక్షేమ పథకాలు ప్రజాకర్ష పథకాలకు అభివృద్ధికి ఆకర్షితులై మానుకోట జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు సమక్షంలో బీజేపీ పార్టీలో చేరినారు ఇదే సమయంలో బీజేపీ పార్టీ జెండా ఆవిష్కరణ జిల్లా పార్టీ అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు ఆవిష్కరణ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమామ్ కురవి మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు కిషన్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమనికి జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం అశోక్ జిల్లా కార్యదర్శి లింగాల అశోక్ సీనియర్ నాయకులు శంకర్ నాయక్ కురవి మండల ప్రధాన కార్యదర్శి జిన్నె క్రిష్ణ ఉపాధ్యక్షుడు వెంకన్న జిల్లా కౌన్సిల్ సభ్యుడు కోడి రామకృష్ణ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఇస్లావత్ వీరన్న పాలత్య రాము మరియు జిల్లా నాయకులు వెన్నమల సందీప్ పల్లె సందీప్ సుధాకర్ నాయక్ నరేష్ నాయక్ బూత్ కమిటీ అధ్యక్షులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీఆర్ఎస్ విజయంకోసం కష్టపడ్డ నాయకులకు

## -ధన్యవాధాలు తెలిపిన..రవీందర్ యాదవ్



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ గెలుపు కోసం గత నెలరోజులుగా శక్తివంచన లేకుండా కృషి చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, ఉద్యమకారుడు రవీందర్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. అధికార పార్టీ ఎన్ని దౌర్జన్యాలకు పాల్పడినా, భయభ్రాంతుల కు గురిచేసినా, ప్రజాస్వామ్య పట్ల అవగాహనతో బయటకు వచ్చి ఓటు హక్కును వినియోగించిన ప్రతి ఓటరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రజా శక్తి ఎల్లప్పుడూ న్యాయం, అభివృద్ధి పక్షాన నిలుస్తుంది. బీఆర్ఎస్ పార్టీ పట్ల ప్రజలు చూపిన విశ్వాసం మాకు మరింత బలం ఇచ్చింది అని రవీందర్ యాదవ్ అన్నారు.

# గచ్చిబౌలి నేతాజీనగర్‌లో ఘనంగా అయ్యప్ప స్వామి మహాపడి పూజ



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్ కాలనీ శ్రీ భగవతి రేణుక ఎల్లమ్మ నల్ల పోచమ్మ ఆలయ ప్రాంగణంలో అన్నదొరా స్వామి, బసవమ్మ కన్య స్వామి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహాపడి పూజ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ప్రస్తుత కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్, బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, నాయకులు రాగం దయాకర్ యాదవ్, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్.కే. సాయన్న ముదిరాజ్, ఈశ్వరయ్య మారుతి, కాలనీ పెద్దలు, అయ్యప్ప స్వాములు, యువజన నాయకులు, మహిళా భక్తులు పాల్గొన్నారు. భజన బృందం స్వామి నర్సింగ్ రావు ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించగా, స్వామియే శరణమయ్యప్ప నినాదాలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. అనంతరం భోజన ప్రసాదం వితరణ చేసి పూజా కార్యక్రమాన్ని ముగించారు.

# కార్మికుల హక్కుల కోసం సిఐటియు ఎప్పుడు పోరాడుతూనే ఉంటుంది కాటేదాన్ లో ముగిసిన సిఐటియు రంగారెడ్డి జిల్లా 4వ మహా సభ

## సిఐటియు జిల్లా నూతన అధ్యక్షునిగా రుద్రకుమార్

## , కార్యదర్శిగా చంద్రమోహన్ కోశాధికారిగా జి కవిత లు ఎన్నిక




రాజేంద్రనగర్ ( లోకల్ గైడ్): కార్మికుల హక్కుల కోసం సిఐటియు నిరంతరం పోరాడుతూనే ఉంటుందని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూర రమేష్ , ఉపాధ్యక్షులు భూపాల్, ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్లు తెలిపారు. గత రెండు రోజులుగా కాటేదాన్ లో జరుగుతున్న సిఐటియు రంగారెడ్డి జిల్లా 4వ సభలు మంగళవారం విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం కార్మిక వర్గ చైతన్యంతో పనిచేయాలని కోరారు. దేశంలో ఉన్నటువంటి కార్మికుల ప్రజల సంపద మొత్తం బిజెపి ప్రభుత్వం బడా కార్పొరేట్ పెట్టుబడిదారీ సంస్థలకు ధారాధత్తం చేస్తుందని ఆరోపించారు. రోడ్లు బొగ్గు రైల్వే ఓడరేవులు ఎయిర్ ఫోర్స్ ప్రభుత్వ పరిశ్రమలు ఇలా అనేక పరిశ్రమలను ప్రైవేటు పరం చేస్తున్నాయని విమర్శించారు. ఈ కార్మిక వ్యతిరేక విధానాలకు కార్మికులుఎప్పటికప్పుడు చైతన్యం అయ్యి పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చినటువంటి వాగ్దానాల అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కురుమయ్య, జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ తదితర నాయకులు పాల్గొన్నారు.సిఐటియు రంగారెడ్డి జిల్లా నూతన కమిటీని ఎన్నుకోన్నారు. అధ్యక్షునిగా రాజేంద్రనగర్ నియోజకవర్గానికి



చెందిన రుద్రకుమార్, కార్యదర్శిగా చంద్రమోహన్, ఉపాధ్యక్షులుగా ఎస్ రామ్మోహన్ రావు, డి కిషన్. ఎన్. రాజు,డి జగదీష్, మల్లె పాక వీరయ్య , జే.పెంటయ్య సహాయక కార్యదర్శులుగా స్వప్న, అల్లి దేవేందర్, ఎల్లయ్య, సిహెచ్ ఎల్లేష్. మల్లేష్, ఎల్లయ్య తో కమిటీని ఎన్నుకున్నారు.అనంతరం నూతన అధ్యక్షులు రుద్ర కుమార్ మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో జిల్లా అధ్యక్షునిగా నియమించినందుకు సిఐటియు జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజులలో జిల్లాలో కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యల మీద రాజీలేని పోరాటం చేస్తానని ఆయన స్పష్టం చేశారు. రాజేంద్రనగర్ సర్కిల్ ఐదు డివిజన్లో సిఐటియు కన్వీనర్లు భాస్కర్, స్వామి, కాలే రాజు,వెంకటయ్య, చుక్క మోహన్ గండిపేట్ మండలం. శంషాబాద్ మండలం కార్మిక నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ రెండు రోజుల మహాసభల్లో పిఎన్ఎం కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ శాంతియుతంగా ముగిసింది




హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఉప ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 5 గంటలతో ముగిసింది. సాయంత్రం 5 గంటల వరకు మొత్తం 47.16 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించారు. అయితే, సాయంత్రం 6 గంటలలోపు క్యూలైన్లలో ఉన్న వారికి ఓటు వేయడానికి అవకాశం కల్పించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎక్కడా పెద్దగా ఉద్రిక్తతలు చోటుచేసు కోకుండా శాంతియుత వాతావరణంలో ఓటింగ్ ముగిసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.నవంబర్ 14న ఓట్ల లెక్కింపు జరగనుండగా, అదే రోజున ఫలితాలు విడుదల చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలపై అన్ని రాజకీయ పార్టీల దృష్టి కేంద్రీకృతమైంది.

## తెలంగాణ గేయ రచయిత అందెశ్రీ కి ఘననివాళి...




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)తెలంగాణ జానపద కళాకారుల సంఘం,ప్రజా సంఘాలు,మేధావులు,రచయితల ఆధ్వర్యంలో తిలక్ స్టేడియం నుండి కాంట్రా చౌరస్తా వరకు తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత డాక్టర్ అందెశ్రీ క్రొవ్వత్తులతో ర్యాలీ నిర్వహించి కళాకారుల ఆటపాటలతో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు కళాకారులు మాట్లాడుతు తెలంగాణ మలిదశ ఉద్యమంలో అనేక పాటలతో రాష్ట్ర ప్రజలనుంచి ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసిపడేలా ఆయన రచించిన పాటలు తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ మరువలేరని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి హనుమాండ్ల మధుకర్,బెల్లంపల్లి పట్టణ అధ్యకుడు జంజీరాల దినేష్ కుమార్,సీనియర్ కళాకారులుబొంకూరి రామచందర్,మిట్టపల్లి మల్లేష్,తోటపల్లి రాజేష్,జంగిలి బాలకృష్ణ,ఎండి జానీ బాయ్,మినుముల రాయమల్లు,రమాదేవి,బంక రమేష్,పోలు శ్రీనివాస్,ఏల్తూరి శంకర్,డోలి సుకుమార్,గొడిసెల శ్రీహరి,దుబాసి రవి,మిట్టపల్లి ప్రవీణ్,భరత్ రుషి,మిట్టపల్లి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల ద్వారా పంట సేకరణ ప్రక్రియను వేగవంతం చేయండి- జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి .




రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ): కొనుగోలు కేంద్రాల ద్వారా పంట సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కె చంద్రారెడ్డి సూచించారు. మంగళవారంషాద్ నగర్ లో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల నుండి సేకరించిన నిల్వల నాణ్యతను పరిశీలించారు. ఇప్పటివరకు ఎంత పరిమాణంలో వరి, పత్తి కొనుగోలు చేశారనే వివరాలను



అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి కేంద్రంలో సరిపడా గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచాలని, రవాణా పరమైన ఇబ్బందులు తలెత్తకుండా చుడాలని సూచించారు. రైస్ మిల్లులకు ఎన్ని లోడ్ ల లారీలు వెళ్ళాయి, ట్రక్ షీట్లు వెంటవెంటనే తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేస్తున్నారా అని ఆరా తీశారు. ధాన్యం సేకరణ, మిల్లులకు తరలింపు వివరాలతో కూడిన రికార్డులను పరిశీలించారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని అన్నారు. పూర్తి స్థాయిలో ధాన్యం సేకరణ జరిగిన మీదట కొనుగోలు కేంద్రాలను మూసివేసే ముందు ట్రక్ షీట్ లు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. 17 శాతానికి లోబడి తేమ ఉన్న ధాన్యాన్ని రైతులు కేంద్రాలకు తెచ్చిన వెంటనే తూకం జరిపించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనవసర కాలయాపన కాకుండా, రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని అన్నారు. ఫార్మా సిటీ భూముల్లో పండించిన పంటలు ఈ సంవత్సరం మాత్రమే కొనుగోలు చేయడం జరుగుతుంది అని అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి అన్నారు. రాఘవేంద్ర కాటన్ మిల్లును తనిఖీ చేశారు.అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి షాద్ నగర్ తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు.అదనపు కలెక్టర్ వెంట సివిల్ సప్లయ్ అధికారి వనజాత, డిఎంఓ హరీష్, మార్కెటింగ్ శాఖ అధికారి రియాజోద్దీన్, వ్యవసాయ శాఖ అధికారి ఉష, మార్క్ ఫెడ్ డీ.ఎం కేంద్రాల నిర్వాహకులు ఉన్నారు.

## నల్గొండలో శ్రీనిధి స్పెషాలిటీ డయాగ్నోస్టిక్స్,, క్లినిక్ ప్రారంభం




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) నల్గొండ పట్టణం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా శ్రీనిధి స్పెషాలిటీ డయాగ్నొస్టిక్స్ మరియు క్లినిక్ ను నారబోయిన సంజయ్ ప్రారంభించి మాట్లాడారు. ఈ




డయాగ్నోస్టిక్ సెంటర్లో లివర్,, కిడ్నీ, హెచ్ఐవి, టైఫాయిడ్, థైరాయిడ్, మలేరియా, డెంగ్యూ, మొదలకు రక్త పరీక్షలు సాంకేతిక, టెక్నాలజీతో నాణ్యమైన నమ్మకమైన, సరసమైన ధరలకు, నిర్దిష్ట సమయంలో పరీక్షల ఫలితాలు ఇవ్వబడునని ఈ అవకాశాన్ని పట్టణ గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## ఢిల్లీలో జరిగిన ఉగ్రదాడికి నిరసనగా పెద్దపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

### మానవ మనుగడకు టెర్రరిజం పెనుప్రమాదం

### -ఉగ్రవాదంపై ప్రభుత్వం ఉక్కుపాదాన్ని మోపాలి..




ప్రెస్ క్లబ్ పెద్దపల్లి, నవంబర్11: (లోకల్ గైడ్)ఉగ్రవాదం యే రూపంలో ఉన్నా కూకటివేళ్ళతో పెకిలించాల్సిన అవసరం ఉందని పెద్దపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ప్రవీణ్ కుమార్ అభిప్రాయం వ్యక్తం చేశారు. డిల్లీలో ఇస్లామిక్ టెర్రరిస్టులు జరిపిన కారుబాంబు దాడిలో మరణించిన భారతీయులకు ప్రెస్ క్లబ్ ఆద్వర్యంలో కొవ్వొత్తులతో నివాళి కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, మానవ మనుగడకు టెర్రరిజం పెనుప్రమాదమని పేర్కొన్నారు. జాతియావత్తు ఇలాంటి ఘటనలను ఖండిస్తోందని, పోలీసు శాఖ ఎప్పటికప్పుడు అసాంఘీక శక్తులపై కన్నేసి ఉంచుతోందని తెలిపారు. అనంతరం ప్రెస్ క్లబ్ అద్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, పాకిస్తాన్ ప్రేరేపిత టెర్రరిస్టులు జరిపిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదంపై ఉక్కుపాదాన్ని మోపాలని, కేంద్రప్రభుత్వం టెర్రరిస్టులకు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. దేశంలో ఉన్న అంతర్గత ఉగ్రవాదుల ఏరివేతను వేగవంతం చేయాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. భవిశ్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరారు. అంతకుముందు అమరవీరుల స్థూపం నుండి శాంతిర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొల్లూరి గోపాల్, ఉపాధ్యక్షుడు బెజ్జంకి నరేష్, కోశాధికారి ఆరెల్లి మల్లేష్, ముద్దసాని సమ్మయ్య, ప్రసాద్, శిలారపు కిషన్, తిరుపతి యాదవ్, లైశెట్టి రాజు, కళ్యాన్, తిరుపతి, శ్రీనివాస్, మల్లేష్, రేవెళ్ళి తిరుపతి, గుర్రం వంశీ, షకీల్, అంజి, ప్రవీణ్ రెడ్డి, వెంకటేష్, జంగ సంపత్, రాజేందర్, అవునూరి సంపత్, మారుపాక అంజి తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ లో వరల్డ్ ఆక్వా కల్చర్ ఇండియా 2025.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్). హైదరాబాద్ లోని నోవాటెల్ కమిషన్ కన్వెన్షన్ హాల్లో జరిగిన వరల్డ్ ఆక్వా కల్చర్ ఇండియా 2025 కార్యక్రమం నేషనల్ ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డు ఆధ్వర్యంలో



నిర్వహించిన కార్యక్రమానికి విచ్చేసిన మత్స్య మార్కెటింగ్ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ ఎల్వి రమణ ముదిరాజ్ మీడియాతో మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మత్స్యశాఖ తరపున కూడా రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో ఎక్కువ సార్లు నిర్వహించి మత్స్యకారులు మరియు మత్స్యకార వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న లక్షల మందికి ఈ రంగంలో అనుసరించాల్సిన పద్ధతులు,సబ్సిడీ పథకాలు,చేపల వృత్తిపై అవగాహన కల్పించి తగిన సూచనలు,సహకారం అందించినట్లయితే వారి ఆర్థిక అభివృద్ధికి ఎంతో దోహద పడవచ్చునని ప్రభుత్వానికి సూచించారు,చిత్రంలో ప్రభుత్వ మత్స్యశాఖ కమిషనర్ శ్రీమతి నిఖిల ఐఏఎస్, బిజెపి పార్టీ మత్సశాఖ తరపున లోకనబోయిన రమణ ముదిరాజ్, కాంగ్రెస్ ఫిషర్మెన్ రాష్ట్ర అధికార ప్రతినిధి గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్, చీఫ్ ప్రమోటర్ యాదాద్రి భువనగిరి జిల్లా పాశం సంజయ్ బాబు, అడిషనల్ డైరెక్టర్ వి శ్రీనివాస్,డిప్యూటరీ డైరెక్టర్ మురళీకృష్ణ, నల్లగొండ,, యాదాద్రి భువనగిరి జిల్లాల మత్స్యశాఖ అధికారి రాజారాం,సుజాత టెడ్ కో, కనుకుల వెంకటనారాయణ,జినుకల హరిప్రసాద్, మెరుగు వెంకన్న తదితరులు ఉన్నారు, ఇట్టి కార్యక్రమానికి దేశంలోని అన్ని రాష్ట్రాల మత్స్యకారులు విదేశాల నుండి హాజరైన మత్స్యరంగా నిపుణులు ప్రొఫెసర్లు రైతులు, పలువురు పాల్గొన్నారు.

## : ఘనంగా దళిత ఐక్య వేదిక

బిచింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ ఆశీస్సులతో ధర్మాజీగూడెంలో ప్రసాద్ ఫంక్షన్ హాల్ నందు ఈరోజు నిర్వహించినటువంటి దళితుల ఐక్యవేదిక కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా దళితులు పాల్గొన్నారు మండల యస్సి సెల్ అధ్యక్షులు తాడేపల్లి దాసు బాబు అధ్యక్ష్యతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న యస్సి కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు మాట్లాడుతూ గత 2014-2019 ప్రభుత్వంలో మన దళితులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా చిన్న తరహా నుంచి పెద్ద తరహా మొత్తంలో లోన్లు అందేవని కానీ గత ప్రభుత్వంలో జగన్మోసపు రెడ్డి ఉచిత పథకాల నేపథ్యంలో ఆ నిధులన్నీ నిర్వీర్యం చేశారని అలాగే ఎం ఎస్ ఎం ఈ. లోన్లు కూడా దళితులకు అందకుండా చేసిన ఘనత జగన్ మోసపు రెడ్డిదే అని పలికారు అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రీనింగ్ అండ్. బ్యూటీపికేషన్ డవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అండ్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లి శ్రీను మాట్లాడుతూ దళితులందరూ ఏకం కావాలని కూటమి ప్రభుత్వం మన అభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తుందని గత ప్రభుత్వం జగన్ మోసపు రెడ్డి హయాంలో దళితులను చంపి డోర్ డెలివరీ చేస్తేమన కూటమి ప్రభుత్వం ధళితుల సంక్షేమం కోరుతుందని, కూటమి పార్టీకి మాల,మాదిగలు రెండు కళ్ళు అని కొనియాడారు,రానున్న రోజుల్లో దళితులకు మరిన్ని పథకాలను అందజేస్తుందని మాల,మాదిగ తేడా లేకుండా దళితులందరూ అన్నదమ్ములు లాగా కలసి మెలసి ఉండాలనేదే మాన్యశ్రీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమని అందుకు అనుగుణంగానే దళితుల ఐక్యవేదిక ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు యాళ్ళ సుజీవరావు, మహిళా అధ్యక్షురాలు కొత్తూరీ నాగమణి,ఎంపీటీసీ సభ్యులు ఉప్పె శోభ రాజ్యం,దళిత గౌరవ అధ్యక్షులు తొమ్మాంద్రు మధు (మల్లయ్య) ఏరియా ఆసుపత్రి డైరెక్టర్ కొండ్రు దేవా, ఏఎంసి.డైరెక్టర్ డోలా విజయ్,మమ్ముడూరి మహంకాళి,బిజెపి శ్రీకాకొల్లు వెంకట నాగేశ్వరావు,పొదిల సౌరి,డాక్టర్ యేసుపాదం, మండల అధ్యక్షులు నందిపాము నాగేశ్వరావు, కృష్ణ,టోకూరి యేబు,మెరుగు సుందరం మాకే సంగీత,మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిమిత్తం విచ్చేసిన ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్

)ఏలూరు జిల్లాలో ఈరోజు పలు అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం విచ్చేసిన ఏలూరు జిల్లా ఇంచార్జీ మంత్రి వర్యులు, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మాత్యులు గౌరవనీయులు శ్రీ నాదెండ్ల మనోహర్ కి ఏలూరు ఆశ్రం బైపాస్ వద్ద ఘన స్వాగతం పలికిన ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ రెడ్డి అప్పల నాయుడు.

## ఉంగుటూరు మండలం నారాయణపురంలో పంట నష్టాలను పరిశీలించిన కేంద్ర బృందం

### జిల్లాలో పంట నష్టాలను కేంద్ర బృందానికి వివరించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

ఏలూరు జిల్లాలో మొంథా తుఫాన్ నష్టాల పరిశీలనకు కేంద్ర ప్రభుత్వం నియమించిన పరిశీలన బృందం సోమవారం ఉంగుటూరు మండలం నారాయణపురం చేరుకుని ముందుగా గొట్టుముక్కల సత్యనారాయణరాజు పొలంలో దెబ్బతిన్న వరి పంటను పరిశీలించింది. పంట నష్టాలను గురించి అక్కడకు చేరుకున్న రైతులను బృందం సభ్యులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా యంత్రాంగం తుఫాన్ నష్టాలు, అనంతరం చేపట్టిన పునరుద్ధరణ పనులు, తుఫాను బాధితులకు ఏర్పాటుచేసిన పునరావాస కార్యక్రమాలపై ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను బృందం సభ్యులు పరిశీలించారు. తేమ శాతం కొలిచే యంత్రం ద్వారా దెబ్బతిన్న వరి పంట తేమ శాతం కొలువగా 23. 6 శాతంగా తేలింది. దెబ్బతిన్న వరిదుబ్బులను, పాడైన మినుము పంటలు, అరటి, ఉద్యాన పంటలను బృందం సభ్యులు పరిశీలించి వాటి వివరాలను నమోదు చేసుకున్నారు. జిల్లాలో మొంథా తుఫాన్ కారణంగా వ్యవసాయం, అనుబంధ రంగాలకు, గృహాలు, విద్యుత్, రోడ్లు, ఇతర నష్టాలను కేంద్ర బృందానికి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వివరించారు. కేంద్ర బృందంతో పాటు వ్యవసాయ శాఖ కమీషనర్ ఢిల్లీరావు, ప్రభృతులు ఉన్నారు. అనంతరం కేంద్ర బృందం తూర్పు గోదావరి జిల్లా బయలుదేరి వెళ్ళింది. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. జె. అభిషేక్ గౌడ, ఏలూరు ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా, ఉద్యానవనాల అధికారి షాజా నాయక్, తహసీల్దార్ పూర్ణారావు, ఎంపిపి ఘంటా శ్రీలక్ష్మి, సర్పంచ్ టి. అలకానంద, ఎంపిటిసి మహాలక్ష్మి, ప్రభృతులు పాల్గొన్నారు.కేంద్ర పరిశీలన బృందంలో కేంద్ర వ్యవసాయ శాఖ మరియు రైతు సంక్షేమ శాఖ డైరెక్టర్ డా. కె. పొనుసామి, సెంట్రల్ వాటర్ కమిషన్ డైరెక్టర్ శ్రీనివాసు బాలి, కేంద్ర విద్యుత్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్ ఆర్తీ సింగ్, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మనోజ్ కుమార్ మీనా లు సభ్యులుగా ఉన్నారు. ముందుగా కేంద్ర బృందం సభ్యులకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు.

## ఎడ్లపాడు మండలం, చంగిస్కన్ పేట పంచాయతీలో గల గురుకుల పాఠశాల ను సందర్శించిన జనసేన పార్టీ సమన్వయకర్త తోట రాజా రమేష్

గురుకుల పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులను కలిసి , అక్కడ ఉన్నటువంటి స్థితిగతులను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని తరగతి గదులను, బాత్రూం లను, వసతి గృహాలను, సైన్స్ ల్యాబ్ ను , వంట గదులను, మంచినీటి సదుపాయాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించి విద్యార్థులతో చర్చించారు.ఈ సందర్భంగా విద్యార్థులు రాజా రమేష్ తో గత ప్రభుత్వం లో కన్నా ఇప్పుడు వసతులు మెరుగుపడ్డాయని విద్యార్థులు తమకు తెలియజేశారు అని అన్నారు. గత ప్రభుత్వంలో విద్యార్థులు కనీస సదుపాయాలు లేక ఎన్నో అవస్థలు పడేవారని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు గారి నేతృత్వంలో గురుకుల పాఠశాలలు అభివృద్ధి చెందాయని అన్నారు. విద్యార్థుల అవసరాల కోసం మరికొన్ని వసతులు కల్పించాలని ప్రిన్సిపల్ కోరగా వాటిని స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గారు దృష్టికి తీసుకువెళ్లి ఇంకా మెరుగైన వసతులు కల్పించి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో షేక్ సుభాని, రామారావు, హనుమంతరావు, నాని, వీరాంజి, షేక్ మునీర్ హసన్, ఆముదాల లీల కిషోర్ (మార్కెటింగ్ యాడ్ డైరెక్టర్), సాంబ, అచ్చుకోల వెంకటప్పయ్య, సాంబశివరావు, ముద్ద యోబు, రమణయ్య, . శ్రీను, వెంకటస్వామి, కొండలు వీర మహిళలు పరమేశ్వరి, ప్రసన్న లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## మార్టిన్ లూథర్ 542 పుట్టినరోజు ఘనంగా జరిగిన వేడుకలు

పుట్టిన తేదీ: నవంబర్ 10, 1483పుట్టిన ప్రదేశం: ఐస్లెబెన్, జర్మనీపుట్టినరోజు సంబరాలు: ప్రతి సంవత్సరం నవంబర్ 10న ఆయన పుట్టినరోజు జరుపుకుంటారు. మార్టిన్ లూథర్ ఒక జర్మన్ వేదాంతవేత్త మరియు ప్రొటెస్టంట్ సంస్కరణకు మూల వ్యక్తి. ఆయన మతపరమైన సంస్కరణలకు చేసిన కృషికి ప్రసిద్ధి చెందారు.భారత దేశంలోనే పబ్లిక్ ప్లేస్ లో రెవ.నల్లపు.మరియదాసు గారిచే చిలకలూరిపేటలో లూథర్ 542సం? పుట్టినరోజు పండుగ సందర్భంగా ఏర్పాటుచేసిన రెవ.డా?మార్టిన్ లుథర్ విగ్రహం దగ్గర 542వ పుట్టినరోజు దినోత్సవం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా వెస్ట్ గుంటూరు సినడ్ నాయకలు గౌ?శ్రీ. గొట్టిముక్కల ఐజయ్య బాబు గారు పాల్గొని సందేశం మిచ్చారు - కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆయనను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో రెవ కె. ఏసురత్నం, రెవ. బి. దేవ కుమార్ రెవ డేవిడ్ సుధీర్, రెవ. బి. మోహన్ రావు. రెవ.జి. రాజశేఖర్ , రెవ. డి. కిరణ్, రెవ. జి. అనంత్, రెవ. జి. మేరి బాబుపాస్టర్ అనిల్, పాస్టర్ అరుణ్, పాస్టర్. జయప్రకాష్, ప్లాస్టర్.టి. రత్న కుమార్ , పాస్టర్.పి. మోజెస్లాయర్లు : లాయర్. చిట్టి బాబు, లాయర్. వెంకయ్య , ఎస్సీ సెల్ నాయకులు ఎం. గణేష్ . జి. అంజిబాబు, కె. రవింద్ర , మాజీ ఎంపీటీసీ పి. కరుణాకర్, డెలిగేట్స్ కె. పిచ్చయ్య, టి. సంసోను, ఎన్ ఏసు రాజు, పి. అనిల్ యుపిఎఫ్ ప్రసిడెంట్ పాస్టర్ కొటేశ్వర రావు , రాగన్నపాలెం సంఘపెద్దలు: కారుమంచి. రవీంద్ర నాథ్, సుదర్శనం పెద్ద వెంకయ్య, జమ్మలమడుగు. బాలకోటి, మోలతోటి. రాజారావు, రాయి. యోహాను తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## పరిశ్రమలు స్థాపించి, ఉద్యోగ, ఉపాధి కల్పిస్తాం.. ఎమ్మెల్యే అమిలినేని

కనిగిరి నుంచి ముఖ్యమంత్రి చేతుల మీదుగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గాలి మరలు, సోలార్ ప్రాజెక్టులకు శంకుస్థాపన800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో 8000 కోట్ల రూపాయలతో గాలిమరల పరిశ్రమలు స్థాపనఎకొరన్ సంస్థ ఆధ్వర్యంలో దేశ్ రాజ్ సోలార్ ఎనర్జీ ప్రయివేట్ లిమిటెడ్, ఓ2 పవర్ ఎస్జీ ప్రయివేట్ లిమిటెడ్, బ్రెయిట్ ఫ్యూచర్ కంపెనీలు కంబదూరు, శెట్టూరు మండలాల్లో పెట్టుబడులుగత ఐదేళ్లు ఒక్క పరిశ్రమ కూడా ఏర్పాటు చేయలేదు.పెట్టుబడులు పెట్టె వారిని బెదిరించి ఇబ్బందులు పెట్టారు.తిమ్మసముద్రం ఎమ్ ఎస్ ఎమ్ ఈ పార్కు అభివృద్ధి చేస్తాం.ఇప్పటికే పలు పరిశ్రమలు అక్కడ ఏర్పాటు చేయబోతున్నారు. బీటీపీ కాలువ కూడా పూర్తి చేసి నీళ్లు ఇస్తాంరాష్ట్ర వ్యాప్తంగా 87 చోట్ల ఈ ఒక్క రోజే పలు పరిశ్రమలకు శంకుస్థాపనలు, ప్రారంభాలు, మరికొన్ని చోట్ల ఎమ్ ఎస్ ఎమ్ ఈ పార్కుల ఏర్పాటును కనిగిరి నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారు.మన కళ్యాణదుర్గం పట్టణంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, స్థానిక టీడీపీ నాయకులు, ఎకొరన్, ఓ2 పవర్ ఎస్జీ ప్రయివేట్ లిమిటెడ్, దేశ్ రాజ్ సోలార్ ఎనర్జీ ప్రయివేట్ లిమిటెడ్, బ్రెయిట్ ఫ్యూచర్ కంపెనీ ప్రతినిధులతో కలసి 800 మిగవాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో 8000 కోట్ల పెట్టుబడులతో ప్రారంభం కాబోతున్న గాలిమరల ప్రాజెక్టుకు శకుస్థాపన చేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ దేశంలో మన రాష్ట్రం పెట్టుబడులకు స్వర్గదామంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ తయారు చేశారని వారి చొరవతోనే నేడు లక్షల కోట్లు పెట్టుబడులు వస్తున్నాయన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని తిమ్మసముద్రంలో ఎమ్ ఎస్ ఎమ్ ఈ పార్కు అభివృద్ధికి అక్కడ మౌళిక వసతుల కల్పనకు కూడా నిధులు వచ్చాయని, పలు పరిశ్రమలు కూడా అక్కడ ఏర్పాటు కాబోతున్నాయని తెలిపారు.నియోజకవర్గంలోని కంబదూరు, శెట్టూరు మండలాల్లో ఎకొరన్ సంస్థ ఆధ్వర్యంలో మూడు కంపెనీలు గాలిమరల ఏర్పాటుకు ముందుకు వచ్చాయని అవి కూడా 2027 జనవరి నాటికి పూర్తయ్యేలా ప్రణాళికలతో ముందుకు వచ్చారని ఇక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి పరిశ్రమల ఏర్పాటుకు అధికారులు పనిచేస్తారని అన్నారు. అలాగే బీటీపీ కాలువ పనులను కూడా లోకేష్ బాబు తెలుగుదేశం ప్రభుత్వమే పూర్తి చేస్తుందని కనకదాస జయంతి వేడుకల్లో చెప్పారని త్వరలోనే పూర్తి చేసి నీళ్లు తీసుకువచ్చి ఏ ప్రాంతాన్ని కృష్ణా జలాలతో సస్యశ్యామలం చేస్తామని అన్నారు.

## మీ సామజిక సేవలు మీడియాలో నేను చూస్తూనే ఉన్నా అంటూ కర్ణాటక సి.ఐ.డి శాఖ ఐపీఎస్ సైదులు ప్రశంసలు

:కళ్యాణదుర్గం నియోజకవర్గం లో అన్నార్థులకు మీరందిస్తున్న సేవలు అమోఘంమీ సేవలు మరింత మందికి చేరువ కావాలికర్ణాటక లో ప్రశంసలందుకున్న ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్మాస్టారు.మీ సామాజిక సేవలు మీడియాలో నేను చూస్తూనే ఉన్నాను అంటూ కర్ణాటక సి.ఐ.డి సైదులు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ సేవలను కొనియాడారు.మంగళవారం బెంగళూరులోని సి.ఐ.డి కార్యాలయంలో ఐ.పీ.ఎస్ సైదులు ని ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దేనాయక్ , వైస్ చైర్మన్ సురేష్ కుమార్ లు మర్యాద పూర్వకంగా కలిశారు. బద్దే నాయక్ తో మాట్లాడుతూ.ఏమి బద్దే నాయక్ మాస్టారు ఎలా ఉన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం లో ఎంతో మంది అన్నార్థులకు సేవలందిస్తున్న తీరు చాలా అమోఘం అన్నారు. మాస్టారు ఉద్యోగం చేస్తూనే ఇంత పెద్ద గొప్ప మనసు ఎలా వచ్చిందంటూ ప్రశంసించారు. మీరు చేస్తున్న సేవలు చూస్తున్నానని మీకు నా సహకారం అందించాలనే నేను మిమ్మల్ని ఇక్కడకు పిలిపించా అన్నారు. తనకు వచ్చే జీతంలో కొంత వరకు నేను సైతం ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ కు సాయం చేసి మీ సేవల్లో భాగస్వాములు అవుతామని తెలిపారు. ఈ సందర్భంగా మాస్టారు బద్దే నాయక్ మాట్లాడుతూ.మీలాంటి మంచి మనసున్న ఉన్నతమైన వారి స్ఫూర్తి తో సేవా

# ఢిల్లీ పేలుళ్ల వెనుక ఉన్నవారిని చట్టం ముందు నిలబెడతాం : మోడీ



థింపు (భూటాన్) : సోమవారం ఢిల్లీలో జరిగిన ఘోరమైన కారు పేలుడు వెనుక ఉన్నవారిని చట్టం ముందు నిలబెట్టి శిక్షిస్తామని మంగళవారం మోడీ ప్రతిజ్ఞ చేశారు. ఈ ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని మోడీ అన్నారు. రెండురోజుల పర్యటనలో భాగంగా మంగళవారం ప్రధాని మోడీ భూటాన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ ఆయన మాట్లాడుతూ.. 'ఈరోజు, ఇక్కడికి నేను చాలా బరువైన హృదయంతో వచ్చాను. నిన్న సాయంత్రం ఢిల్లీలో జరిగిన దారుణ సంఘటన అందరినీ తీవ్ర బాధకు గురిచేసింది. బాధిత కుటుంబాల బాధ నేను అర్థం చేసుకోగలను. బాధిత కుటుంబాల పట్ల యావత్ దేశం నిలుస్తుంది. నిన్న రాత్రి ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్న ఏజెన్సీలతో నేను సంప్రదించాను. దర్యాప్తు సంస్థలు ఈ కుట్రను ఛేదిస్తాయి. దీని వెనుక ఉన్న కుట్రదారులను వదిలిపెట్టబోము. బాధ్యులందరినీ చట్టం ముందు నిలబెడతాము' అని ఆయన అన్నారు. కాగా, ఢిల్లీ పేలుడు ఘటనపై కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పందించారు. దర్యాప్తు సంస్థలు ఈ ఘటనపై చాలా వేగంగా, క్షుణ్ణంగా దర్యాప్తు చేస్తున్నాయి. ఈ ఘటనకు బాధ్యులైన వారిని వదిలిపెట్టము. దర్యాప్తుకు సంబంధించిన సమాచారాన్ని త్వరలో బహిరంగంగా వెల్లడిస్తాము అని ఆయన అన్నారు. మృతుల పట్ల ఆయన తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# ఢిల్లీలో పూర్తిగా క్షీణించిన గాలి నాణ్యతలు



న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో గాలి నాణ్యతలు పూర్తిగా క్షీణించాయి. సోమవారం 362గా ఉన్న ఎక్యూఐ స్థాయిలు మంగళవారం ఉదయానికి 425గా నమోదైంది. గాలి ణ్యాతలు క్షీణించడంతో కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ (సిఎక్యూఎం) మంగళవారం దేశ రాజధాని ప్రాంతం అంతటా గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (జిఆర్‌ఎపి) కింద స్టేజ్ 3 నిబంధనల్ని కమిషన్ అమలు చేసింది. గాలి నాణ్యతా స్థాయిలను తీవ్ర కేటగిరీగా వర్గీకరించింది. కాగా, గ్రాప్ 3 నిబంధనల్లో భాగంగా పెట్రోల్, డీజిల్ వాహనాలతో పాటు, నాలుగుచక్రాల వాహనాల రాకపోకల్ని నిలిపివేసింది. నిర్మాణ పనులను నిషేధించింది. 5వ తరగతి పిల్లలకు ఆన్‌లైన్ క్లాసు నిర్వహించాలని కమిషన్ సూచించింది. ఢిల్లీతోపాటు గురుగ్రామ్, ఫరీదాబాద్, ఘజియాబాద్, గౌతమ్ బుద్ధనగర్‌లో ఈ నిబంధనలు అమల్లోకి వచ్చాయి.

# ప్రపంచకప్ విజేత రిచాకు చారిత్రక గౌరవం



పశ్చిమ బెంగాల్ : 2025 మహిళల వన్డే ప్రపంచకప్‌లో టీమిండియాకు ఛాంపియన్ టైటిల్ అందించిన స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ రిచా ఘోష్‌కు చారిత్రక గౌరవం దక్కింది. ఆమె సొంత ఊరు సిలిగురిలో రిచా పేరుతో క్రికెట్ స్టేడియం నిర్మించనున్నట్లు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటించారు. నవంబర్ 10న కోల్‌కతాలో జరిగిన సన్మాన కార్యక్రమంలో మమతా ఈ సంతోషకర వార్తను వెల్లడించారు. ఈ వేడుకకు భారత క్రికెట్ దిగ్గజాలు సౌరవ్ గంగూలీ, ఝులన్ గోస్వామి హాజరై రిచాకు అభినందనలు తెలిపారు. రిచా ఘోష్ పశ్చిమ బెంగాల్ నుంచి ప్రపంచకప్ గెలిచిన తొలి మహిళా క్రికెటర్‌గా చరిత్ర సలష్టించింది. ఆమె అసాధారణ ప్రదర్శనకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం రూ.34 లక్షల నగదు బహుమతితో పాటు "బంగ భూషణ్" బిరుదును ప్రకటించింది. అదనంగా, రిచాకు రాష్ట్ర పోలీసు శాఖలో డీఎస్పీ హోదాను కూడా కేటాయించారు. పశ్చిమ బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ కూడా ఆమెను ఘనంగా సత్కరించింది. రిచాకు గోల్డెన్ బ్యాట్, గోల్డెన్ బాల్, విలువైన బంగారు గొలుసును బహూకరించింది. ఫైనల్లో దక్షిణాఫ్రికాపై భారత్ విజయంలో రిచా కీలక పాత్ర పోషించింది. 24 బంతుల్లో 34 పరుగులు చేసి జట్టును భారీ స్కోర్ దిశగా నడిపించింది. సెమీఫైనల్లో ఆస్ట్రేలియాపై 16 బంతుల్లో 26 పరుగులు, లీగ్ మ్యాచ్‌లో సౌతాఫ్రికాపై 94 పరుగులతో రిచా ప్రదర్శన అంతా టోర్నీ ఆకర్షణగా నిలిచింది. మొత్తం 8 ఇన్నింగ్స్‌ల్లో ఆమె 133.52 స్ట్రయిక్‌రేట్‌తో 235 పరుగులు సాధించి, టోర్నీ టాప్ సిక్స్ హిట్టర్‌గా (12 సిక్సర్లు) నిలిచింది. భారత్ నవంబర్ 2న ఫైనల్లో దక్షిణాఫ్రికాను 52 పరుగుల తేడాతో ఓడించి మహిళల వన్డే ప్రపంచకప్‌ను తొలిసారిగా కైవసం చేసుకుంది.

# అందెశ్రీ అంతిమయాత్ర

## - పాడె మోసిన సిఎం రేవంత్



హైదరాబాద్ : ప్రముఖ కవి, రచయిత అందె శ్రీ అంతిమ యాత్ర మంగళవారం కొనసాగింది. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఘట్ కేసర్ లో ప్రభుత్వ లాంఛనాలతో జరుగుతున్న ఈ అంత్యక్రియల్లో సిఎం రేవంత్ పాల్గొని అందె శ్రీ పాడెను మోశారు. ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. అందె శ్రీ అమర్ రహే అంటూ రేవంత్ నినదించారు. దీనికి ముందుగా అందె శ్రీ అంతిమ యాత్ర తార్నాక, ఉప్పల్ మీదుగా ఘట్ కేసర్ లోని ఎన్‌ఎఫ్ సీ నగర్ కు వరకు జరిగింది. అభిమానులు, ప్రముఖులు, కళాకారులు కన్నీటి వీడ్కోలు పలికేందుకు భారీగా తరలివచ్చారు. 500 మంది కళాకారులు ఆటపాటలతో అందె శ్రీ అంతిమ యాత్రలోపాల్గొన్నారు. యాత్ర సాగుతున్నంతసేపు కళాకారులు ఆడిపాడారు. అమర్ రహే అందె శ్రీ అంటూ నినాదాలు చేశారు. ఈ అంతిమ యాత్రలో సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. కళాకారుడిగా.. తెలంగాణ రాష్ట్ర గేయ రచయితగా ఉన్న అందెశ్రీకి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలను నిర్వహించారు.

# బతుకును గానం చేసిన కవి



'మాయమై పోతున్నడమ్మా మనిషి'... అని మనిషి కోసం వెతుకులాడినా 'కొమ్మ చెక్కితే బొమ్మరా అది కొలిచి మొక్కితే అమ్మరా'... అని ప్రకృతిని ఆరాధించినా 'జయజయహే తెలంగాణ' అని తెలంగాణ తల్లికి జ్యోతలు అర్పించినా అందెశ్రీకే సాధ్యం. జనజీవన గాథలను పాటగా మలచిన అమర కవి అందెశ్రీకి నివాళి... పాటల మాగాణంగా వాసికెక్కిన తెలంగాణలో ఒక దిక్కార గొంతుక అందెశ్రీ. అక్షరాలు రాని దశ నుండి ఒక రాష్ట్రానికి రాష్ట్రగీతం అందించే దశకు ఎదిగిన కవి ఆయన. తెలంగాణ నేలన వందలాదిమంది పాటకవులు ఉన్నారు. అందరూ తమ తమ సృజనస్థాయుల్లో కృషి చేశారు. కాని వారిలో అందెశ్రీ తనదైన శైలితో కోట్లాది హృదయాలను గెలుచుకున్నాడు. చదవడం, రాయడం రాకముందే పాటలు అల్లి పాడడం మొదలు పెట్టిన ఆయనది జానపదుల శైలి. ఆ శైలినే మొదట కొనసాగించాడు. తర్వాత తనకు తెలిసిన జీవితాన్ని పాటల్లోకి ఒంపుతూ వెళ్లాడు. అట్లా ఆయన పాటల నిండా తనదైన ముద్ర పరుచుకుని ఉంది. అందెశ్రీ పాటల్లో సామాజిక సమస్యల మీద రాసిన పాటలది సగపాలు. తెలంగాణ ఉద్యమం మీద రాసిన పాటలది సగపాలు. సామాజిక సమస్యల మీద అందెశ్రీ రచించిన పాటల్లో పల్లెతనం ఆవహించుకుని ఉంటుంది. పల్లె బతుకును పాటగా అల్లడం ద్వారా ఆయన ఈ మట్టి మీద, మనుషుల మీద తనకున్న ఎడతెగని ప్రేమ, మమకారాన్ని అక్షరాల్లో చూపిస్తాడు. పూర్వ వరంగల్ జిల్లా మద్దూరు మండలం రేబర్తిలో జన్మించిన అందెశ్రీకి పల్లెను పట్టుకోవడంలో తనదైన దృష్టి ఉంది. తెలంగాణ పల్లెల్లో ఉండే మానవ సంబంధాలను అర్థం చేసుకుని తనకున్న దళిత జీవిత అస్తిత్వం నుండి వాటిని పాటలుగా మలిచాడు. తాను రాసిన 'సూడా సక్కాని తల్లి, సుక్కల్లో జాబిల్లి' పాటలో పల్లెల్లో కులవృత్తుల భాగస్వామ్యాన్ని గానం చేశాడు. సబ్బండ కులాలు ఎట్లా గ్రామ స్వరాజ్యంలో పాలుపంచుకుంటాయో వర్ణించాడు. చేతివృత్తులకు శిరస్సు వంచి నమస్కరించాడు. అలాంటి చేతి వృత్తులు గ్లోబలైజేషన్ నేపథ్యంలో విధ్వంసానికి గురైనప్పుడు ఆయనే 'కొమ్మ చెక్కితే బొమ్మరా...అది కొలిచి మొక్కితే అమ్మరా...' అంటూ ధిక్కారాన్ని పలికించాడు. అంతర్జాతీయ కుట్రలను ఎండగట్టాడు.

**'భాష మీద దాడి చేసిరి**
**బతుకు మీద దాడి చేసిరి**
**తరతరాలుగా భరతజాతిని బహువిధాలుగ బాధపెడితిరి**
**ఎవరి నమ్మకాలు వారివి**
**ఎక్కిరించే హక్కులెకడివి?**
**అగ్గికి చెదలెట్ల పడుతది?**

నిగ్గదీసి అడుగుతున్నా'అంటూ నిలదీశాడు. తెలంగాణ గ్రామాల్లో ఉండే వెనుకబడిన కులాల జీవనం మీద కూడా అందెశ్రీ పాటలు రాశాడు.

**'తలమీద సుట్టా బట్టా**
**ఆ పైనా పండ్లా తట్టా**
**పండ్లు పండ్లోయని**
**పల్లెంత తిరుగుకుంటూ**

బజార్ల కూసోనమ్మిబతుకెళ్ల దీసుకున్నా'అంటూ 'తెనుగోల్ల ఎల్లమ్మ' బతుకును పాటల్లో అద్భుతంగా చిత్రించాడు అందెశ్రీ.

ఇక మాదిగల సాంస్కృతిక జీవనంలో భాగమైన డప్పు పాత్రను అత్యద్భుతంగా వర్ణించాడు.

**'మాదిగయ్యల మేథ నుండి**
**పురుడు పోసుకున్నది**
**మానవ జాతులను ఎపుడూ మేలు**

కొలుపుతుంటది' అంటూ డప్పు ఇప్పటికీ గ్రామాల్లో పోషించే పాత్రను గొప్పగా ఆవిష్కరించాడు. డప్పు మీద అందెశ్రీ రాసిన ఈ పాట అత్యంత తాత్విక గాఢతను కలిగి ఉంది. 'ఊరిలో ఏ సావుకైనా ముందే ఉంటానంటది... ఏడుపెందుకు లోకమందున ఎవరు బతుకుతరంటది' అంటాడాయన ఆ పాటలో తెలంగాణ ఉద్యమంలో అందెశ్రీ రాసిన ఏ పాటకు ఆ పాటే ప్రత్యేకమైంది. 'సూడు తెలంగాణ సుక్కనీరు లేనిదానా'అంటూ తెలంగాణ అరవయేండ్ల దు:ఖానికి గొంతుకను ఇచ్చి మోసినవాడు అందెశ్రీ. అలాగే ఉద్యమ కాలంలో 'జై బోలో తెలంగాణ...' అంటూ తాను రాసిన పాట తెలంగాణ ప్రజానీకాన్ని ఉర్రూత లూగించింది. అందెశ్రీ రాసిన తెలంగాణ పాటల్లో తలమానికమైంది 'జయజయహే తెలంగాణ...' పాట. ఈ పాట తెలంగాణ ఉద్యమ కాలంలోనే ప్రజలే దీనిని రాష్ట్ర గీతంగా భావించారు. స్కూళ్లు, ఆఫీసుల్లో ఈ పాటను పాడుకుని దినచర్యను ప్రారంభించారు. అట్లా తెలంగాణ వచ్చిన పదేళ్ల తరువాత అధికారికంగా ఇదే గీతాన్ని రాష్ట్ర గీతంగా తెలంగాణ సర్కార్ ప్రకటించింది. ఈ పాట నుండి తెలం గాణ ఆత్మగౌరవాన్ని ఎలుగెత్తి చాటాడు అందెశ్రీ. ముఖ్యంగా ఇందులో వాడిన భాష పండిత భాష. బాగా చదువుకున్న పండితుల కంటే తాను ఏ మాత్రం తక్కువకాదని నిరూపించుకునేలా ఈ పాటలో పద ప్రయోగాలు చేశాడు. అటు పల్లె పాటలైనా, ఇటు పండిత పాటలైన మెప్పించి, ఒప్పించగలిగే శక్తి ఆయన పాటలకే ఉందంటే అతిశయోక్తి కాదు. అందెశ్రీ రచించిన పాటల్లో ఎక్కువగా పాపులర్ అయిన పాటల్లో ఒకటి 'మాయమై పోతున్నడమ్మా... మనిషన్నవాడు' పాట. ఈ పాటలో అందెశ్రీ ఆధునిక కాలంలో మృగ్యమై పోతున్న మానవ విలువల మీద ఒక హెచ్చరిక లాంటి స్వరాన్ని వినిపించాడు. తాను జీవించిన కాలాన్ని పాటతో వెలిగించిన ఈ పాటల ప్రజాకవి, ధిక్కారమే తన చిరునామాగా జీవించాడు. పాట ఉన్నంత కాలం అందెశ్రీకి మరణం లేదు.

# కేరళ ఎన్‌బీఎఫ్‌సీలా మజాకా..

**పుత్తడి నిల్వల్లో యూకేను మించిపోయాయి**
**ఈ సంస్థల వద్ద 381 టన్నుల పసిడి నిల్వలు..**
**ఇవి ఒక దేశమైతే ప్రపంచంలో 16వ స్థానంలో**
**వెనుకంజలో స్పెయిన్,**
**ఆస్ట్రియా,బ్రెజిల్, ఆస్ట్రేలియా**



స్పెషల్ డెస్క్: ఒక్కో కుటుంబంలో ఎంత బంగారం ఉంటుంది. సామాన్యుల దగ్గరైతే తులాల్లో ఉంటుంది. సంపన్నులైతే కిలోల్లో. మరి మన కేరళలోని నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీల (ఎన్‌బీఎఫ్‌సీ) వద్ద ఉన్న పసిడి ఎంతో తెలుసా? జస్ట్ 381 టన్నులు. ఈ కంపెనీలన్నీ ఒక దేశమైతే.. నిల్వల పరంగా ఈ దేశం ప్రపంచంలో 16వ స్థానంలో ఉండేదంటే ఆశ్చర్యంవేయక మానదు. అనేక యూరోపియన్ దేశాల కంటే ఈ నిల్వలు అధికంగా ఉండడం విశేషం. విదేశీ మారక ద్రవ్య ఆస్తులలో భాగంగా ప్రపంచవ్యాప్తంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) వంటి కేంద్ర బ్యాంకులు బంగారాన్ని టన్నుల కొద్దీ కొనుగోలు చేసి అట్టిపెట్టుకుంటాయి. అయితే కేంద్ర బ్యాంకులు కలిగి ఉన్న పసిడి నిల్వల పరిమాణంలో అంతర్జాతీయంగా భారత్ 7వ స్థానంలో ఉంది. 2025 సెప్టెంబర్ నాటికి ఆర్‌బీఐ వద్ద 880.18 టన్నుల పుత్తడి ఉంది. కేరళకు చెందిన నాన్%-%బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీల వద్ద కస్టమర్లు తాకట్టు పెట్టిన బంగారం ఏకంగా 381 టన్నులకు చేరుకుంది. అంటే ఆర్‌బీఐ వద్ద పోగైన పసిడిలో 43.28% అన్నమాట. ప్రపంచంలో బంగారం వినియోగంలో అతిపెద్ద కస్టమర్‌గా భారత్ నిలిచింది. భారతీయుల వద్ద 25,000 టన్నుల పైచిలుకు పసిడి ఉన్నట్టు నివేదికలు చెబుతున్నాయి. ఇక దేశీయ రుణ మార్కెట్‌లో 2,950%-%3,350 టన్నుల పుత్తడి పూచీకత్తుగా ఖజానాలలో దాచినట్టు అంచనా.

## వెనుకంజలో పెద్ద దేశాలు

కేరళకు చెందిన నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియర్లు ఒక దేశమైతే.. పోర్చుగల్‌తో అమీతుమీ తేల్చుకునే స్థాయిలో పోటీపడేది. 382.66 టన్నులతో పోర్చుగల్ 15వ స్థానంలో ఉంది. అంతేకాదు అనేక యూరోపియన్ దేశాల అధికారిక నిల్వలను కేరళ ఎన్‌బీఎఫ్‌సీలు మించిపోవడం విశేషం. ఈ గోల్డ్ లోన్ కంపెనీల వారీగా చూస్తే ముత్తూట్ ఫైనాన్స్ 208 టన్నుల నిల్వలతో అప్రతిహతంగా అగ్రస్థానంలో కొనసాగుతోంది. కేరళ స్టేట్ ఫైనాన్షియల్ ఎంటర్‌ప్రైజెస్ (కేఎస్‌ఎఫ్‌ఈ) 67.22 టన్నులు, మణప్పురం ఫైనాన్స్ 56.4, ముత్తూట్ ఫిన్‌కార్ప్ 43.69, ఇండెల్ మనీ వద్ద సుమారు 6 టన్నుల పుత్తడి ఉంది. ఈ సంస్థల వద్ద ఉన్న మొత్తం నిల్వలు 381 టన్నులు దాటిపోయాయి. అయితే యూకే 310.29, స్పెయిన్ 281.58, ఆస్ట్రియా వద్ద 279.99 టన్నులు ఉంది. బ్రెజిల్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా సైతం కేరళ ఎన్‌బీఎఫ్‌సీల కంటే వెనుకంజలోనే ఉన్నాయి. బంగారం పొదుపు సాధనమేకాదు హోదాకు చిహ్నం. అవసరానికి ఆదుకునే ఆపన్నహస్తం. అందుకే భారత్‌లో బంగారు రుణాల వ్యాపారం దశాబ్దాలుగా ఆర్థికంగా శక్తివంతంగా మారింది. తృతీయ, ఆ తర్వాతి స్థాయి నగరాలు, చిన్నపట్టణాలు, పల్లెల్లో బంగారు రుణాలే తక్షణ అవసరాలకు మొదటి ప్రాధాన్యత. వ్యాపారం, పిల్లల చదువుకయ్యే ఫీజులు, ఇంటి అవసరాలు, అత్యవసరాలు.. కారణం ఏదైనా తొలుత గుర్తొచ్చేది ఇంట్లో ఉన్న బంగారమే. 24 క్యారెట్ల పసిడి ధర 10 గ్రాములకు రూ.1.24 లక్షలు దాటింది. పుత్తడి ఈ స్థాయిలో ప్రియం కావడంతో బంగారం మరింత ఆకర్షణీయంగా మారింది. గ్రాముకు రూపాయి లభ్యత పెరిగింది. ప్రజలు తమ ఆభరణాలను తాకట్టు పెడుతుండటంతో మార్కెట్లోకి మరింత బంగారం వస్తోంది. ద్రవ్య కొరత రుణగ్రహీతలను బంగారం ఆధారిత క్రెడిట్ కోసం మళ్లేలా చేస్తోంది. కంపెనీలు కస్టమర్ల నుంచి ఆధార్ కార్డు తీసుకుని నిమిషాల్లో రుణం ఇస్తున్నాయి.

## అంతరాన్ని పూరిస్తున్నాయి..

బంగారం ధరల పెరుగుదల భారత మార్కెట్‌కు.. ప్రధానంగా తక్కువ ఆదాయ వర్గాలకు వరంగా మారింది. అన్‌సెక్యూర్డ్ లోన్స్‌పై పరిమితుల కారణంగా బ్యాంకుల నుంచి అప్పు దొరకడం అంత సులభం కాదు. కానీ బంగారు రుణాలు ఆ అంతరాన్ని పూరిస్తున్నాయి. భారత్‌లోని బంగారు రుణాల్లో వ్యవస్థీకృత సంస్థల వాటా 37%. మిగిలిన 63% వాటాను చిన్న ఫైనాన్షియర్లు, స్థానిక వడ్డీ వ్యాపారుల వంటి నియంత్రణ లేని అవ్యవస్థీకృత రంగం కైవసం చేసుకుంది. అయితే రుణం తిరిగి చెల్లించని పక్షంలో కస్టమర్లు తాకట్టు పెట్టిన బంగారాన్ని నిర్దేశిత కాలం తర్వాత కంపెనీలు వేలం వేస్తాయి. తాకట్టు పెట్టిన దాంట్లో వేలం వేసిన పసిడి వాటా గతంలో 2.5% ఉండేది. ఇప్పుడు ఇది ఒక శాతానికి వచ్చింది.

మన దేశంలో ఖజానాల్లో పూచీకత్తుగా ఉన్న బంగారం 2,9503,350 టన్నులు కేరళ ఎన్‌బీఎఫ్‌సీల వద్ద కస్టమర్లు తాకట్టు పెట్టిన పసిడి 381 టన్నులు భారతీయుల వద్ద ఉన్న బంగారం 25,000 టన్నులు 2025 సెప్టెంబర్ నాటికి ఆర్‌బీఐ వద్ద బంగారం నిల్వలు 880.18 టన్నులు కేంద్ర బ్యాంకుల వద్ద ఉన్న పసిడిలోఅంతర్జాతీయంగా భారత్ స్థానం

# చిన్న పార్టీలకు పెద్ద పరీక్ష..!

**నేటి రెండో దశ పోలింగ్‌లో చిన్న పార్టీలదే పైచేయి**
**సీమాంచల్‌లో పట్టుకోసం ఎంఐఎం తహతహ**
**జన్ సురాజ్ వైపు యువత మొగ్గు**
**చిరాగ్, సహానీ, మాంఝీల సత్తాకు పరీక్ష**




న్యూఢిల్లీ: బిహార్‌లో మంగళవారం జరు గనున్న రెండో దశ ఎన్నికల్లో చిన్న పార్టీలు పెద్ద పరీక్షను ఎదుర్కోనున్నాయి. ఎన్నికలు జరుగ నున్న 122 స్థానాలకు గాను చాలాచోట్ల వివిధ కూటముల్లోని చిన్న పార్టీలు సహా స్వతంత్రంగా పోటీ చేస్తున్న పార్టీలు తమ బలాన్ని నిరూపించుకోనున్నాయి. చివరి దశ ఎన్నికల్లో చిన్న పార్టీలు ఏమాత్రం సత్తా చాటుతాయన్న దానిపైనే గెలుపోటములు ప్రభావితమై ఉన్నాయి.

## అన్ని పార్టీల్లోనూ ఉత్కంఠ

రెండో దశలోని 122 నియోజకవర్గాలు 20 జిల్లాల్లో విస్తరించి ఉండగా, ఇందులో 101 జనరల్, 19 ఎస్సీ, 2 ఎస్టీ రిజర్వ్ స్థానాలున్నాయి. గత 2020 ఎన్నికల్లో 122 స్థానాల్లో బీజేపీ 42 గెలుచుకోగా, ఆర్‌జేడీ 28, జేడీయూ 20, కాంగ్రెస్ 11, వామపక్షాలు 5, ఎంఐఎం 5 సీట్లను గెలుచుకున్నాయి. ఈ స్థానాల్లో ఎంఐఎం మినహా మిగతా చిన్న పార్టీలేవీ పెద్దగా గెలవలేదు. ఈసారి పరిస్థితి వేరేగా ఉంది. ఇండియా, మహాగఠ్‌బంధన్ కూటముల్లోని చిన్న పార్టీలకు ఎక్కువ సీట్లు కేటాయించారు. ముఖ్యంగా ఎన్‌డీయేలో భాగస్వామ్య పక్షమైన చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని లోక్‌జనశక్తి పార్టీ మొత్తంగా 28 స్థానాల్లో పోటీ చేస్తుండగా, రెండో దశ పోలింగ్ జరిగేవి అందులో 15 ఉన్నాయి. వీటిలో ఆరు ఎస్సీ రిజర్వుడు సీట్లు. ఇక్కడ బీజేపీకి బలంగా ఉన్న రాజ్‌పుత్‌లు, జేడీయూకు మద్దతుగా నిలుస్తున్న ఓబీసీ. ఈబీసీ వర్గాలతో పాశ్వాన్ వర్గాన్ని కలుపుకుని ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయి. అయితే బీసీ వర్గాల్లో వచ్చిన చీలిక పాశ్వాన్‌కు ఏమాత్రం మద్దతిస్తాయన్నది స్పష్టం కావాల్సి ఉంది. ఇక జతిన్‌రామ్ మాంఝీ నేతృత్వంలోని హిందుస్తానీ అవామ్ మోర్చా (హెచ్‌ఏఎం) సైతం 6 స్థానాల్లో పోటీ చేస్తోంది. ఇందులో 4 రిజర్వుడ్ స్థానాలే ఉన్నాయి. ఇందులోనూ టెకారీ స్థానం నుంచి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అనిల్‌కుమార్ తన భవితవ్యాన్ని తేల్చుకోనున్నారు. ఈ స్థానంలో గెలిస్తే అనిల్‌కుమార్ మంత్రి పదవి దక్కడం ఖాయమన్న ప్రచారం నేపథ్యంలో ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. హెచ్‌ఏఎం పోటీచేస్తున్న అనేక స్థానాల్లో ఆయనకు పోటీగా మహాగఠ్‌బంధన్‌లోని రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్‌ఎల్‌ఎం) పార్టీ అభ్యర్థులను బరిలో నిలిపింది. మాంఝీ వర్గాన్ని ఎదుర్కొనేందుకు ఆర్‌ఎల్‌ఎం చీఫ్ ఉపేంద్ర కుష్వాహా అన్ని రకాల ప్రణాళికలు వేశారు. ఆ పార్టీ పోటీ చేస్తున్న నాలుగు స్థానాల్లో ఆయన భార్య స్నేహలతను సైతం పోటీలో ఉంచారు. ఇక మహాగఠ్‌బంధన్‌లో ఉన్న వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ (వీఐపీ) సైతం మొత్తం 12 సీట్లలో పోటీ చేస్తుండగా, రెండో దశలో 7 స్థానాలున్నాయి. ఇందులో 5 నియోజకవర్గాల్లో 'మల్లా'కమ్యూనిటీకి చెందిన వారే అధికంగా ఉండటంతో ఇందులో కనీసంగా 5 స్థానాలు గెలుస్తామని కూటమి బలంగా నమ్ముతోంది. ఆర్‌జేడీ నమ్ముకున్న ముస్లిం-యాదవ్ ఫార్ములాకు మల్లాలు తోడైతే ఇక్కడ విజయం ఖాయమని భావిస్తోంది. ఇక బీఎస్పీ అధినేత్రి మాయావతి రెండో దశలో 100 చోట్ల పోటీలో నిలవగా, ఎక్కువగా ఉత్తరప్రదేశ్‌కు సరిహద్దుగా ఉన్న 32 నియోజకవర్గాలనే ఆమె లక్ష్యంగా పెట్టుకొని ప్రచారం చేశారు. కనీసంగా 2 నుంచి 5 స్థానాలు గెలుస్తామని బీఎస్పీ చెబుతోంది. ఇక సీమాంచల్‌లోని 24 స్థానాలకు గానూ గత ఎన్నికల్లో 5 స్థానాల్లో పోటీ చేసి, అన్నింటా విజయం సాధించిన ఎంఐఎం ఈసారి 11 స్థానాల్లో పోటీకి దిగింది. ఇక్కడ అర డజను సీట్లు గెలుస్తామని పార్టీ ధీమాతో ఉంది. ప్రశాంత్‌కిశోర్ నేతృత్వంలోని జన సురాజ్ పార్టీ సైతం 110 చోట్ల పోటీలో ఉంది. ఆయన పార్టీ వైపు ఎక్కువగా యువత, మహిళలు ఆకర్షితులు కావడంతో చాలా నియోజకవర్గాల్లో త్రిముఖ పోటీ నెలకొంది.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY
EMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\